

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త


కాంగ్రెస్ అభ్యర్థుల తొలి జాబితా నేడు విడుదల? 2లో

పాస్‌పోర్టు స్కాంలో 24 మందిపై కేసు 5లో


epaper.vaartha.com WWW.VAARTHA.COM ఖమ్మం : fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

15-10-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 256 పేజీలు : 8+16 వెల : 8.00


## భారత్ దెబ్బకు పాకిస్థాన్ చిత్తుచిత్తు!

7వికెట్ల తేడాతో టీం ఇండియా విజయం

టోర్నిలో వరుస విజయాలతో హ్యాట్రిక్

పాయింట్ల పట్టికలో మొదటి స్థానంలో నిలిచిన భారత్


ఆటలో



శనివారం హైదరాబాద్ కూకట్‌పల్లిలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలో మహిళలు 6లో

బంతి కిలో రూ.300, చామంతి రూ.500..



శనివారం హైదరాబాద్‌లో మాజీ మంత్రి పొన్నాల నివాసానికి వెళ్లి ఆయనతో భేటీ అయిన మంత్రి కెటిఆర్

## పొన్నాల బిఆర్ఎస్‌లో చేరికకు రంగం సిద్ధం

ఆయన ఇంటికివెళ్లి ఆహ్వానించిన మంత్రి కెటిఆర్

పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్14:** సీనియర్ నేత, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్యకు బిఆర్ఎస్ నుంచి ఆహ్వానం అందింది, కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన పొన్నాల లక్ష్మయ్య ఇంటికి శనివారం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి కల్వకుంట్ల తారక రామారావు వెళ్లి... బిఆర్ఎస్ పార్టీలోకి రావాలని ఆహ్వానించారు. ఎమ్మెల్యే దానం నాగేందర్,దాసోజు శ్రవణ్‌తో కెటిఆర్...హైదరాబాద్ లోని పొన్నాల నివాసానికి వెళ్లారు. ఈసందర్భంగా పొన్నాలనివాసం వద్దకు ఆయన ≫2

# బి-ఫారాలు నేడు పంపిణీ!



పెండింగ్‌లో ఉన్న 5 టిక్కెట్లు ఖరారు

వినూత్న అంశాలతో మేనిఫెస్టో సిద్ధం

ఎన్నికల ప్రచారంపై దిశానిర్దేశం చేయనున్న సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్14:** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో అధికార బిఆర్ ఎస్ పార్టీ జెట్ స్పీడ్‌లో దూసుకుపోతోంది. పార్టీ అభ్యర్థులకు బి ఫారాలు అందజేసేందుకు అధిష్ఠానం ఏర్పాట్లు చేసింది. ఈ మేరకు తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పార్టీ అభ్యర్థులతో సమావేశం కానున్నారు. ఆదివారం ఉదయం జరిగే ఈ సమావేశానికి అభ్యర్థులంతా హాజరు కానున్నారు. ఎన్నికల ప్రచారంపై అభ్యర్థులకు దిశానిర్దేశం చేసిన అనంతరం బిఫారాలు అందజేయనున్నట్లు సమాచారం. తర్వాత ఎన్నికల మేనిఫె స్టోను సిఎం కెసిఆర్ విడుదల చేయనున్నారు. మేనిఫెస్టోలోని అంశాల ను ఆయన స్వయంగా మీడియాకు వివరించే అవకాశం ఉంది. వివరాల ప్రకారం బిఆర్ఎస్ పార్టీ ఆదివారం మధ్యాహ్నం 12:15 గంటలకు 2023 అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన మేనిఫెస్టోను విడుదల చేయనుంది. ఇటీవల బిఆర్ఎస్ మేనిఫెస్టోలపై మంత్రి హరీశ్‌రావు కీలక వ్యాఖ్యలు చేశారు. బిఆర్ఎస్ మేనిఫెస్టో ప్రతిపక్షాలకు దిమ్మ తిరిగేలా ఉంటుందన్నారు. కాగా, రైతుబంధు.ఆసరా పింఛన్ల పథకం కింద ఇస్తున్న మొత్తాన్ని పెంచడంపై కసరత్తు జరుగుతున్నట్లు సమాచారం. కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్,కెసిఆర్ కిట్ల మొత్తాన్ని పెం చడంతో పాటు రైతులందరికీ పింఛన్ ఇవ్వాలనే ప్రతిపాదన సాధ్యాసా ధ్యాలపై అధ్యయనం పూర్తయినట్లు తెలిసింది. రైతుబంధు,సామాజిక పింఛన్లు ఎంత మేర పెంచాలనే అంశంపై సిఎం కెసిఆర్ తుది నిర్ణ యం తీసుకోవాల్సి ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇక, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ తేదికి ఐదు రోజుల ముందు మాత్రమే బిఆర్ఎస్ పార్టీ తన మేనిఫెస్టోను ప్రకటించింది. అయితే,చాలా తక్కు వ వ్యవధి కారణంగా మేనిఫెస్టోలోని అంశాలను ప్రజల్లోకి సరిగా తీసుకెళ్లలేకపోయినట్లు ఆ తర్వాత పార్టీ గుర్తించింది. ఈ నేపథ్యంలోనే ఈసారి వీలైనంత త్వరగా మేనిఫెస్టో విడుదల చేయాలని కెసిఆర్ భావిస్తున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

గతంలో యువత,రైతు డిక్లరేషన్లు ప్రకటించిన యువత కాంగ్రెస్ ఇటీవల తుక్కుగూడ సభ వేదికగా ఆరు గ్యారంటీల పేరిట ఎన్నికల హామీలను ప్రకటించింది. కర్ణాటక ఎన్నికల్లో ఐదు గ్యారంటీలు ఫలి తాన్ని ఇచ్చిన నేపథ్యంలో తెలంగాణలో ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ ప్రధానంగా ప్రచారంలో పెడుతోంది. ఎన్నికల మేనిఫెస్టోలో మరిన్ని జనాకర్శక పథకాలను కూడా చేర్చే అవకాశం ఉంది. బిఆర్ఎస్ ప్రభు త్వం తొలిసారిగా అధికారంలోకి వచ్చిన తర్వాత ఆసరా పింఛన్ల మొత్వాన్ని రూ.200 నుంచి రూ.1000కి పెంచింది. వితంతువులు, వృద్దులు తదితరులకు ఇచ్చే ఈ పింఛన్‌ను తర్వాత రూ.2016కు పెంచింది. కాగా, ఈ మొత్తాన్ని రూ.3016కు పెంచే అవకాశం ఉం దని, ఈ మేరకు మేనిఫెస్టోలో చేరుస్తున్నట్లు తెలుస్తోంది. వికలాంగుల పింఛన్ రూ.1500తో ప్రారంభమై ప్రస్తుతం రూ.4,016కు చేరింది. ఈ మొత్తాన్ని కూడా మరో రూ.1000 మేర పెంచే సూచనలు కనిపి స్తున్నాయి. ఇక రైతుబంధు పథకం కింద ఏటా రెండు విడతల్లో కలు పుకొని ఎకరానికి రూ.10వేలు చొప్పున ఇస్తుండగా,దీనిని రూ.12 వేలకు పెంచేలా ప్రతిపాదించినట్లు సమాచారం. అలాగే కెసిఆర్ కిట్ పథకం కింద ఇస్తున్న రూ.12వేలను రూ.15వేలకు పెంచాలనే ప్రతిపా దనపై సిఎం తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉందని తెలుస్తోంది. కల్యా ణలక్ష్మి,షాదీ ముబారక్ పథకం కింద ఇస్తున్న మొత్తాన్ని కూడా పెంచడం ద్వారా విపక్షాల దూకుడుకు అడ్డుకట్ల వేయాలని కెసిఆర్ భావిస్తున్నట్లు సమాచారం. తెలంగాణ భవన్‌లో ≫2

## పోల్ పోరు

### తుమ్మలకు ఖమ్మం, పొంగులేటికి పాలేరు

రాహుల్‌ను కలిసిన తుమ్మల

**హైదరాబాద్, అక్టోబర్ 14,ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లా కీలక నేతలకు కాంగ్రెస్ సీట్లు ఖరారు చేసింది. భారత రాష్ట్ర సమితి నుంచి కాంగ్రె స్‌లో చేరిన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వ రావుకు ఖమ్మంనియోజకవర్గం అభ్యర్థిగా, మాజీ ఎంపిపొంగులేటి శ్రీనివాసరెడ్డికి పాలేరు నియోజకవర్గం అభ్యర్థిత్వం ఖరారు చేశారు. తుమ్మలనాగేశ్వర్‌రావును వ్యక్తిగతంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ వ్యక్తిగతంగా కలుసు కొని సమాచారం అందించారు. అఖిల భారత కాంగ్రెస్ కార్యదర్శి ≫2

### రేపటి నుంచి కేంద్ర మంత్రుల ప్రచారం

**హైదరాబాద్, అక్టోబరు 14 ప్రభాతవార్త:** అసెం బ్లీ ఎన్నికల నేపథ్యంలో భాగంగా పలువురు కేంద్రమంత్రులు తెలంగాణలో పర్యటించి విస్తృత ప్రచారం పాల్గొననున్నట్లు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి తెలిపారు. ఈనెల 15వ తేదిన కేంద్ర మంత్రి సాధ్వీ నిరంజన్ జ్యోతి ముషీరాబాద్ పర్యటన లో భాగంగా మత్యత్సకారులతో నిర్వహించే సమావేశంలో పాల్గొంటారు. అనంతరం అంబ ర్‌పేటలో మత్స్యకారులతో సమావేశంలో పాల్గొనునున్నారు. అక్టోబరు 16వ తేదిన రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ ≫2

### వామపక్షాలతో కాంగ్రెస్ చర్చలు

సిపిఐ, సిఎంలకు చెరో 2 సీట్లు!

**హైదరాబాద్, అక్టోబర్ 14,ప్రభాతవార్త:** అఖిల భారత కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కెసి వేణుగో పాల్ వామపక్షాలతో శనివారం భేటి అయ్యా రు. తెలంగాణశాసనసభ ఎన్నికలలో అనుస రించాల్సి న వ్యూహం పొత్తులపై చర్చించినారు. సిపిఐ హుస్నాబాద్, బెల్లంపల్లి, మునుగోడు, కొత్తగూడెం, వైరా టికెట్లు ఆశిస్తున్నట్లు తెలి సింది. సిపిఎం మిర్యాలగూడెం, భద్రాచలం టికెట్లును ఆశిస్తున్నాయి. ≫2



## ప్రేమ విఫలమై ప్రవళిక ఆత్మహత్య!

ఆధారాలు దొరికినట్లు వెల్లడించిన సెంట్రల్ జోన్ డిసిపి వెంకటేశ్వర్లు

ఘటనకు రాజకీయ రంగు పులమడం సబబు కాదన్న పోలీసులు

ఆమె ప్రేమించిన శివరాంను ప్రశ్నిస్తామని వెల్లడి

ఈ ఆత్మహత్యకు, గ్రూప్-2 పరీక్షలకు సంబంధం లేదని పోలీసుల వివరణ



**హైదరాబాద్, అక్టోబర్ 14, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో సంచలనం రేపిన విద్యార్థిని మర్రి ప్రవళిక (23) ఆత్మహత్య వెనుక ప్రేమ వ్యవహారం వుందని పోలీసులు తేల్చారు. కొందరు రాజకీయ నాయకులు ఈ ఘటనకు రాజకీయ రంగు పులుముతుండడం సరికాదని సెంట్రల్ జోన్ డిసిపి వెంకటేశ్వర్లు శనివారం సాయంత్రం నిర్వహించిన మీడియా సమావేశంలో వెల్లడించారు. శుక్రవారం రాత్రి అశోక్‌నగర్‌లోని బృందావన్ హాస్టల్‌లో తాను వుంటున్న గదిలోనే ప్రవళిక ఆత్మహత్య చేసుకో వడం తె లిసిందే. గ్రూప్ 2 పరీక్షలు వాయిదా పడడం వల్ల మనస్తాపానికి గురై ప్రవళిక ఆత్మహత్య చేసుకున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే ప్రవళిక ఆత్మహత్య చేసుకునే ము ందు రాసిన లేఖలో తాను గ్రూప్ 2 పరీక్షలు వాయిదా పడపడం వల్ల ఉరివేసుకుని చనిపోతున్నట్లు ≫2

ప్రవళికది ప్రభుత్వ హత్యే: రాహుల్

అసమర్థ బిఆర్ఎస్‌ను తరిమికొట్టాలి: ఖర్గే

ఆమెది ఆత్మహత్య కాదు సర్కార్ చేసిన హత్య: బిజెపి రాష్ట్ర చీఫ్ కిషన్‌రెడ్డి

కెసిఆర్ రాక్షస పాలనలో మనుషులకు విలువ లేదు: రేవంత్

3లో



### 48 గంటల్లో నివేదిక ఇవ్వండి

ప్రవళిక ఆత్మహత్యపై గవర్నర్ ఆదేశాలు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), అక్టోబరు 14 ప్రభాతవార్త:** గ్రూప్-2 అభ్యర్థిని ప్రవళిక ఆత్మహత్యపై రాష్ట్ర గవర్నర్ తమి ళిసై సౌందరరాజన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆమె ≫2



శనివారం చెరువులో మృతదేహాల కోసం గాలిస్తున్న దృశ్యం

## బతుకమ్మ వేడుకల్లో విషాదం

చెరువు శుభ్రం చేస్తూ ముగ్గురు పారిశుధ్య కార్మికులు మృతి

సిద్దిపేట జిల్లా తీగుల్ గ్రామంలో ఘటన

**గజ్వేల్, అక్టోబర్ 14 (ప్రభాతవార్త):** బతుకమ్మ పండుగ కోసం చెరువు పక్కన చెట్ల పొదలను శుభ్రం చేస్తూ గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు ముగ్గురు ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతిచెందిన సంఘటన సిద్దిపేట జిల్లా జగదే వ్‌పూర్ మండలం తీగుల్ గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. బతుకమ్మ పండుగ మొదటి రోజు కావడంతో తీగుల్ గ్రామ శివారులోని పటాన్ చెరువు వద్ద పారిశుద్ధ్య కార్మికులు పిచ్చి మొక్కలను, గడ్డిని తొలగించి చెరువు మెట్లు శుభ్రం చేస్తూ చెరువులోని నాచును తొలగించేందుకు ఆరుగురు ≫2

## హమాస్ టాప్ కమాండర్ హతం

ఉధృత రూపం దాల్చిన గాజా 'వార్'

1,300 భవనాలు నేలమట్టం

2,215కు పెరిగిన మృతులు

24 గంటల్లో గాజా ఖాళీ చేయాలని ఇజ్రాయెల్ హుకుం



గాజాలో శిథిలాల్లో చిక్కుకున్న క్షతగాత్రులను తరలిస్తున్న స్థానికులు

**జెరూసలెం, అక్టోబరు 14:** ఇజ్రాయెల్-పాలస్తీనా యుద్ధంలోహమాస్ సీని యర్ కమాండర్ మృతి చెందినట్లు ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. గాజా స్ట్రిప్‌లో జరిగిన వైమానిక దాడిలో హమాస్ ఉగ్ర గ్రూప్‌లోని సీనియర్ సభ్యుడు మురాద్ అబూ మురాద్‌ని హతమార్చినట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సు (ఐడిఎఫ్) వెల్లడించింది. అబూమురాద్ గత వారం ఇజ్రాయెల్ ప్రజలను ఊచకోత కోసం టైమ్‌లో ఉగ్రవాదులకు దిశానిర్దేశం చేయడం లో కీలక పాత్ర పోషించాడు. అతడిని లక్ష్యంగా చేసుకున్న ఇజ్రాయెల్ మట్టుబెట్టింది. అయితే హమాస్‌శనివారం కూడా ఇజ్రాయెల్‌పై దాడులను కొనసాగించింది. ఈదాడుల్లో వందల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పో తున్నారు. ఇప్పటివరకు ఇజ్రాయెల్‌లో 13 వందలకుపైగా మరణించగా.. ఇజ్రాయెల్ ఎదురుదాడుల్లో గాజాలో 1500 మందికిపైగా మృతి చెం దారు. ఇజ్రాయెల్‌లో దాదాపు 1500 మంది హమాస్ ఉగ్రవాదులు హత మయ్యారని ఇజ్రాయెల్ పేర్కొంది. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం మరిం త తీవ్రరూపం దాల్చుతోంది. హమాస్ పాలనలెఓ ఉన్న గాజాపై ఇప్ప టికే బాంబుల వర్షం కురిపించి అనేక భవనాలను నేలమట్టం చేసిన ఇజ్రాయెల్ సైన్యం దాడిని మరింత ఉధృతం చేయాలని ≫2



శనివారం రాజమహేంద్రవరంలో మీడియాతో కోస్తా జిల్లాల జైళ్ల శాఖ డిఐజి రవికిరణ్

## బాబు ఆరోగ్యం బాగుంది

ఆయన వ్యక్తిగత డాక్టర్ల సూచనలతోనే మందులు వాడుతున్నాం

కోర్టు ఆదేశిస్తే ఎసి ఏర్పాటు.. కోస్తా జిల్లాల జైళ్ల శాఖ డిఐజి రవికిరణ్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ,అక్టోబర్ 14, ప్రభాతవార్త:** రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్య, భద్రత విషయంలో అప్రమత్తంగా ఉంటూ అన్ని చర్యలు తీసుకుంటున్నామని కోస్తా జిల్లాల జైళ్ల శాఖ డిఐజీ రవికిరణ్ స్పష్టం చేశారు. శనివారం రాజమండ్రిలో మీడియాతో మాట్లాడిన ఆయన పలు అంశాలను వివరించారు. చంద్రబాబు నాయుడుకు రాజమండ్రి ప్రభుత్వాసుపత్రి నుండి 5గురు ప్రత్యేక వైద్య నిపుణులు ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. వీరిలో అసోసియేట్ ప్రొఫెసర్ జనరల్ మెడిసిన్ విభాగం డాక్టర్ మార్కండేయులు, అసోసియేట్ ప్రొఫెసర్ జనరల్ సర్జరీ విభాగం సిహెచ్‌వివి శివకుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డెర్మటాలజీ విభాగం డాక్టర్ సిహెచ్‌వి సునీత దేవి, అసిస్టెంట్ ప్రొఫెసర్ అనస్తీషియాలజీ విభాగం డాక్టర్ ఎస్‌వివిఎస్ మహేంద్ర, పాథాలజీ విభాగం డాక్టర్ ఎస్ హిమజా బృందం చంద్రబాబును ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించి ఆయనతో స్వయంగా మాట్లాడి చంద్రబాబు యొక్క ఆరోగ్య నివేదికను ఇవ్వడం జరిగిందని డిఐజి రవికిరణ్ తెలిపారు. చంద్రబాబు వాడుతున్న మందులను డాక్టర్లు పరిశీలించారని ఆయన వ్యక్తిగత డాక్టర్లు ఇచ్చిన మందులనే ఆయన ప్రస్తుతం వాడుతున్నారని అందులో ప్రత్యేకంగా మార్చి వాడాలని చంద్రబాబుకు తెలిపినా తన వ్యక్తిగత డాక్టర్లు సలహాల మేరకే తాను వాడతాను తప్ప ప్రత్యేకంగా మార్చి వాడనని తెలిపారన్నారు. చంద్రబాబు ప్రత్యేక హోదా కల్గిన వ్యక్తి ఆయన ఆయనను ఆ హోదాలోనే చూసున్నామే తప్ప ఆయన్ను ఏ విధంగా కించపర్చడం లేదని డిఐజి వివరించారు. ములాఖత్ 45 నిమిషాల పాటు ఉంటుందని సమయం అవుతుందని చెప్పామే తప్ప ఏ ఒక్కరిని దూషణతో మాట్లాడలేదంటూ డిఐజి రవికిరణ్ తెలిపారు.




సెంట్రల్ యూనివర్సిటీ ఆప్ జమ్ములో శనివారం జరిగిన కార్యక్రమంలో ప్రసంగిస్తున్న కేంద్రమంత్రి జితేంద్రసింగ్

# బతుకమ్మ వేడుకల్లో విషాదం

≫ పారిశుద్ధ్య కార్మికులు చెరువులో దిగగా ముగ్గురు కార్మికులు గల్లంతయ్యారు. అందులో గిరిపల్లి భారతి, ఎల్ల యాదమ్మ, క్రరెమొల్ల బాబులు నీటిలో మునిగి మృతిచెందారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు పెద్దఎత్తున చెరువు వద్దకు చేరుకొని మృతదేహాల కోసం గాలించగా క్రరెమొల్ల బాబు, గిరిపల్లి భారతిల మృతదేహాలు లభ్యం కాగా ఎల్ల యాదమ్మ మృతదేహం కోసం గాలింపు చర్యలు జరుగుతున్నాయి. మృతులు క్రరెమొల్ల బాబుకు భార్య స్వప్నతో పాటు కుమారులు శ్రీవర్ధన్, అయాన్‌లు ఉండగా గిరిపల్లి భారతి భర్త మల్లయ్య గతకొన్ని రోజుల క్రితం మృతిచెందగా 6వ తరగతి చదువుతున్న కుమారుడు వంశీ, వివాహమైన కూతురు శ్యామల ఉన్నారు. మృతుడు ఎల్లం యాదమ్మకు భర్త భూమయ్యతో పాటు 9వ తరగతి చదువుతున్న కుమారుడు మహేష్, వివాహమైన కూతురు మాధవి ఉన్నారు.

సంఘటన విషయం తెలుసుకున్న ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ తీగుల్ గ్రామానికి చేరుకొని మృతుల కుటుంబాలను పరామర్శించారు. సంఘటన జరిగిన చెరువు వద్దకు వెళ్ళి మృతదేహాలను బయటకు తీసే ఏర్పాట్లు చేశారు. ఇలాంటి సంఘటన జరగడం బాధాకరమని, మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. సపాయి కార్మికుల మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా సంఘటన విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ కప్పర భానుప్రకాష్‌రావు పోలీసులకు సమాచారం అందించి మృతదేహాలను బయటకు తీసేందుకు ఏర్పాట్లు చేశారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అయిన, ఆడపడుచులు ఎంతో ఆనందంగా గడిపే పండుగ బతుకమ్మ పండుగ కావడంతో తీగుల్ గ్రామంలో అనుకోకుండా జరిగిన సంఘటనలో ముగ్గురు కార్మికులు మృతిచెందగా గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది.

# బి-ఫారాలు నేడు పంపిణి!

≫ అభ్యర్థులతో సమావేశం, మేనిఫెస్టో విడుదల అనంతరం హుస్నాబాద్‌లో సాయంత్రం జరిగే ఎన్నికల ప్రచార సభలో పాల్గొనున్నారు. తెలంగాణ భవన్ నుంచి ఆయన నేరుగా బేగంపేట ఏయిర్‌పోర్టుకు వెళ్లి అక్కడి నుంచి నేరుగా ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా హుస్నాబాద్‌కు చేరుకుంటారు. అక్కడ సభలో పాల్గొని ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుడతారు. సిఎం కెసిఆర్ ఇప్పటి వరకు 115 స్థానాలకు టిక్కెట్లు ఖరారు చేయగా, సిట్టింగ్ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు రాజీనామా చేసి కాంగ్రెస్‌లోకి వెళ్లిపోవడంతో ఆయన స్థానంతో పాటు స్టేషన్‌ఘన్‌పూర్, జనగామ, నర్సాపూర్,గోషామహల్, నాంపల్లి టిక్కెట్లను అధికారికంగా ప్రకటించనున్నారు. ఆ ఐదు మంది అభ్యర్థులకు కూడా తెలంగాణ భవన్‌లో బి ఫారాలు అందజేయనున్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి కడియం శ్రీహరి, జనగామ నుంచి పల్లా రాజేశ్వర్‌రెడ్డి పోటీకు అధిష్ఠానం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. నర్సాపూర్ నుంచి సునీత లక్ష్మారెడ్డి,మల్కాజ్‌గిరి నుంచి మంత్రి మల్లారెడ్డి అల్లుడుకి టికెట్లు ఇవ్వనున్నారు. నాంపల్లి, గోషామహల్ స్థానాలకు కూడా టిక్కెట్లు ఖరారు చేయనున్నారు.

# కాంగ్రెస్ చర్చలు

≫ ఇండియా కూటమి అధికారంలోకి వచ్చినా శాసనమండలి లో రాజ్యసభలో అవకాశాలు కల్పిస్తామని ఇపుడు గెలుపు ప్రాతిపదికన టికెట్లు తీసుకొందామని వామపక్షనేతలతో కెసి వేణుగోపాల్ అన్నట్లు సమాచారం. అయితే ఈ ప్రతిపాదనకు వామపక్షాలు సుముఖంగా లేదు. చెరోరెండు స్థానాలు ఇస్తామని బేరసారాలు నడిచాయి. ఢిల్లీలో మరోమారు ఆదివారం వామపక్షాలతో చర్చలు జరుపుతున్నారు. భారతీయ జనతాపార్టీ, బిఆర్ఎస్ ఓటమి కి కాంగ్రెస్‌తో కలిసి పనిచేస్తామని వామపక్షనేతలు ముందుకు వస్తున్నారు. ఐతే తెలంగాణ కాంగ్రెస్ నాయకులు మాత్రం వామపక్షాలతో పొత్తు వద్దని అంటున్నది. ఏదీ ఏమైనా వామపక్షాల పొత్తు ఖరారు కాగానే మిగితా స్థానాలకు 43 అసెంబ్లీ నియోజకవర్గాల అభ్యర్థులను ప్రకటించే అవకాశం వుంది.

## కేంద్ర మంత్రుల ప్రచారం

≫ సింగ్ హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంటలో జరగనున్న బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించనున్నారు. అనంతరం మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేటలో జరిగే సభలో పాల్గొంటారు. కేంద్ర మత్స్య పాడి పరిశ్రమ, పశుసంవర్ధకశాఖ మంత్రి పురుషోత్తం రూపాల రంగారెడ్డి జిల్లాలోని కడ్తాల్ మండలం బిజెపి కార్యాలయాన్ని ప్రారంభించనున్నారు. అనంతరం కల్వకుర్తిలో జరగనున్న బిజెపి బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు.

## తుమ్మలకు ఖమ్మం

≫ కెసి వేణుగోపాల్ పిలుపు మేరకు శనివారం తుమ్మల నాగేశ్వరావు ఢిల్లీకి వెళ్ళారు. రాహుల్ గాంధీతో తుమ్మల భేటి అయ్యారు. పార్టీలో చేరిన తరువాత ఇది తొలి భేటి. సుమారు అర్ధగంటపాటు తుమ్మలతో రాహుల్‌గాంధీ సమాలోచనలు చేశారు. రాష్ట్రంలో తాజా పరిస్థితులు ఎన్నికలలో అనుసరించాల్సి న వ్యూహం రాహుల్‌కు తుమ్మల వివరించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గెలుపు కోసం బాధ్యత తీసుకోవాలని ఆయన కోరినట్లు సమాచారం. తుమ్మల నాగేశ్వరావు ఈ సందర్భంగా విలేఖరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ హైకమాండ్ ఎక్కడి నుంచి పోటీ చేయమంటే అక్కడి నుంచి పోటీ చేస్తానని అన్నారు.

# ప్రేమ విఫలమై ప్రవళిక ఆత్మహత్య

≫ ఎక్కడా పేర్కొనలేదు. ప్రవళిక ఆత్మహత్య తరువాత అశోక్‌నగర్‌లో ప్రవళిక సహచర విద్యార్థులు ఘటనా స్థలంలో ఆందోళనకు దిగడం, రాజకీయ నాయకులు ఘటనా స్థలికి చేరుకుని నినాదాలు చేయడంతో అక్కడ ఒక్కసారిగా ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. అయితే ఈ సమయంలో పోలీసులు వెంటనే రంగంలో దిగి అతి కష్టం మీద ప్రవళిక మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అర్ధరాత్రి సమయంలో గాంధీ మార్చురీకి తరలించారు. ఈ సందర్భంగా ఆందోళనకారులు రాళ్లురువ్వగా ఎసిపి సత్యనారాయణ, ఎస్ఐ తరుణ్‌లకు గాయాలు అయ్యాయి. దీని తరువాత ఆందోళనకొనసాగించిన విద్యార్థులను, రాజకీయ పార్టీల కార్యకర్తలను పోలీసులు చెదరగొట్టారు. ఈ ఘటనపై రాజకీయంగా విమర్శలు రావడంతో ప్రవళిక ఆత్మహత్య వెనుకగల కారణాలను వెలికి తీసేందుకు పోలీసులు రంగంలో దిగారు. ప్రవళిక ఆత్మహత్య చేసుకున్న హాస్టల్ గదిని పరిశీలించి ఆమె సెల్‌ఫోన్‌లో వాట్సాప్ చా టింగ్, వాట్సాప్ కాల్స్‌ను, ఫోటోలను పరిశీలించగా ఆ అమ్మాయి మహబూబ్‌నగర్ జిల్లా కోస్గి మండలానికి చెందిన శివరాం రాథోడ్ అనే యువకుడిని ప్రేమించినట్లు తేలింది. ఆ యువకుడితో ప్రవళిక సన్నిహితంగా వున్న ఫోటోలు ఆమె సెల్‌ఫోన్‌లో లభించాయి. అయితే ప్రవళిక ప్రేమించిన శివరాం రాథోడ్ కొద్ది రోజుల క్రితం మరో యువతితో నిశ్చితార్థం చేసుకున్నాడు. ఈ విషయం ప్రవళిక తెలియడంతో ఆమె తీవ్ర మనస్తాపానికి గురైంది. తాను ప్రేమించిన యువకుడు మరో యువతిని పెళ్లి చే సుకునేందుకు రెడీ అవడంతో జీవితంపై విరక్తి చెందిన ప్రవళిక ఎవరూ లేని సమయంలో తానుండే హాస్టల్ గదిలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. అంతకు ముందు ఆమె తన తల్లిదండ్రులకు ఒక లేఖ రాస్తూ తాను నష్ట జాతకురాలినని, తన వల్ల కుటుంబంలో అందరికి నష్టం కలిగిందని పేర్కొంది. ఈ లేఖతో పాటు ప్రవ ళిక సెల్‌ఫోన్‌ను చిక్కడపల్లి పోలీసులు స్వాధీనం చేసుకుని ఫోరెన్సిక్ లాబ్‌కు పరిశీలన నిమిత్తం పంపారు. ప్రవళిక ఆత్మహత్య ఘటనపై అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేశామని, ఈ కేసులో ఆమె ప్రేమించిన శివరాం రాథోడ్‌ను విచారిస్తామని, ఇందులో అతని తప్పిదం వుంటే విచారణ తరువాత చర్యలు తీసుకుంటా మని డిసిపి వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రవళిక ఆత్మహత్యకు గ్రూప్ 2 పరీక్షల వాయిదాకు ఎలాంటి సంబంధంలేదని, కొందరు రాజకీయ నాయకులు కావాలని దీనిపై రాద్ధాంతం చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు డిసిపి ఆనంద్, చిక్కడపల్లి ఎసిపి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## 48 గంటల్లో నివేదిక ఇవ్వండి

≫ మృతిపై 48 గంటల్లో నివేఇక ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డీజీపీ అంజనీకుమార్, టిఎస్‌పిఎస్‌సి కార్యదర్శిని ఆదేశించారు. పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగ యువత మనోధైర్యం కోల్పోయి ఆత్మహత్యలకు పాల్పడవద్దని, ఆత్మహత్యలతో కుటుంబాన్ని విషాదంలోకి నెట్టవద్దని అన్నారు. ఉద్యోగం రానంత మాత్రాన విద్యార్థులు ఆత్మహత్య చేసుకోవడం సరైన పద్ధతి కాదని, ధైర్యంగా ముందుకు సాగాలన్నారు. ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకువాలని, విద్యార్థులకు ఎల్లప్పుడూ తన మద్దతు ఉంటుందన్నారు.



శనివారం గాంధీనగర్‌లోని ఓ అంగన్‌వాడీ సెంటర్‌లో విద్యార్థులతో కేంద్రహోంమంత్రి అమిత్‌షా

# టాప్ కమాండర్ హాతం

≫ భావిస్తోంది. ఈ మేరకు ఉత్తర గాజాలోని దాదాపు 11 లక్షల మంది పాలస్తీనీయులను 24 గంటల్లోగా ఆ ప్రాంతం ఖాళీ చేసి వెళ్లిపోవాలని శుక్రవారం ఆదేశించింది. హమాస్ ఉగ్రవాదులను పూర్తిగా ఏరివేయటానికి వీలుగా భూతల యుద్ధానికి దిగటం కోసమే ఈ హెచ్చరిక జారీ చేసినట్లు తెలుస్తోంది. దీనిపై ఐరాస ఆందోళన వ్యక్తం చేసింది. అంతమంది ఒక్కసారిగా తరలివెళ్లడం అసాధ్యమని, మానవ సంక్షోభవం తలెత్తే ప్రమాదం ఉందని పేర్కొంది. ఇప్పటికే నెలకొన్న విషాదాన్ని పెనువిపత్తుగా మార్చవద్దని, ఆ ఆదేశాల్ని ఉపసంహరించుకోవాలని ఇజ్రాయెల్‌ను కోరింది. మరోవైపు, మానసిక యుద్ధంలెఓ భాగంగానే ఇజ్రాయెల్ ఇటువంటి హెచ్చరికలకు పాల్పడుతున్నదని, ఎవరూ ఉత్తర గాజాను వదిలివెళ్లవద్దని పౌరులకు హమాస్ పిలుపునిచ్చింది. సాధారణ ప్రజానీకం మాత్రం ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని భారీ సంఖ్యలో వెళ్లిపోతున్నారు. ఇలా వెళ్లిపోతున్న వారిపైన కూడా ఇజ్రాయెల్ దాడులు చేసిందని, 70 మంది చనిపోయారని హమాస్ ఆరోపించింది.

**1,300 భవనాలు నేలమట్టం.. 2,215 మంది మృతి!**

టెల్‌అవీవ్, పాలస్తీనాలోని గాజాలోఇజ్రాయెల్ కొనసాగిస్తున్న వైమానిక దాడుల్లో 1,300లకుపైగా భవనాలు నేలమట్టమయ్యాయని ఐక్యరాజ్యసమితి వెల్లడించింది. మరోవైపు ఈ దాడుల్లో2,200 మందికిపైగా ప్రాణాలు కోల్పోయినట్లు గాజా ఆరోగ్య శాఖ తెలిపింది.హమాస్ ఉగ్రనెట్‌వర్క్‌ను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ సాగిస్తున్న వరుస దాడుల్లో గాజాతీవ్రంగా వణికిపోతోంది. గతవారం రోజులుగా ఇజ్రాయెల్ సైన్యం జరుపుతున్న వైమానిక దాడులతో గాజా ప్రాంతం అల్లకల్లోలంగా మారింఇ. పెద్దపెద్ద ఆకాశహర్మ్యాలు పేకమేడల్లా కుప్పకూలుతున్నాయి. ఈ దాడుల్లో ఇప్పటివరకు 1,300లకుపైగా భవనాలు నేలమట్టమైనట్లు ఐక్యరాజ్యసమితి మానవతా సంస్థ ఒసిహెచ్‌ఎ (ఆఫీస్ ఆఫ్ కోఆర్డినేషన్ ఆఫ్ హ్యూమానిటేరియన్ అఫైర్స్)' తెలిపింది. ఈ మేరకు పలు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.

'గాజా ప్రజాపనుల మంత్రిత్వ శాఖ వెల్లడించిన గణాంకాల ప్రకారం.. ఈ నగరంలో 1,324 నివాస, నివాసేతర భవనాలు ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో కుప్పకూలాయి. వీటిల్లో 5,540 హౌసింగ్ యూనిట్లు నామరూపాల్లేకుండా పోయాయి.ఇక మరో3,743 నివాసాలు మరమ్మతులు చేయలేనివిధంగా దెబ్బతిన్నాయి. ఇవి ఇక నివాసయోగ్యంగా లేవు. మరో 55వేల నివాసాలు పాక్షికంగా దెబ్బతిన్నాయి.' అని ఒసిహెచ్‌ఎ వెల్లడించింది.

**గాజాలో 2,215 మంది మృత్యువాత..**

మరోవైపు.. ఇజ్రాయెల్ వైమానిక దాడుల కారణంగా గాజాలో మరణాల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఇప్పటివరకు 2,215 మంది పాలస్తీనీయులు మరణించినట్లు హమాస్ నియంత్రణలోని ఆరోగ్య శాఖ వెల్లడించింది. వీరిలో 724 మంది చిన్నారులున్నట్లు తెలిపింది. ఇక మరో 8,714 మంది గాయపడినట్లు పేర్కొంది. గడిచిన 24 గంటల్లోనే గాజాలో 126 మంది చిన్నారులు సహా 324 మంది ప్రాణాలు కోల్పోయినట్లు గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇక, గాజాలో గ్రౌండ్ ఆపరేషన్‌కు సిద్ధమవుతున్న ఇజ్రాయెల్ సైన్యం.. ఉత్తర గాజాలోని పాలస్తీనీయులు తక్షణమే ఆ ప్రాంతాన్ని వీడి వెళ్లిపోవాలని ఆదేశించింది. దీంతో ప్రాణభయంతో వారంతా వలసబాట పట్టారు.

# బిఆర్‌ఎస్‌లో చేరికకు రంగం సిద్ధం

≫ మద్దతుదారులు పెద్ద ఎత్తున చేరుకున్నారు. జనగామ గడ్డ... పొన్నాల అడ్డా అంటూ నినాదాలు చేశారు. మాజీ మంత్రి పొన్నాలతో భేటీ అనంతరం కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత మొదటి పీసీసీ అధ్యక్షుడు,సీనియర్ రాజకీయవేత్త పొన్నాల లక్ష్మయ్యను సిఎం కెసిఆర్ సూచన మేరకు బిఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించామన్నారు.

పొన్నాల ఆదివారం సిఎం కెసిఆర్‌ను కలుస్తారన్నారు. జనగామలో జరిగే బహిరంగ సభలో బిఆర్‌ఎస్‌లో చేరాలని కోరగా సుముఖత వ్యక్తం చేశారు. ఆదివారం సిఎంతో మాట్లాడిన తర్వాత తన నిర్ణయం ప్రకటిస్తానని పొన్నాల చెప్పారని తెలిపారు. బలహీనవర్గాలకు చెందిన అనేక మంది నాయకులకు ఇప్పటికే సిఎం కెసిఆర్ ఎంతో ప్రాధాన్యత ఇచ్చారన్నారు. పొన్నాల లక్ష్మయ్యకు పార్టీలో సుముచిత గౌరవం, ప్రాధాన్యం ఇస్తామని సిఎం చెప్పారని వెల్లడించారు. 1960లో అమెరికాలో ఉన్నత విద్యాభ్యాసం చేసి... నాసా లాంటి అంతర్జాతీయ సంస్థల్లో ఇంజనీర్‌గా పనిచేసిన వ్యక్తి పొన్నాల అని పేర్కొన్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరి సుదీర్ఘకాలం పాటు ప్రజాసేవ చేశారని మంత్రి కెటిఆర్ వివరించారు.

**రేవంత్‌రెడ్డి ఎన్ని పార్టీలు మారలేదు...**

వయసులో ఎద్ద,అనుభవంలో పెద్ద,బలహీన వర్గాలకు చెందిన సీనియర్ నాయకుడిని పట్టుకుని పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తూలనాడిన విధానం దిగజారుడు సంస్కారానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. చచ్చే ముందు పార్టీ మారడం అనడమేంది? ఎవరు ఎప్పుడు చనిపోతారో ఎవరికి తెలుసు? ఇది మంచి పద్ధతి కాదు అని తెలిపారు. ' ఆ పార్టీ అధ్యక్షుడిగా ఉన్న వ్యక్తి ఎన్ని పార్టీలు మారాడు? మొదట బిజెపి-ఆర్‌ఎస్‌ఎస్, తర్వాత టిఆర్‌ఎస్. ఆ తర్వాత తెలుగుదేశం, ఇప్పుడు కాంగ్రెస్... రేపు... ఏ పార్టీలోకి వెళ్తారో ఎవరికీ తెలియదు' అని ప్రశ్నించారు.' అలాంటి వ్యక్తి కూడా పెద్ద పెద్ద మాటలు మాట్లిడితే చూసే వాళ్లు నవ్వుకుంటున్నారు' అని ఎద్దేవా చేశారు. కనకపు సింహాసనంపై ఓటుకు నోటు కేసు దొంగను కూర్చోబెట్టారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ... సీనియర్ నేతలకు కనీసం అపాయింట్‌మెంట్,గౌరవం కూడా ఇవ్వడం లేదని మంత్రి కెటిఆర్ విమర్శించార.

## వారం - వర్జ్యం

తేది : 15-10-2023, ఆదివారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం, భాద్రపద మాసం, దక్షిణాయనం, శరదృతువు, బహుళపక్షం
ఆశ్వీయుజ శు.పాడ్యమి రా.7.59
చిత్ర సా.6.44, వ.రా.10.29-11.59, దు.సా.4.08-4.54, చిత్త కార్తె
శుభసమయం ఉ.6.30-7.30
రాహుకాలం సా.4.30-6.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఇంటాబయటా ప్రోత్సాహం లభిస్తుంది.

**వృషభం :** సభలు సమావేశాలలో పాల్గొంటారు. భాగస్వామ్య వ్యాపారాలు లాభిస్తాయి.

**మిథునం :** నూతన వస్తు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. సంఘంలో ఆదరణ.

**కర్కాటకం :** ఆర్థిక పరిస్థితులు అనుకూలిస్తాయి. వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**సింహం :** మిత్రుల నుండి ముఖ్య సమాచారం అందుతుంది. భాగస్వామ్య వ్యాపారాల అభివృద్ధి.

**కన్య :** భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు అవసరం.

**తుల :** ఆస్తి తగాదాలు పరిష్కారమై ఊరట చెందుతారు. ఆర్థికసమస్యల నుండి బయటపడతారు.

**వృశ్చికం :** వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. కాంట్రాక్టులు దక్కుతాయి.

**ధనుస్సు :** కొత్త మిత్రులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. యోగా చేయండి.

**మకరం :** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమై ఊరట చెందుతారు. రుణాలు తీరుస్తారు.

**కుంభం :** గృహనిర్మాణ ఆలోచనలు సాగిస్తారు. ఆర్థిక ఇబ్బందులు ఎదురైన అధిగమిస్తారు.

**మీనం :** పెట్టుబడులలో తొందరపాటు వద్దు. ఆర్థికపరిస్థితి సంతృప్తికరంగా వుండును.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, హైదరాబాద్

# కాంగ్రెస్ అభ్యర్థుల తొలి జాబితా నేడు విడుదల?

**హైదరాబాద్, అక్టోబర్ 14,ప్రభాతవార్త:** తెలంగాణ శాసనసభ ఎన్నికలలో పోటీకి నిలిపే అభ్యర్థుల తొలిజాబితాను 70మంది పేర్లతో కాంగ్రెస్ అధిష్ఠానం ఆదివారం విడుదల చేయడానికి సన్నాహాలు ప్రారంభించింది. ఆదివారం ఒకవేళ జాబితా ప్రకటించకపోతే దసరా రోజు జాబితాను విడుదల చేసే అవకాశం వుంది. వివాదాలకు తావులేని రేసుగుర్రాల ఎంపిక పూర్తైనది. ఆదివారం రోజు నుంచి మంచి రోజులు ప్రారంభమవుతున్నందున తొలి జాబితాను ఆదివారం విడుదల చేయనున్నట్లు తెలిసింది. హైదరాబాద్, ఢిల్లీలో స్క్రీనింగ్ కమిటీ సమావేశాలు పలుమార్లు జరిగాయి. ఢిల్లీ వార్ రూమ్‌లో స్క్రీనింగ్ కమిటీ రెండుసార్లు సమావేశమై వడబోతను చేపట్టింది. తెలంగాణ కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక కోసం మొత్తంగా 8 గంటలు సమావేశమై కసరత్తు చేశారు. శుక్రవారం మాత్రం పావుదక్కువ మూడుగంటలలో సమావేశాన్ని ముగించారు. 70 సీట్లపైనే అత్యధిక సమయం సమాలోచనలు చేసినట్లు తెలిసింది. ఇద్దరు ముగ్గురు అభ్యర్థులు పోటీ పడుతున్న నియోజకవర్గాల్లో భిన్నాభిప్రాయం వ్యక్తం కావడంతో ఒక్కో నియోజకవర్గానికి రెండు మూడు పేర్లతో కేంద్ర ఎన్నికల కమిటీని పరిశీలించమని స్క్రీనింగ్ కమిటీ జాబితాను పంపినాది. 43 అసెంబ్లీ నియోజకవర్గాలలో తీవ్రమైన పోటీ నెలకొంది వుంది. ఆ నియోజకవర్గాలపై సిఈసి సమావేశంలో చర్చచేశారు. ముఖ్యంగా ఉస్మానియా విద్యార్థులు ఉదయ్‌పూర్ డిక్లరేషన్, వివిధ సామాజిక వర్గాల వినతులపై కూడా సమాలోచనలు చేసి అభ్యర్థుల ఖరారఉ బాధ్యత సిఈసి చేయాలని స్క్రీనింగ్ కమిటీ బాధ్యత అప్పగించింది. వామపక్షాలతో పొత్తు బిఆర్ఎస్ బిజెపి నుంచి ముగ్గురు ప్రముఖులు వచ్చే అవకాశం వుండటంతో వారి కోసం ఆరు సీట్లను పక్కకు పెట్టినట్లు తెలిసింది. స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ మురళీధరన్ మాట్లాడుతూ పార్టీ విజయావకాశాలు, విధేయతను పరిగణలోకి తీసుకొని అభ్యర్థులను ఎంపిక చేస్తున్నామని చెప్పారు. వామపక్షాలతో చర్చలు కొనసాగుతున్నాయని 60 కంటే ఎక్కువ 70లో అభ్యర్థులను ఫైనల్ చేశామని తెలిపారు. కొండగట్టులో బస్సు యాత్రలో పాల్గొనటానికి రాహుల్,ప్రియాంక కొండగట్టుకు అక్టోబర్ 18 చేరుకుంటారు. వారు మూడు రోజులు పాటు బస్సుయాత్రలో పాల్గొంటారు. కరీంనగర్, నిజామాబాద్, జహిరాబాద్ లోక్‌సభ నియోజకం పరిధిలో బస్సు యాత్ర కొనసాగుతుంది. ఈసారి గణనీయస్థానాల్లో గెలిపించాలనే పట్టుదలతో అగ్రనేతలను రప్పిస్తున్నారనే ప్రచారం కొనసాగుతోంది.

### SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:14/10/23

DAY - SINGAM SERIES Dr No:208
1st Prize Rs.100000/- 558957
2nd Prize Rs.7000/- 03874
3rd Prize Rs.3500/-
02047 20106 45042 58038 58659
61661 62513 64752 70965 82909
4th Prize Rs.200/-
0700 1339 1604 1845 1946 5762 5795
6696 7036 9076
5th Prize Rs.100/-
0772 1051 1702 3389 5117 5663 6418
6528 8682 9601
6th Prize Rs.50/-
0069 1314 2788 3742 5406 6730 8607
0087 1420 2860 3993 5611 7119 8791
0193 1464 2939 4189 5638 7178 8813
0334 1575 2984 4417 5722 7188 9292
0469 1698 3065 4431 5768 7433 9485
0573 1765 3102 4619 5827 7484 9593
0597 1928 3131 4671 5829 7506 9636
0794 1939 3151 4705 5908 7574 9857
0911 2181 3252 4755 5968 7663 9929
1013 2409 3376 4813 6150 7788 9935
1017 2459 3515 4826 6179 7836
1065 2491 3574 4945 6224 7957
1115 2547 3610 5076 6251 8187
1143 2555 3711 5171 6564 8454
1275 2649 3741 5238 6592 8456

DAY - KUIL SERIES Dr No:208
1st Prize Rs.100000/- 682477
2nd Prize Rs.7000/- 16644
3rd Prize Rs.3500/-
03664 08886 16153 31899 37123
45725 48039 48187 71884 73544
4th Prize Rs.200/-
0075 0400 0984 2372 6344 6444 8283
8711 8794 8887
5th Prize Rs.100/-
0760 1409 1786 3259 3808 4048 4144
4231 6728 8036
6th Prize Rs.50/-
0236 1739 3281 4184 6172 7479 9054
0458 1905 3326 4254 6290 7624 9111
0698 2240 3327 4449 6291 7802 9251
0727 2285 3337 4779 6468 7878 9270
0764 2305 3400 4840 6550 7962 9291
0923 2396 3444 4994 6566 7966 9309
1010 2413 3469 5095 6711 8044 9369
1177 2429 3643 5099 6788 8106 9374
1207 2460 3770 5267 6867 8158 9569
1316 2668 3783 5333 7074 8319 9823
1321 2669 3799 5573 7090 8392
1353 2703 3884 5577 7143 8609
1374 2997 3908 5582 7199 8753
1579 3010 3944 5861 7287 8861
1671 3096 3947 6096 7288 8940

### ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:14/10/23

DAY - ROSA SERIES Dr No:208
1st Prize Rs.100000/- 728699
2nd Prize Rs.7000/- 71771
3rd Prize Rs.3500/-
10457 24914 30964 40785 46983
61382 65691 92716 98471 99423
4th Prize Rs.200/-
0066 1125 1164 1510 3090 4613 6102
6380 7845 9048
5th Prize Rs.100/-
1124 1733 2489 4951 5310 5365 8225
8408 8724 8837
6th Prize Rs.50/-
0025 1455 2918 4149 5849 7331 8828
0054 1465 2941 4215 5949 7485 8901
0117 1487 2942 4318 5972 7610 9072
0280 1592 3073 4591 5975 7630 9073
0322 1898 3372 4700 6061 7644 9092
0373 1962 3376 4762 6145 7757 9302
0397 2107 3435 4978 6148 7914 9431
0561 2118 3452 5027 6210 7949 9584
0594 2189 3525 5056 6390 7982 9720
0811 2313 3585 5119 6551 8102 9975
1027 2592 3660 5133 6675 8170
1202 2614 3692 5354 6704 8542
1385 2741 3751 5397 6806 8674
1407 2796 3803 5623 6989 8729
1447 2852 3821 5747 7218 8785

DAY - DEAR SERIES Dr No:208
1st Prize Rs.100000/- 362334
2nd Prize Rs.7000/- 07440
3rd Prize Rs.3500/-
09539 10883 14982 16930 17494
27028 34488 56339 84949 94311
4th Prize Rs.200/-
0571 1341 1617 4436 7207 7428 8679
9462 9803 9935
5th Prize Rs.100/-
0007 1744 3364 3662 4151 5497 5665
5914 6596 7754
6th Prize Rs.50/-
0021 1347 2778 4112 5345 7537 8892
0054 1565 3080 4268 5783 7640 9017
0142 1690 3188 4291 5875 7854 9348
0341 1758 3207 4500 6198 8010 9379
0442 2155 3253 4553 6268 8144 9535
0582 2191 3280 4617 6337 8243 9598
0641 2199 3329 4673 6721 8401 9672
0687 2319 3488 4708 6850 8413 9847
0711 2333 3818 4712 6964 8444 9913
0904 2335 3867 4714 7113 8447 9925
0988 2375 3870 5213 7235 8462
1115 2431 3898 5235 7247 8615
1185 2457 3900 5306 7337 8637
1211 2467 3941 5322 7356 8674
1326 2606 4096 5338 7425 8813

### THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:14/10/23

DAY - THANGAM SERIES Dr No:208
1st Prize Rs.100000/- 715924
2nd Prize Rs.7000/- 69409
3rd Prize Rs.3500/-
03261 14311 22617 25289 35648
62542 64302 64695 75028 78499
4th Prize Rs.200/-
0657 0837 2498 3230 5744 6309 6994
7182 7327 7626
5th Prize Rs.100/-
0488 1221 1399 3019 4163 4480 4933
4964 6477 8261
6th Prize Rs.50/-
0057 1096 3249 4661 6668 7554 8968
0063 1130 3276 4829 6761 7840 9059
0137 1330 3330 4983 6823 7902 9071
0249 1546 3472 5185 6829 8025 9113
0280 2017 3481 5264 6845 8186 9198
0298 2108 3577 5465 6874 8214 9205
0486 2314 3690 5544 6875 8325 9573
0561 2419 3698 5838 6914 8376 9654
0582 2493 3773 5917 6940 8478 9849
0609 2577 3808 5940 6983 8604 9908
0625 2666 3861 6012 6995 8660
0626 2731 3888 6083 7022 8835
0661 2880 4214 6392 7078 8866
0732 2897 4231 6467 7100 8876
0953 3211 4417 6572 7283 8928

DAY - VAIRAM SERIES Dr No:67
1st Prize Rs.50000/- 475748
2nd Prize Rs.7000/- 06021
3rd Prize Rs.3500/-
03281 04791 07282 20423 23119
55937 67190 76833 87447 90703
4th Prize Rs.200/-
0634 1034 3107 4877 5815 6094 6869
8019 8321 9694
5th Prize Rs.100/-
1044 1594 1597 1704 3742 4547 4591
5430 6283 7608
6th Prize Rs.50/-
0021 1119 2371 4637 6276 7952 8855
0023 1217 2524 4672 6516 7982 9179
0051 1411 2564 4774 6807 8102 9197
0053 1421 2638 4822 7088 8155 9453
0161 1432 2950 4867 7132 8196 9475
0163 1445 3169 5106 7237 8211 9713
0219 1601 3394 5167 7327 8236 9782
0331 1642 3523 5235 7368 8283 9875
0344 1762 3581 5400 7615 8291 9889
0432 1824 3936 5528 7626 8330 9946
0482 1868 4034 5603 7647 8392
0687 1900 4196 5664 7671 8435
0868 1994 4215 6070 7720 8437
0874 2157 4425 6071 7854 8580
1089 2363 4609 6271 7898 8833

### NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:14/10/23

DAY - NALLANERAM SERIES Dr No:208
1st Prize Rs.50000/- 739403
2nd Prize Rs.7000/- 74246
3rd Prize Rs.3500/-
03394 04318 14575 17963 18008
29617 54259 68416 74208 78003
4th Prize Rs.200/-
0500 1264 2799 3305 3764 5337 7276
7763 7809 9368
5th Prize Rs.100/-
0269 0822 1271 1672 4012 4666 5849
9161 9274 9419
6th Prize Rs.50/-
0017 0971 2173 3387 5852 7242 8855
0033 0979 2255 3433 5934 7343 8923
0057 1212 2389 3692 5937 7495 9025
0141 1240 2428 3915 6048 7539 9136
0152 1314 2516 4076 6058 7594 9248
0277 1567 2531 4428 6444 7673 9565
0370 1582 2551 4455 6524 7722 9638
0542 1618 2750 4510 6687 7803 9831
0548 1785 2843 4589 6871 8004 9934
0594 1876 2980 4715 6888 8402 9986
0608 1889 3059 4766 6988 8523
0762 1893 3151 5029 6995 8525
0793 1948 3220 5062 7199 8597
0799 2030 3225 5089 7229 8618
0905 2062 3311 5119 7241 8694

DAY - MANI SERIES Dr No:67
1st Prize Rs.50000/- 153234
2nd Prize Rs.7000/- 60978
3rd Prize Rs.3500/-
06282 11853 29015 36150 36834
50228 50561 53398 60084 68884
4th Prize Rs.200/-
0622 0908 2920 3036 3218 4386 5128
5458 8778 9374
5th Prize Rs.100/-
0097 4158 4204 4842 6317 6867 7413
7633 8976 9739
6th Prize Rs.50/-
0003 1654 2909 3907 6029 7287 8623
0063 1762 2977 3930 6153 7587 8642
0069 1819 3053 4179 6159 7669 8780
0173 1842 3060 4338 6173 7677 8842
0254 1897 3171 4521 6602 7719 9047
0313 1916 3217 4556 6643 7758 9084
0423 1971 3258 4692 6646 7877 9252
0491 2034 3289 4936 6652 7934 9670
0639 2085 3300 5378 6755 8039 9703
0641 2104 3496 5508 6963 8091 9911
0681 2204 3515 5571 7004 8203
0871 2309 3649 5814 7102 8339
0928 2318 3671 5905 7165 8354
0975 2475 3869 5937 7250 8480
1292 2795 3884 5964 7273 8515

### KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:14/10/23

DAY - KUMARAN SERIES Dr No:208
1st Prize Rs.50000/- 227389
2nd Prize Rs.7000/- 69146
3rd Prize Rs.3500/-
05818 10979 27685 46368 48368
54567 78288 85746 93883 97993
4th Prize Rs.200/-
0958 1132 1294 2796 4725 4949 5118
7117 7639 8082
5th Prize Rs.100/-
0941 3051 3352 3366 3747 3822 6064
7203 8094 9647
6th Prize Rs.50/-
0229 1526 2576 3797 5347 7089 9005
0444 1587 2587 3905 5386 7133 9264
0483 1607 2637 4112 5416 7211 9273
0707 1615 2731 4606 5480 7299 9486
0805 1660 2748 4670 5516 7325 9503
0809 1729 2784 4744 5615 7482 9541
0820 1743 2923 5004 5722 7484 9607
0911 1789 3043 5069 5842 7752 9745
1094 1834 3460 5119 5871 7831 9761
1110 2209 3480 5141 5914 8015 9952
1123 2425 3565 5164 6101 8305
1238 2472 3594 5240 6266 8314
1358 2528 3613 5250 6531 8723
1414 2533 3760 5286 6798 8811
1449 2572 3788 5317 6957 8843

DAY - VISHNU SERIES Dr No:208
1st Prize Rs.50000/- 643113
2nd Prize Rs.7000/- 72300
3rd Prize Rs.3500/-
23948 37317 38697 47574 48936
58879 70693 77240 81555 83964
4th Prize Rs.200/-
2493 3173 7429 7430 7456 7541 9359
9564 9580 9769
5th Prize Rs.100/-
0718 0815 1800 2122 4449 4575 5781
7436 7622 7628
6th Prize Rs.50/-
0000 1707 3398 4319 5712 8059 9621
0053 1893 3567 4339 5903 8083 9636
0321 1926 3598 4425 6055 8097 9684
0573 2263 3615 4442 6203 8176 9701
0623 2289 3754 4613 6279 8415 9712
0675 2556 3768 4734 6285 8433 9727
0837 2560 3778 4801 6676 8442 9745
0845 2641 3863 4944 6708 8479 9793
0877 2653 3977 5133 6723 8827 9894
1052 2729 4095 5279 6938 8987 9907
1317 3009 4102 5321 7376 8999
1406 3091 4133 5353 7433 9058
1499 3305 4177 5503 7897 9080
1613 3323 4262 5522 7910 9132
1648 3347 4282 5627 7969 9165

### SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:14/10/23

SWARNALAXMI SERIES Dr No:208
1st Prize Rs.50000/- 321834
2nd Prize Rs.7000/- 76402
3rd Prize Rs.3500/-
19535 32640 32981 43743 54170
65171 65362 65988 87364 98397
4th Prize Rs.200/-
1399 1786 3381 4595 4724 6810 7487
7690 8152 8499
5th Prize Rs.100/-
0071 1305 3041 4453 5212 5454 6185
6699 7090 9222
6th Prize Rs.50/-
0047 1625 3309 4159 5570 7312 8956
0097 1677 3383 4194 5708 7411 9010
0191 2022 3412 4271 5714 7485 9021
0236 2061 3413 4455 5810 7638 9035
0239 2069 3449 4527 6025 7829 9165
0390 2181 3544 4687 6225 7862 9432
0422 2206 3624 4773 6343 7928 9522
0546 2409 3845 4780 6398 8118 9769
0556 2459 3853 4822 6489 8235 9817
0557 2538 3879 4969 6701 8415 9935
0941 2798 3885 5001 6736 8461
0956 2819 3914 5392 6772 8674
1028 3240 3957 5444 6786 8687
1344 3252 4017 5542 6833 8870
1439 3290 4107 5564 6921 8954

DAY - LION SERIES Dr No:67
1st Prize Rs.50000/- 564179
2nd Prize Rs.7000/- 42989
3rd Prize Rs.3500/-
18268 29274 31277 42333 53569
64813 75645 75745 86885 97518
4th Prize Rs.200/-
0090 0503 0741 1099 1303 2447 6178
7010 7175 8794
5th Prize Rs.100/-
0026 0781 1066 3772 4702 5520 6390
7794 9225 9361
6th Prize Rs.50/-
0105 2000 3562 4898 6744 8070 9093
0642 2119 3685 5120 6759 8092 9196
0715 2121 3763 5161 6763 8218 9260
0729 2142 3900 5241 6925 8275 9351
0779 2440 3904 5337 7016 8472 9457
1040 2483 4026 5409 7065 8502 9592
1095 2635 4141 5503 7273 8723 9611
1186 2728 4243 5601 7275 8776 9615
1202 2773 4325 5773 7311 8881 9744
1332 2794 4436 5798 7361 8882 9992
1668 3212 4446 6367 7547 8928
1733 3222 4504 6477 7560 8930
1795 3499 4752 6503 7599 9015
1824 3503 4875 6611 7975 9024
1933 3510 4878 6692 8042 9091



ఎంపి డాక్టర్ కె.లక్ష్మణ్‌ను అర్థరాత్రి అరెస్టు చేసిన పోలీసులు

# విద్యార్థిని ఆత్మహత్యతో ఉద్రిక్తత

- అర్ధరాత్రి రెండు గంటల వరకు హైడ్రామా
- చివరకు అంబులెన్స్‌లో మృతదేహం తరలింపు
- నిరుద్యోగులపై పోలీసుల స్వల్ప లాఠీచార్జి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), అక్టోబరు 14, ప్రభాతవార్త:** అశోక్‌నగర్‌లోని బృందావన్ హాస్టల్‌లో నిరుద్యోగ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం అర్ధరాత్రి రెండు గంటల వరకు కూడా ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉంది. సంఘటన స్థలం వద్ద హైదరాబాద్ జాయింట్ పోలీసు కమిషనర్ డాక్టర్ గజరావు భూపాల్ స్వీయపర్యవేక్షణలో ఉద్రిక్తత పరిస్థితులను అదుపులోకి తీసుకురావడానికి చాలా సమయం పట్టింది. నిరుద్యోగ విద్యార్థుల ఆందోళనకు రాజ్యసభ సభ్యుడు, బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్, సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం.అనీల్‌కుమార్‌యాదవ్, బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయకుమార్, హర్యానా గవర్నర్‌బండారు దత్తాత్రేయ కుమార్తె బండారు విజయలక్ష్మి, నాంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఫిరోజ్‌ఖాన్, ఖైరతాబాద్ కార్పొరేటర్ పి.విజయారెడ్డి, తెలంగాణ రాజ్యాధికార సమితి అధినేత దాసు సురేశ్ తదితరులు సంఘీభావం ప్రకటించి మద్దతు ప్రకటించారు. మరోవైపు వందలాదిమంది నిరుద్యోగ యువతీయువకులు తమ తోటి విద్యార్థి మరణం పట్ల బిఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సెంట్రల్ జోన్ డీసీపీ ఎం.వెంకటేశ్వర్లు, అదనపు డీసీపీ రవిబాబు, చిక్కడపల్లి ఏసీపీ ఎం.యాదగిరి, సెంట్రల్ జోన్ ఏసీపీ(ట్రాఫిక్) ఎన్‌బి.రత్నం, చిక్కడపల్లి ఇన్‌స్పెక్టర్ పిడమర్తి నరేశ్, ఎస్ఐలు సిహెచ్.నాగరాజు, పి.అభిలాష్, డిఎస్ఐ కె.శిశుపాల్‌రెడ్డి, ఎం.కోటేశ్వరరావు తదితరులు సంఘటనాస్థలానికి చేరుకున్నారు. కాగా పరిస్థితి ఉద్రిక్తతలకు దారితీయడంతో పోలీసులు నిరుద్యోగులను చెదరగొట్టేందుకు ప్రయత్నించారు. దీంతో కొద్దిసేపు పోలీసులకు నిరుద్యోగుల మధ్య తీవ్ర వాగ్వావాదం చెలరేగింది. దీంతో నిరుద్యోగులు పోలీసులకు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. హాస్టల్ ముందు వందలాది మంది నిరుద్యోగులు ధర్నా చేస్తుండడం, మరో వైపు మృతురాలి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న స్యూసైడ్ నోట్‌ను చూపించాలని పోలీసులకు విజ్ఞప్తి చేసినా కూడా హాస్టల్ లోపలికి ఎవరినీ అనుమతించలేదు. చివరకు చేసేదేమి లేక అనంతరం పోలీసులు రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్, సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం.అనీల్‌కుమార్ యాదవ్‌తో పాటు పలువురు కార్యకర్తలను అరెస్టు చేశారు. డాక్టర్ కె.లక్ష్మణ్‌ను ముషీరాబాద్ పోలీసుస్టేషన్‌కు తరలించారు. అరెస్టు చేసిన సమయంలో ఆయా పార్టీల అనుయాయులు పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

**కెసిఆర్ నిరుద్యోగుల ఉసురు పోసుకుంటున్నారు: ఈటల**

కెసిఆర్ నిరుద్యోగుల ఉసూరు పోసుకుంటున్నారు, మూల్యం చెల్లించుకోకతప్పదని హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ హెచ్చరించారు. నిరుద్యోగ విద్యార్థుల ఆందోళనకు సంఘీభావం తెలపడానికి వెళ్లిన రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్‌తో పాటు బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షుడుని పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం దారుణమని వ్యాఖ్యానించారు. పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, గ్రూప్-1, గ్రూప్-2 పరీక్షల రద్దు అయి విద్యార్థిని ఆత్మహత్య చేసుకోవడానికి పూర్తి బాధ్యత కెసిఆర్ వహించాలని, నిరుద్యోగుల ఉసూరుపోసుకుంటున్నారని, దీనికి తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. నిరుద్యోగులు మానసికంగా కృంగిపోకుండా వారికి నైతతిక మద్దతు ఇవ్వడం బిజెపిగా మా బాధ్యత అని, అందులో బాగంగానే వారి వద్దకు వెళ్లిన వారిపై లాఠీచార్జ్ తగదని అన్నారు. పోలీసులు ఇంకా కెసిఆర్ కనుసన్నల్లో పనిచేస్తున్నాం అనే భ్రమలో నుంచి బయటకు రావాలని హెచ్చరించారు. నిరుద్యోగ యువతీ యువకులంతా ఆత్మహత్యలు పరిష్కారం కాదని, కన్న తల్లిదండ్రులకు కడుపుకోత మిగల్చవద్దని, మంచి రోజులు వస్తాయని, పరీక్షలు పకడ్బందీగా నిర్వహించే బాధ్యత తామే తీసుకుంటామని నిరుద్యోగులకు భరోసా ఇచ్చారు.

**'అమ్మా.. మీకు అన్యాయం చేస్తున్నా..**

**కన్నీళ్లు తెప్పిస్తున్న సూసైడ్ లెటర్**

వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం బిక్కాజిపల్లి గ్రామినికి చెందిన ప్రవల్లిక పోటీ పరీక్షల కోసం సిద్దమవుతున్న తరుణంలో పరీక్షల వాయిదా పడడంతో ఆమె ఆత్మహత్యకు పాల్పడింది. అసలు స్యూసైడ్ నోట్‌లో ఏమని రాసిందంటే.. ప్రవళిక రాసిన సూసైడ్ నోట్ ప్రతి ఒక్కరిని కన్నీళ్ళు తెప్పిస్తోంది.'అమ్మా నన్ను క్షమించండి, నా వల్ల మీరు బాధపడుతూనే ఉన్నారు, నేను చాలా నష్టజాతకు రాలిని, జాగ్రత్తగా ఉండండి, ఏడవకండి అమ్మా, నన్ను చిన్నప్పటి నుంచి కాళ్ళు కిందపెట్టకుండా పెంచారు, నేను మీకు అన్యాయం చేస్తున్నా, నన్ను ఎవరూ క్షమించరు. మీ కోసం నేను ఏం చేయలేకపోతున్నా!, అంటూ స్యూసైడ్ లేటర్ రాసి తనువు చాలించింది. ఈ లెటర్ చదవిన వారందరికీ కన్నీళ్లు తెప్పిస్తోంది.

# ఎన్నికల నిబంధనల మేరకు విధులు నిర్వహించాలి

## హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్‌రోస్

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** ఎన్నికల నిర్వహణలో సొంత నిర్ణయాలతో కాకుండా ఎన్నికల నిబంధనల మేరకు విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ అన్నారు. శనివారం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో ఎన్నికల విధులు నిర్వహించే ఆర్‌ఓలు, స్పెషల్ అధికారులు, నియోజకవర్గాల స్థాయి ట్రైనింగ్ అధికారుల ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో పాల్గొనే వారు ఎన్నికల నిబంధనలు పాటించాలన్నారు. ప్రతి అంశానికి ఎన్నికల కమిషనర్ స్టాండర్ట్ ఆఫ్ ప్రిసెడెంట్స్ రూపొందించినట్లు తెలిపారు. ఎప్పుడు గానీ ఇతరులు మీ కింది స్థాయి అధికారి చెప్పిన మాటలుగానీ, సొంత నిర్ణయాలు తీసుకోకుండా ఎన్నికల నియమావళి నిబంధనలు పాటించలన్నారు. ప్రధానంగా నామినేషన్లు, పోలింగ్, కౌంటింగ్ ముఖ్యమన్నారు. ఈ అంశంఓ ఏ ఒక్కరు చిన్న తప్పు చేసినా జిల్లాకు చెడ్డపేరు వస్తుందన్నారు. ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ స్నేహ శబరీష, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్, కంటోన్మెంట్ సిఈఓ మధుకర్ నాయక్, అడిషనల్ కమిషనర్లు శంకరయ్య, శ్రీవత్స, ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ వెంకటేష్‌తో పాటు సీనియర్ అధికారులు డా.పద్మజ, చంద్రకాంత్‌రెడ్డి, భాషా, ట్రైనింగ్ నోడల్ అధికారి వెంకట్‌రెడ్డి, సౌజన్య, డిఆర్ఓ వెంకటచారి, సికింద్రాబాద్ ఆర్‌డిఓ రవి, డిప్యూటీ ప్రత్యేక కలెక్టర్ ఆర్‌ఓలు పాల్గొన్నారు.



తనిఖీల్లో పట్టుబడిన నగదుతో మేడ్చల్ పోలీసులు

# వాహనాల తనిఖీల్లో భారీగా నగదు, బంగారం పట్టివేత

**మేడ్చల్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** ఎన్నికల కోడ్ సందర్భంగా పోలీసులు చేస్తున్న వాహనాల తనిఖీల్లో మేడ్చల్‌లో పెద్ద ఎత్తున డబ్బు, బంగారం పట్టుబడింది. మేడ్చల్ సీఐ నర్సింహారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం శనివారం మేడ్చల్‌లో తనిఖీలు నిర్వహిస్తుండగా ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి వద్ద రూ. 35 లక్షలు, వ్యాపారవేత్త వద్ద రూ. 13 లక్షలు, బంగారం దుకాణంలో రూ5.68 లక్షలతో పాటు 18 తులాల బంగారాన్ని పట్టుకుని సీజ్ చేశారు. స్వాదీనం చేసుకున్న డబ్బుకు సంబందిత వ్యక్తులు సరైన ధ్రువపత్రాలు చూపిస్తే ఎన్నికల స్క్రీనింగ్ కమిటి పరిశీలన అనంతరం నగదును తిగిరి అప్పగిస్తామన్నారు.

# నిరుద్యోగ యువతి ప్రవళిక ఆత్మహత్య దారుణం

## పోలీసుల తప్పడు ప్రకటనతో ఆ కుటుంబం కుమిలిపోతుంది

## బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** నిరుద్యోగ యువతి ప్రవళిక ఆత్మహత్య చేసుకోవడం దారుణం అని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్ అన్నారు. ఆమె మృతికి నిరసనగా యువత మొత్తం కలిది విచ్చిందన్నారు. లక్ష్మణ్, భానుప్రకాష్‌లు వాస్తవాలు తెలుసుకోవడానికి వెళితే అది ప్రభుత్వానికి నచ్చక పోలీసులతో లాఠీచార్జ్ చేయించారన్నారు. లక్ష్మణ్‌ను ఒక ఎంపి అని చూడకుండా ఈడ్చూకుంటూ వెళ్లి అరెస్టు చేశారన్నారు. పోలీసుల తప్పుడు ప్రకటనల వల్ల ఆ కుటుంబం కుమిలి పోతుందన్నారు. ఆమె లవ్ ఫెయిల్ వల్ల చనిపోయిందని అబద్ధపు లేఖలు సృష్టించేందుకు కూడా కెసిఆర్ వెనకాడటం లేదన్నారు. నిరుద్యోగులకు తాము అండగా ఉంటామన్నారు. రాష్ట్రంలో 50లక్షల మంది నిరుద్యోగులకు చేతులు జోడించి కోరుతున్నాం, మీరు కోచింగ్ సెంటర్లు మొత్తం బంద్ చేసి మీ గ్రామాలకు వెళ్లాలన్నారు. 50 రోజుల పాటు బిఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకండా ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలన్నారు. కెసిఆర్ ప్రభుత్వం చేస్తున్న అచారకాలను వివరించి బిజెపికి ఓటు వేసేలా చూడాలన్నారు. 50 రఓజులు ఓపిక పట్టాలని, బిజెపికి అండగా నిలవాలన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు రెండు ఒక్కటే అన్నారు. కర్ణాటకలో రూ.40కోట్లు దొరకాయని అన్నారు. బోరబండలో బిఆర్ఎస్ పార్టీ నేతల ఇంట్లో డ్రగ్స్ దొరికాయని, ఎన్నికల కోసంమే విచ్చల విడిగా గంజాయి, డ్రగ్స్ అందిస్తున్నారన్నారు. గత పార్లమెంటు ఎన్నికల్లో కారు షెడ్డుకు పోయిందని, సారు ఫాంహౌజ్‌కు 16 ఎక్కడిపోయిందో వారికే తెలియాలన్నారు.

# ప్రవళిక ఆత్మహత్య.. ముమ్మాటికి కెసిఆర్ సర్కారు చేసిన హత్యే

- ప్రభుత్వమే బాధ్యత వహించాలి
- ఆత్మహత్యలొద్దు.. 60 రోజులు ఓపిక పట్టండి
- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



శనివారం బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నిరుద్యోగు యువతీ దీనా వస్థకు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పూరిత విధానాలే కారణమి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. నగరంలో అశోక్‌నగర్‌లో ప్రవళిక అనే నిరుద్యోగ యువతీ ఆత్మహత్య అత్యంత దురదృష్టకరమన్నారు. ఇది కెసిఆర్ ప్రభుత్వ కుట్రపూరితంగా చేసిన హత్య అన్నారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వం, కల్వకుంట్ల కుటుంబమే బాధ్యత వహించాలన్నారు. తన ఇంటిక ఆరు ఉద్యోగాలు ఇచ్చుకున్న ముఖ్యమంత్రి, రాష్ట్రంలో నిరుద్యోగ యువతను మాత్రం రోడ్డున పడేశారన్నారు. తెలంగాణ ఉద్యమ నినాదంలోని నియామకాల విషయంలో ప్రత్యేక రాష్ట్రంలో తెలంగాణ యువత దగాపడిందన్నారు. ప్రవళిక ఆత్మహత్య దారుణమన్నారు. ఇప్పుడు పీటి పరీక్షకు, డిఎస్సీ నోటిఫికేషన్‌కు ఎన్నికల కోడ్‌ను కారణంగా చూపిస్తున్న కల్వకుంట్ల ప్రభుత్వం కోడ్ రాకముందు ఏం చేసిందని ప్రశ్నించారు.

ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్న తరువాత ఏ ఉద్యోగ నియామక ప్రక్రియను సాఫీగా పారదర్శకంగా, షెడ్యూల్ ప్రకారం నిర్వహించలేదని దీని కారణంగానే యువతలో ఆందోళన నెలకొందన్నారు. గ్రూప్ 1 పరీక్షలో పేపర్ లీకేజీ తరువాతే అసలు ఉద్యోగ నియమాకాల్లో కల్వకుంట కుటుంబం ఏ స్థాయిలో చిత్తశుద్ధితో ఉందో బయటి ప్రపంచానికి తెలిసిందన్నారు. తెలంగాణ ఏర్పడిన తరువాత జరిగిన ఏ ఉద్యోగ నియామక పరీక్షలోనూ పారదర్శకత, స్పష్టమైన విదానం కనిపించ లేదన్నారు. టిఎస్‌పిఎస్‌సి ద్వారా లోపభూయిష్టమైన నోటిఫికేషన్ వేయడం, ఈ లోపాల కారణంగా మొత్తం నప్రక్రియకు బ్రేకులు వేయడం ద్వారా తొమ్మిది సంవత్సరాలుగా రాష్ట్రప్రభుత్వం నిరుద్యోగ యువత సహనాన్ని పరీక్షస్తూనే ఉందన్నారు. తెలంగాణ యువతలో బిఆర్ఎస్ పార్టీ పట్ల కల్వకుంట్ల కుటుంబం పట్ల తీవ్రమైన వ్యతిరేకత నెలకొన్న సందర్భంగా ఈఎన్నికల్లో గెలవడం చాలా కష్టమన్నారు. యువతలో అనవసరంగా ఆశలు రేకెత్తిస్తోందన్నారు. 60 రోజులు వేచి ఉండాలని, బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే యువత ఆకాంక్షలకు అనుగుణంగా పారదర్శకంగా ఉద్యోగ నియామకాల ప్రక్రియ చేపడతామని భరోసా ఇచ్చారు. ఈ మధ్యలో ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడవద్దన్నారు. ప్రవళిక బంధువులతో మాట్లాడిన కిషన్‌రెడ్డి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ప్రవళిక ఆత్మహత్యతో తీవ్ర ఆందోళనకు గురై ఆమె కుటుంబ సభ్యులకు సంఘీభావం తెలిపేందుకు ఆమె ఇంటికి వెళ్లిన ఎంపి లక్ష్మణ్, బిజెవైఎం నాయకులు, నిరుద్యోగు యవతపై పోలీసులు దౌర్జన్యంగా వ్యవహారించాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

**ఇది ప్రభుత్వ హత్య : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ**

హైదరాబాద్ అశోక్‌నగర్‌లో నిరుద్యోగ యువతి ప్రవళిక ఆత్మహత్య చేసుకోవడంతో తెలంగాణ సమాజం నుంచి పెద్దఎత్తున నిరసనలు పెల్లుబికినాయి. గ్రూప్ 2 పరీక్ష వాయిదా వేయాలని గతంలో రోడెక్కి నిరసన తెలిపిన కాంగ్రెస్ పార్టీ ప్రవళికది ఆత్మహత్య కాదని ఆమెది ప్రభుత్వ హత్య అని సూత్రీకరించింది. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వం కూడా స్పందించింది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ 'ఎక్స్' వేదికపై ప్రవళిక ఆత్మహత్య అత్యంత బాధకరమని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో ఏర్పడుతుందని నిరుద్యోగుల ఆశలను ప్రభుత్వం నిలబెడుతుందని భరోసాను గాంధీ నింపారు.

**టిఎస్‌పిఎస్‌సి అవకతవకలతో కలత చెంది ఆత్మహత్య: ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే**

తెలంగాణ పబ్లిక్‌సర్వీస్ కమీషన్ పరీక్షలు పదేపదే వాయిదా వేయడం అవకతవకలతో అక్రమాలు చోటుచేసుకోవడంతో ప్రవళిక తన జీవితాన్ని అంతం చేసుకొందని ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో విద్యార్థిని ప్రవళిక ఆత్మహత్యను తీవ్రంగా ఖండిస్తున్నాను.

**తెలంగాణ యువత నిరాశా నిస్పృహలకు దర్పణం : ప్రియాంక వాద్రా**

ప్రవళిక ఆత్మహత్య మృతి తెలంగాణ యువత నిరాశ నిస్పృహలకు దర్పణం పడుతుందని ప్రియాంక వాద్రా ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో నిరుద్యోగులకు భృతి ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం వారి భృతి ఇవ్వలేదు ఉద్యోగం ఇవ్వలేదు.

**మనుషుల ప్రాణాలకు విలువలేదు : రేవంత్‌రెడ్డి**

తెలంగాణలో కెసిఆర్ రాక్షసపాలనలో హత్యలు, ఆత్మహత్యలు, అత్యాచారాలు తప్ప యువతకు భవితలేదని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రవళిక ఆత్మహత్య పక్కదోవ పట్టించే ప్రయత్నం చేస్తే తీవ్రపరిణామాలు వుంటాయని రేవంత్ హెచ్చరించారు. అశోక్‌నగర్‌లో ఆత్మహత్య చేసుకున్న ఆడబిడ్డ ప్రవళిక తరుపున న్యాయం కావాలని వేల గొంతులు నినదిస్తున్నాయి. ఈ పెద్దమనిషి పాలనలో ప్రాణాలకు విలువలేదని అన్నారు.

# చిరుధాన్యాల ఎగుమతుల్లో 5వ స్థానంలో తెలంగాణ

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** చిరుధాన్యాల ఎగుమతుల్లో తెలంగాణ 5వ స్థానంలో ఉండగా, ఇక ఆంధ్రప్రదేశ్ 7వ స్థానంలో ఉంది. కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం మొదటి స్థానంలో గుజరాత్, 2వ స్థానంలో మహారాష్ట్ర, 3వ స్థానంలో బీహార్, 4వ స్థానంలో పశ్చిమబెంగాల్, 5వ స్థానంలో తెలంగాణ, 6వ స్థానంలో తమిళనాడు, 7వ స్థానంలో ఆంధ్రప్రదేశ్ ఉన్నట్లు వివరించింది. దేశం నుండి 2022-23 ఆర్థిక సంవత్సరంలో 1,69,049.22 టన్నుల చిరుధాన్యాలను ఎక్కువగా ఐదు దేశాలకు ఎగుమతి చేసినట్లు తెలిపింది. ఇతర దేశాల్లో చిరుధాన్యాలకు ఎక్కువగా డిమాండ్ ఉన్న నేపధ్యంలో దేశంలోని వివిధ రాష్ట్రాల్లో వీటి ఉత్పత్తి పెంచడంతో పాటు, స్థానిక వినియోగం, ఎగుమతులు ప్రోత్సహించడానికి చర్యలు చేపట్టినట్లు కేంద్ర మంత్రిత్వ శాఖ అధికారులు తెలిపింది. ఇందులో భాగంగా అగ్రికల్చరల్ ప్రాసెస్డ్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎపిఈడిఎ) చిరుధాన్యాల ఎగుమతిని ప్రోత్సహించాలంటూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

# బిసిలను గెంటేసిన బిఆర్ఎస్

## పొన్నాలకు రాజకీయ బిక్ష పెట్టింది కాంగ్రెస్

## టిపిసిసి వైస్‌ప్రెసిడెంట్ మల్లు రవి

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీకి వెనుకబడిన తరగతుల గురించి మాట్లాడే నైతికతలేదని ముఖ్యంగా కెటిఆర్‌కు అని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రసిడెంట్ మల్లు రవి అన్నారు. గాంధీ భవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ పొన్నాల లక్ష్మయ్యకు రాజకీయ భిక్షపెట్టింది కాంగ్రెస్ పార్టీఅని ఆయన గుర్తుచేశారు. పొన్నాల లక్ష్మయ్యను నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించిందని 13 సంవత్సరాలు మంత్రి మండలిలో కొనసాగించిందని ఆయన రాజకీయ జీవిత చరిత్రను రవి వివరించారు. ఇంకా టికెట్లు ప్రకటించక ముందే ఆయన తొందరపడి రాజీనామా చేశారని అన్నారు. టికెట్టు ఎందుకు రాలేదో అడిగే స్వతంత్రం ఆయనకు ఉందనిఅన్నారు. బిఆర్ఎస్ బిసి నాయకులు అలె నరేంద్రను ఈటెల రాజేందర్‌ను విజయశాంతిని ఎలా గెంటివేశారో మనందరికి తెలుసు అని ఆయన వివరించారు. బిసిలను గెంటివేసిన పార్టీ బిఆర్ఎస్ అని అన్నారు. నాలుగు రాష్ట్రాలలో కాంగ్రెస్‌అధికారంలో వుంటే మూడు రాష్ట్రాలలో బిసి ముఖ్యమంత్రులు ఉన్నారని అన్నారు.

# నేటి నుంచి ఐసెట్ స్పెషల్ ఫేజ్ కౌన్సెలింగ్

## రేపటి నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఎంబీఏ, ఎంసీఏ సీట్ల భర్తీ కోసం ఐసెట్-2023 స్పెషల్ ఫేజ్ కౌన్సెలింగ్‌ను నేటి(ఆదివారం) నుంచి నిర్వహించనున్నారు. ఈ నెల 16న సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నట్లు సాంకేతిక విద్య శాఖ కమిషనర్ వాకాటి కరుణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 16, 17 తేదిల్లో వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. సీట్ల కేటాయింపును ఈ నెల 20న చేపట్టనున్నారు. ఎంబీఏలో 5053 సీట్లు, ఎంసీఏలో 2153 సీట్లు అందుబాటులో ఉన్నట్టు ప్రకటనలో పేర్కొన్నారు.



కేంద్రమంత్రి సాధ్వీ నిరంజన్‌జ్యోతిని సన్మానిస్తున్న ఎఫ్‌సిఐ కమిటీ సభ్యుడు సత్యమూర్తి తదితరులు

# నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకోవద్దు

## బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నిరుద్యోగులు ఎవరూ కూడా ఆత్మహత్యలు చేసుకోవద్దని బహుజన సమాజ్ పార్టీ(బీఎస్‌పీ) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. నిరుద్యోగుల ఆత్మహత్యలకు ప్రధాన కారణం ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆయన శనివారం విడుదల చేసిన వీడియో సందేశంలో పేర్కొన్నారు.

అధికారంలోకి వచ్చి పదేళ్లు కాలయాపన చేసిన కేసీఆర్ సినిమా విడుదల చేసినట్టు అసెంబ్లీలో 80వేల ఉద్యోగాలను ప్రకటించి.. పేపర్ లీకేజీలకు తెర తీశారని ప్రవీణ్ కుమార్ విమర్శించారు. బీఎస్‌పీ అధికారంలోకి వచ్చిన వెంటనే టీఎస్‌పీఎస్‌సీ బోర్డును రద్దు చేసి, కొత్త బోర్డును ఏర్పాటు చేస్తామన్నారు.

రాష్ట్రంలో జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసి, ఉద్యోగ ఖాళీల భర్తీ ఫైల్‌పై తొలి సంతకం చేస్తామని ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు. అన్ని ఉద్యోగ నోటిఫికేషన్లను పేపర్ లీకేజీలు లేకుండా భర్తీ చేస్తామని ఆయన మామీ ఇచ్చారు.

# బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థకు ఆర్బీఐ జరిమానా

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయని రెండు బ్యాంకులు, ఒక ఫైనాన్స్ సంస్థకు రిజర్వ్ బ్యాంక్ జరిమానా విధించింది. నిబంధనల ఉల్లంఘన కింద ఈ జరిమానా వేసింది. ప్రధానంగా రిజర్వ్ బ్యాంకన మార్గదర్శకాలను పాటించ లేదనే కారణంగా ప్రభుత్వ రంగంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో పాటు, ప్రైవేటు రంగ బ్యాంక్ ఆర్‌బీఎల్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్‌కు జరిమానా విధించింది. రుణాలు, అడ్వాన్స్‌లపై రిజర్వ్ బ్యాంక్ జారీ చేసిన పరిమితుల నిబంధనలను పాటించని కారణంతో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాపై కోటి రూపాయల చొప్పున జరిమానా విధించింది. తనిఖీలో ఈ అంశాన్ని గుర్తించినట్లు రిజర్వ్ బ్యాంక్ పేర్కొంది. అలాగే నిబంధనలకు విరుద్ధంగా షేర్ల ఓటింగ్ ప్రక్రియను ముందుగా నిర్వహించని మరో కారణంగా ఆర్‌బీఎల్‌కు 64 లక్షల రూపాయల మేర జరిమానా వేసింది. వీటితోపాటు మోసపూరిత లావాదేవీల వ్యవహారంలో బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)ల మార్గదర్శకాలను పాటించని కారణంగా బజాజ్ ఫైనాన్స్‌కు 8.50 లక్షల రూపాయల జరిమాని విధించింది.

# రాష్ట్రంలో కుటుంబపాలనకు చరమ గీతం పాడాలి

## కేంద్రమంత్రి సాధ్వీ నిరంజన్ జ్యోతి

**హైదరాబాద్ (అడ్డగుట్ట), అక్టోబరు 14, ప్రభాతవార్త:** ప్రజాస్వామ్య దేశంలో పాలన అనేది ఏ ఒక్కరికి, ఏ కుటుంబానికి సొంతం కాదని, అలాంటి వారికి తెలంగాణలోని కుటుంబపాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని కేంద్ర పౌరసరఫరాలు, గ్రామీణ అభివృద్ధి శాఖల మంత్రి సాధ్వీ నిరంజన్ జ్యోతి తెలిపారు. ఎన్నికల నగరానికి విచ్చేసిన కేంద్రమంత్రి నిరంజన్‌జ్యోతిని రాష్ట్ర విభాగం ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కమిటీ సభ్యుడు ఎస్. సత్యమూర్తి, ఆధ్వర్యంలో శనివారం సంగీత్ చౌరస్తాలోని వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రశ్నించే వాళ్ల గొంతు నొక్కుతూ నియంతపాలన సాగిస్తున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తున్నారన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన నిధులను వినియోగించుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. తెలంగాణలో 5 లక్షల ఇళ్లు కట్టిస్తామని చెప్పి సిఎం కేసిఆర్ ప్రజలను మోసం చేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి తీసుకురావాలని ప్రజలను నిర్ణయించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌సిఐ కమిటీ సభ్యులు ఎస్.ఎస్. మూర్తి, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్‌లకు ఎన్నికల్లో అన్ని పార్టీలు పెద్దపీట వేయాలి

## ముదిరాజ్ చైతన్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శివ ముదిరాజ్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), అక్టోబరు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మూదిరాజ్ కులానికి రానున్న ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు పెద్దపీట వేయాలని మూదిరాజ్ చైతన్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శివమూదిరాజ్ డిమాండ్‌చేశారు. ప్రతిపక్ష పార్టీలు మూదిరాజులను కేవలంఓటు బ్యాంక్ రాజకీయాలుగానే చూస్తున్నాయని విమర్శించారు. ఎన్నికల్లో మూదిరాజ్‌ల న్యాయమైన డిమాండ్‌లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చైతన్యవేదిక ఆధ్వర్యంలో శనివారం గన్‌పార్కు అమరవీరుల స్థూపం వద్ద మూదిరాజ్‌ల సమస్యలతో కూడిన మేనిఫెస్టో విడుదల చేశారు. అనంతరం శివామూదిరాజ్ మాట్లాడుతూ బీసీ-డీ నుంచి బీసీ-ఏలకు మార్చాలని, మూదిరాజ్‌లు అభివృద్ధి కోసం రూ.1000కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, అన్ని రాజకీయ పార్టీలు అధికారంలోకి రాగానే స్థానిక జిల్లా, రాష్ట్ర స్థాయిలలో నామినేటెడ్ పదవులు, కార్పొరేషన్ చైర్మన్‌ల నియామకంపై హామీ ఇవ్వాలని కోరారు. మూదిరాజ్ మహిళా సాధికారత కోసం పాటుపడాలని, మూదిరాజ్‌ల చరిత్ర సాంస్కృతిని అధ్యయం చేయడం కోసం ఒక ప్రత్యేక స్టడీ సెంటర్‌ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బడుగుజీవుల స్వేచ్ఛ, సమానత్వం కోసం పోరాటం చేసిన పండుగ సాయన్న మూదిరాజ్, నెల్లి లక్ష్మీనారాయణ మలి దశ ఉద్యమానికి ఊపిరిపోసిన పోలీస్ కిష్టన్న విగ్రహాలను ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయడంతో పాటు వీరి జయంతులు, వర్ధంతులను అధికారికంగా నిర్వహించాలని అన్నారు. కార్యక్రమంలో వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు కురుమూర్తి, బ్రహ్మేంద్ర, ప్రేమలత, నరసింహా మూదిరాజ్, సురేశ్, వెంకటేశ్‌తో చైతన్య వేదిక రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



గనపార్కు వద్ద జరిగిన సభలో ప్రసంగిస్తున్న ముదిరాజ్ చైతన్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శివ ముదిరాజ్

# పడిలేచిన కడలి తరంగం కాంగ్రెస్

కాంగ్రెస్ పార్టీ సంస్థాగతంగా బలంగా వున్నా దీపం కింద నీడలా గ్రామం నుంచి హైదరాబాద్ వరకు వర్గాలుగా చీలిపోయింది. కాంగ్రెస్ నేతలు ఎవరికి వారు తమ అనుచరులకు టికెట్లు ఇప్పించుకోవడానికి తహతహలాడుతున్నారు. రేవంత్‌రెడ్డి పార్టీలో తన ప్రాబల్యం పెంచుకోవడానికి ఖమ్మం జిల్లాలో తుమ్మలనాగేశ్వరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలను ప్రోత్సహిస్తున్నారు. ఇది సిఎల్‌పి నాయకుడు భట్టివిక్రమార్కకు మాజీకేంద్రమంత్రి రేణుకా చౌదరికి కంటగింపుగా మారింది. నల్లగొండఎంపి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సర్వేలన్నీ రేవంత్‌కు అనుకూలంగా వుంటాయని ధృవీకరించారు. కల్వకుర్తిలో ప్యారాచూట్ నేత ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డికి టికెట్టు ఇస్తారనే ప్రచారం జరగడంతో ఆయన అనుచరులు ప్రత్యామ్నాయఆలోచన చేయాలని నాయకుడిపై ఒత్తిడిపెంచుతున్నారు. కాంగ్రెస్‌పార్టీలోకి ఇతర పార్టీల నాయకులు రావడంతో వారికే టికెట్లు ప్రకటించడంతో పార్టీ శ్రేణులు తీవ్రఅసంతృప్తికి లోనవుతున్నారు. భువనగిరి పార్లమెంట్ సెగ్మెంట్‌లోని ఇబ్రహింపట్నం నియోజకవర్గంకు మల్రెడ్డి నిరంజన్‌రెడ్డికి టికెట్టు ఇప్పించేందుకు కొమటిరెడ్డి వెంకటరెడ్డి తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారు. కానీ టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మల్‌రెడ్డి రంగారెడ్డికోసం తీవ్రంగా పట్టుబడుతున్నారు. మరోవైపు ఇబ్రహింపట్నం నుంచి ఇద్దరు బిసినేతలు కూడా టికెట్టు ఆశిస్తున్నారు. మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థిగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి తనకు తానుగా బరిలోనిలిచేది నేనేనని ప్రకటించుకున్నారు. మునుగోడు టికెట్టుకూడా ఎవరికిఇచ్చినా అసంతృప్తి జ్వాలపెల్లుబికి వస్తుంది. గిరిజన సంఘాల జెఎసిఖానాపూర్ ఇల్లందుటికెట్టుకావాలని ధర్నాచేశారు. గోషామహల్ టికెట్టు స్థానికేతరులకు ఇవ్వకూడదని ఆ నియోజకవర్గకార్యకర్తలు ఇప్పటినుంచే నిరసనలు మొదలు పెట్టారు. నాగం జనార్ధన్‌రెడ్డి తన కొడుకుకు టికెట్టుకావాలని గాంధీభవన్‌లో అనుచరులతో నిరసనలు చేశారు. ఒకవైపు అధికారంకోసం కాంగ్రెస్ ప్రయత్నిస్తుంటే మరోవైపు పొన్నాల లక్ష్మయ్య లాంటివారు పార్టీనుండి రాజీనామా చేశారు.

భాగ్యనగర్ భాస్కర్ కుమార్

కాంగ్రెస్ సంస్థాగత ఎన్నికలు, రాహుల్ భారత్ జోడో యాత్ర, కర్ణాటక ఎన్నికల ఫలితాల తర్వాత దేశంలో కాంగ్రెస్ జవసత్వాలు పుంజుకొని పునరుజ్జీవింపబడింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ సమర్ధవంతంగా తన సామర్థ్యాన్ని నిరూపించుకొనే దిశగా ప్రతి అడుగు వేస్తున్నది. సార్వత్రిక ఎన్నికలకు సెమిఫైనల్‌గా భావించబడే ఐదు రాష్ట్రాల ఎన్నికలకు నవంబర్ మాసం వేదిక కానున్న తరుణంలో "హిందుత్వ" సెంటిమెంట్‌ను ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ ఇపుడు తన అమ్ములపొదినుంచి కులగణన, గ్యారెంటీల పేరుతో సంక్షేమపథకాల అస్త్రాలను ప్రయోగిస్తూ ప్రత్యర్థులను కూడా విస్మయం కలిగిస్తున్నది. ఛత్తీస్‌ఘడ్, మిజోరాం, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తెలంగాణ రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారం కోసం తీవ్రంగా పోటీపడుతున్నది. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో కాంగ్రెస్ అటు ఆంధ్రప్రదేశ్‌లో ఇటు తెలంగాణలో కనుమరుగైపోయింది. తెలంగాణలో టిఆర్ఎస్ అధినేత చంద్రశేఖర్‌రావు ఉద్యమ నాయకుడి నుంచి పాలకుడిగా పరిణితిచెంది అనతికాలంలోనే ప్రభుత్వంపై పట్టుసాధించాడు. తెలంగాణ రాష్ట్ర సమితి నినాదమైన నీళ్ళు. నిధులు, నియామకాలు ఆచరణ దిశగా అడుగులు వేశారు. మరోవైపు తెలంగాణ ఏర్పాటుతో మొదలైన విద్యుత్‌సంక్షోభం అధిగమించడం, రైతుబంధు, కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ వంటి సంక్షేమపథకాలతో లబ్ది కలిగించడంతో కాంగ్రెస్‌పార్టీ ఒక దశలో తెలంగాణ గడ్డమీద అడ్రస్ లేకుండా చేయబడింది. హుజురాబాద్, మునుగోడు ఎన్నికలలో డిపాజిట్లు గల్లంతై కాంగ్రెస్ ఎన్నడూ లేనంత అవమానభారం మోసింది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ నిరాశ నిస్పృహాలో కొట్టుమిట్టాడుతున్న సమయంలో రేవంత్‌రెడ్డిని టిపిసిసి అధ్యక్షుడిగా చేయడంతో కాంగ్రెస్‌లో పాత కొత్త అలజడి చెలరేగినా అనతికాలంలో సద్దుమణిగింది. బక్కచిక్కిన గ్రాండ్ ఓల్డ్ కాంగ్రెస్‌కు జవసత్వాలు అందించడానికి రేవంత్‌రెడ్డి విభిన్న కోణాల్లో జనంలో వుండటం కూడా ఒక కారణం. ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా, చంద్రబాబు నమ్మినబంటుగా, కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఆయన ప్రజలకు, ప్రత్యర్థులకు తన నిజస్వరూపం ఆవిష్కరించడంలో ఎక్కడ కూడా తగ్గడు. తెలంగాణలో బిజెపిని ఓవర్ టేక్ చేసి బిఆర్ఎస్ కారుకు సమాంతరంగా ఆయన బస్సుయాత్ర పరుగులు దీసే స్థాయికి పార్టీని చేర్చినాడనటంలో సందేహంలేదు. జిహెచ్ఎంసి ఎన్నికల తరువాత బిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బిజెపి మాత్రమే అని భావిస్తున్న తరుణంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ కాంగ్రెస్‌ను సంస్థాగతంగా బలోపేతం చేయడానికి తీవ్రంగా కృషిచేశారు. టిపిఎస్‌సి నియామకాల అక్రమాల నుంచి మొదలుకొని సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలోలోపాలు



ప్రజాక్షేత్రంలో ఎండగడుతూ బిఆర్ఎస్ నాయకులను ఉక్కిరిబిక్కిరి చేశారు. ట్విట్టర్, సామాజిక మాధ్యమాలను విరివిగా వాడినారు. పాదయాత్రలు ధర్నాలు నిరసనలు, బహిరంగ లేఖలు రాస్తూ తెలంగాణ రాష్ట్రపాలకుల పైచేయిసాధించారు. తెలంగాణ బిజెపి అంతర్గత కలహాలు, కర్ణాటక ఎన్నికల ఫలితాలుకూడా రేవంత్‌రెడ్డి కృషికి తోడైనది. బిజెపి, బిఆర్ఎస్ పార్టీవైపు ఊగిసలాడుతూ బ్లాక్‌మెయిల్ చేసే సీనియర్ కాంగ్రెస్ నాయకులు కూడా ఇప్పుడు సద్దుమణిగారు. గత రెండేళ్లలో కాంగ్రెస్ ప్రాధాన్యత చాలా పెంచారు. కాంగ్రెస్ అంటేనే రెడ్ల వేదిక అనే అపవాదు కూడా ఆయన కారణంగా తగ్గింది. చంద్రబాబు శిష్యుడు అనే కారణంగా కమ్మ కులస్థులు కూడా కాంగ్రెస్‌కు అనుకూలంగా వ్యవహరించే స్థాయికి పార్టీని చేర్చారు. బిఆర్ఎస్ నాయకుడు, మాజీమంత్రి తుమ్మలనాగేశ్వరావును కాంగ్రెస్ పార్టీలోకి తీసుకొనిరావడం, ఇటీవల ఆంధ్ర ప్రదేశ్‌లో అరెస్టు అయిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అనుచరులు హైదరాబాద్‌లో నిరసనతెలపడానికి మద్దతు పలకడం కమ్మసామాజిక వర్గం ఓటర్లను ఆకర్షించేలా వ్యవహరించారు. దీనికితోడుగా గద్దర్ వంటి ప్రజాసంఘాల నాయకులను ఎస్సీ నాయకుడు అద్దంకి దయాకర్, గిరిజన నాయకులు బెల్లయ్యనాయక్ ఎమ్మెల్యే సీతక్క వంటి వారిని ప్రోత్సహిస్తూ సామాజిక సమతుల్యలతకు రేవంత్ పెద్ద పీట వేస్తుండటంతో పొత్తుల కోసం గాంధీభవన్‌కు ఇతర పార్టీ నాయకులు వచ్చేస్తున్నారు. సీతక్క తెలంగాణకు కాబోయే ముఖ్యమంత్రి కావొచ్చని రేవంత్ చేసినవ్యాఖ్య కూడా ప్రజలను ఆలోచింపజేసింది. మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి హయాంలోనే కమ్యూనిస్టులు గాంధీభవన్‌కు వచ్చి చర్చలు జరిపారంటే మళ్ళీ నేను టిపిసిసి అధ్యక్షుడిగా వున్నపుడే చర్చలకు గాంధీ భవన్‌కు వారు వచ్చారని ఇటీవల ఆయన వ్యాఖ్యానించారు. రెండేళ్ళుగా రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సభలను అధికారంలో వున్న బిఆర్ఎస్ కూడా నిర్వహించలేదు. జాతీయనేతలు ఎంతో మంది తెలంగాణకు వచ్చారు. చివరకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం కూడా హైదరాబాద్ వేదికగా జరిపి తెలంగాణలో కాంగ్రెస్ ప్రాభవం చాటి చెప్పారు. సెప్టెంబర్ 17న తెలంగాణలో విజయభేరి బహిరంగసభ సిడబ్ల్యుసి సమావేశాలు విజయవంతం కావడం కాంగ్రెస్ ఇపుడు బిఆర్ఎస్‌ను దాని మిత్రపక్షమైన ఎంఐఎంను కంటిమీద కునుకులేకుండా చేస్తున్నది. కాంగ్రెస్ పార్టీ ఈనెల 16 లేదా 18 నుంచి బస్సుయాత్ర ప్రారంభించే అవకాశం వుంది. టికెట్ల కేటాయింపులతో జరుగబోయే గొడవల మధ్య యాత్ర నిర్వహించకూడదని నిర్ణయించారు. టికెట్లు రాని నేతల అసమ్మతి కార్యకలాపాలు సద్దుమణిగాక యాత్ర చేయాలని నిర్ణయించారు. ఎన్నికలు పూర్తి అయ్యేవరకు బస్సుయాత్ర కొనసాగుతూనే వుంటుంది. ఆ సమయంలో అగ్రనేత ప్రచారం కూడా బస్సుయాత్ర దారిలో కలిసి వస్తుంది. బస్సుయాత్ర సమయంలో సోనియా రాహూల్ ప్రియాంక, ఖర్గే వంటి అగ్ర నేతలు హాజరయ్యేలా షెడ్యూల్ రూపొందించాలని నిర్ణయించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ నేతలు ఐక్యంగా వున్నారనే భావన ప్రజల్లో బలంగా నాటడానికి ఈ బస్సుయాత్ర ఉపయోగపడాలని కాంగ్రెస్ అధిష్టానం యోచిస్తున్నది. ప్రచారానికి బస్సుయాత్ర ఒక ఊపు తెస్తుందని అంతా భావిస్తున్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జానారెడ్డి భుజంపై బుజ్జగింపుల బాధ్యతపెట్టారు. జానారెడ్డి బుధవారం నుంచి తన బాధ్యతను నిర్వహిస్తున్నారు. ఎవరైతే అవకాశాలు కోల్పోయినారో వారిని వ్యక్తిగతంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యవహారాల ఇంచార్జీ మాణిక్‌రావుఠాక్రే, దీపాదాస్ మున్షి, మీనాక్షి నటరాజన్‌లు కాంగ్రెస్ అధికారంలోకివస్తే భవిష్యత్‌లో జరగబోయే మంచి వివరిస్తున్నారు. నియోజక వర్గాల వారీగా అసంతృప్తులను గుర్తించి అధికారంలోకి రాగానే వారికి ప్రత్యామ్నాయ కీలకపదవులపై స్పష్టమైన హామిఇవ్వడం జరిగింది. గెలుపు గుర్రాలకు మాత్రమే టికెట్లు ఇస్తామని ఇటీవల ఢిల్లీకివెళ్ళిన బిసిలతో ఏఐసిసి ప్రధానకార్యదర్శి కెసి వేణుగోపాల్ అన్నారు. గెలుపుమాత్రమే గీటురాయి అని ఉదయ్‌పూర్ డిక్లరేషన్‌ప్రకారం కేవలం సిట్టింగ్ బిసిలకు మాత్రమే టికెట్టు ఇస్తామని చెప్పారు. మరోవైపు కమ్మసామాజిక వర్గంకు కనీసం 10 సీట్లుఇవ్వాలని రేణుకచౌదరి నాయకత్వంలో కమ్మ జెఎసి డిమాండ్‌చేస్తున్నది. ముస్లింలు పాతబస్తీకి మాత్రమే పరిమితం చేయకూడదని తెలంగాణలో ఆరుసీట్లు కావాలని అంటున్నారు. ఎస్సీలు రెండు అన్‌రిజర్వుడ్ సీట్లు కోరుతున్నారు. ఎస్టీలు ఆరు అన్‌రిజర్వుడు సీట్లు కోరుతున్నారు. బిజెపిని కర్ణాటకలో అధికారానికి దూరంచేసిన అవినీతి తెలంగాణలో బిఆర్ఎస్‌ను ఇబ్బంది పెట్టకపోవచ్చు. ఆర్ఎస్ఎస్‌కు చెందిన బిజెపికార్యకర్త సంతోష్ కె పాటిల్ అనే కాంట్రాక్టర్ 2022ఏప్రిల్ 12న ఆత్మహత్య చేసుకొని చనిపోయాడు. ఆయన ఆత్మహత్య చేసుకొనే కొన్నిరోజుల ముందు ప్రధానికి లేఖ రాశారు. ఆ లేఖలో కర్ణాటక పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఈశ్వరప్పతోపాటు ఆ ప్రభుత్వంలో జరిగే అవినీతి వివరించారు. కర్ణాటక అవినీతికి ప్రత్యక్షంగా ఉదాహారణలు ఉండటంతో అక్కడి సమాజం స్పందించింది. ఇక్కడ లిక్కర్ స్కాంలోకవిత పేరువున్నా అదిప్రత్యక్ష అనుభవపూర్వకం ప్రజలకు కాదు. అది వేరేరాష్ట్రానికి సంబంధించిన అంశం కావడంతో దానిప్రభావం అంతగా వుండదు. ఇకపోతే ఓటుకు నోటుకేసులో టివిలలో రేవంత్‌రెడ్డి ప్రజలకు ప్రత్యక్షంగా కనపడినారు. అవినీతి తెలంగాణలో కాంగ్రెస్‌కు ఉపయోగపడే ఆయుధం కాదు. ఇక ఆరు గ్యారెంటీలు కూడా తెలంగాణ ప్రభుత్వం అమలుచేసే సంక్షేమ పథకాలకు భిన్నంగాలేవు ప్రజలకు కొత్త కూడా కాదు. ●

# కమిలిన 'కమలం'!

జమ్ము-కాశ్మీర్

ఉత్తరంవైపు చివర నుంచి వినిపించిన ఓ సందేశం ఇప్పుడు కేంద్రంలోని అధికారపార్టీకి నిద్రపట్టకుండా చేస్తోంది. అది లడఖ్‌లో జరిగిన ఎన్నికలు. 'లడఖ్ అటానమస్ హిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్-కార్గిల్'కు జరిగిన ఎన్నికలను దేశంలోని మిగిలిన రాష్ట్రాలు అంతగా పట్టించుకొనకపోవచ్చు గానీ, ఆ ఎన్నికలలో వచ్చిన ఫలితాలు మాత్రం అధికార, ప్రతిపక్షాలపై గట్టి ప్రభావాన్ని చూపుతాయనే అనిపిస్తుంది. ఈ ఎన్నికలకు రాజకీయంగా ప్రాధాన్యం రావడానికి కారణం జమ్ము-కాశ్మీర్‌కుగల ప్రత్యేక ప్రతిపత్తిని రద్దు చేసి ఆ రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విడదీసిన తరువాత జరిగిన మొదటి ఎన్నికలు కావడమే. 2019లో కేంద్రం జమ్ము-కాశ్మీర్‌ను రెండుకేంద్ర పాలిత ప్రాంతాలుగా మార్చింది. ఆర్టికల్ 370ని రద్దు చేసి, రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా మార్చినాలుగేళ్లయినా జమ్ము-కాశ్మీర్‌లో ఇంతవరకు ఎన్నికలు నిర్వహించలేదు. ఆ ప్రాంత ప్రజలకు ఈ అసంతృప్తి ఎక్కువగానే ఉంది. లడఖ్ కేంద్రపాలిత ప్రాంతం గనుక అక్కడి రాజకీయ పరిస్థితులు మిగిలిన రాష్ట్రాల కంటె భిన్నంగానే ఉంటాయి. లడఖ్ కౌన్సిల్‌కు తొలుత ఎన్నికలు జరిపిస్తే అక్కడిఫలితాల ప్రభావం తమకు అనుకూలంగా మిగిలిన చోట్ల కనిపించవచ్చని బిజెపి భావించి ఉండవచ్చు. మొత్తానికి ఎన్నికలు జరిపించింది. చాలాసార్లు వాయిదాపడుతూ వచ్చిన ఎన్నికలు గత వారమే పూర్తయ్యాయి కానీ ఫలితాలు మాత్రంబిజెపికి వ్యతిరేకంగా వచ్చాయి. కౌన్సిల్‌లోని మొత్తం 30 సీట్లలో నాలుగు నామినేటెడ్ కాగా, 26చోట్ల ఎన్నికలు జరిగాయి. అయితే వాటిలో 19 సీట్ల దాకా 'ఇండియా కూటమి' దక్కించుకోవడంతో బిజెపికి మింగుడుపడని పరిస్థితి ఏర్పడింది. ప్రజాభిప్రాయం మేరకే ఆర్టికల్ 370ని రద్దుచేశామని చెబుతున్న బిజెపికి లడఖ్ ఫలితాలు ఆశనిపాతంలా తగిలాయి. ఎన్నికల ముందు బిజెపి ఉధృతంగానే ప్రచారంచేసింది. పార్టీ అగ్రనేతలందరు దాదాపు నెలరోజులపాటు తమ దృష్టిఅంతా లడఖ్‌పైనే కేంద్రీకరించారు. కానీ చివరికి నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సి) దాని మిత్రపక్షమైన కాంగ్రెస్ మెజారిటీ

ఎ.వి.వి ప్రసాద్

స్థానాలు దక్కించుకొన్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో జమ్ము-కాశ్మీర్‌కు ఇప్పట్లోఎన్నికలు నిర్వహించడానికి బిజెపి ముందుకువస్తుందా అన్నది సందేహమే. నాలుగేళ్ల క్రితం ఆర్టికల్ 370ని రద్దుచేసినప్పుడే భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. బిజెపి తనకు అనుకూల ఫలితాలకోసమే ఆచర్య తీసుకొన్నదని అంతా వ్యాఖ్యానించారు. కానీలడఖ్ ఫలితాలను చూస్తే జమ్ము- కాశ్మీర్‌కు ఎటువంటి ఫలితాలు వస్తాయో తేలికగానే అర్థమవుతుంది. లడఖ్ నుంచి బిజెపికి ఒక ఎంపిఉన్నా, సానుకూల ఫలితాలు రాకపోవడమే ఆలోచించవలసిన అంశం. లడఖ్‌ను తామే కేంద్రపాలిత ప్రాంతం చేశామనీ, గత నాలుగేళ్లలోనే అక్కడ అభివృద్ధి జరిగిందనీ ఎన్నికలప్రచారంలో బిజెపినేతలు చెబుతూవచ్చారు. కానీ ఆర్టికల్ 370రద్దుతో స్థానికప్రజలు వనరులు, ఉద్యోగాలపై తమకుగల హక్కును కోల్పోయారని నేషనల్ ఫ్రంట్ నేతలు ప్రచారం చేశారు. దానితో అభివృద్ధి జరిగిందనే ప్రచారం కంటె హక్కులు కోల్పోయారనే ప్రచారమే ప్రజలపై ఎక్కువప్రభావం చూపినట్లుగా కనిపించింది. నేషనల్ కాన్ఫరెన్స్ 11సీట్లతో అధిక స్థానాలు వచ్చిన ఏకపార్టీగా అవతరించగా ఎనిమిది సీట్లతో కాంగ్రెస్ రెండో స్థానంలో నిలిచింది. ఇండిపెం డెంట్లకు నాలుగురాగా, బిజెపికి రెండు సీట్లుమాత్రమే లభించాయి. ఈ ఫలితాలు ఇచ్చిన సందేశం దేశమంతా వినిపించిందనీ, ప్రజాస్వామ్య విరుద్ధంగా, రాజ్యాంగ విరుద్ధంగా రాష్ట్రాన్ని విభజించిన బిజెపికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారనీ నేషనల్ కాన్ఫరెన్స్ ఉపాధ్యక్షుడైన ఒమర్‌అబ్దుల్లా చేసిన వ్యాఖ్య గమ నార్హం. ఇండియా కూటమిలోని నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ పార్టీలు జమ్ము-కాశ్మీర్ ఎన్నికల్లో కూడా ఇవే ఫలితాలను పొందుతాయనే ఆశాభావం ఆయనవ్యక్తం చేశారు. ఇప్పుడు ఫలితాలు ఒక ఎత్తయితే, అధికారం పంచుకోవడం మరోఎత్తు. ఏ పార్టీకి పూర్తి మెజారిటీ రాకపోవడంవల్ల కూటమిలోని రెండు పార్టీల మధ్య అధికారపంపకం జరగవలసిఉంది. కర్ణాటక ఎన్నికల తర్వాత కాంగ్రెస్ బలం పెరగడంతో లడఖ్‌లోకూడా అధికారశాతాన్ని కాంగ్రెస్ భారీగానే ఆశిస్తున్నట్లు కని పిస్తోంది. గత గురువారం (12, అక్టోబరు)ఈ రెండు పార్టీలమధ్య జరిగినచర్చల్లో అధికారపంపకంజరిగినట్లే కనిపించినా, కాంగ్రెస్‌నేతల్లో కొంత అసంతృప్తి కనిపించింది. ఎగ్జిక్యూటివ్ కౌన్సిలర్ పోస్టులు ఎనిమిది, చైర్మన్ సీటు ఒకటి ఉండడంతో వాటిపంపకంలోకాంగ్రెస్, ఎన్‌సి నేతలమధ్య తొలుత భిన్నాభిప్రాయాలు విని పించాయి. 11సీట్లు రావడం వల్ల కౌన్సిలర్ పోస్టులు ఐదు తమకు చెందాలని నేషనల్ కాన్ఫరెన్స్ నేతలు భావించారు. కానీ కూటమిలోని రెండు భాగస్వామ్య పక్షాలు చెరిసగం సీట్లు పొందాలని కాంగ్రెస్ నేతలు వాదించారు. అలాగే చైర్మన్ పదవిని రెండు పార్టీలు రెండున్నరేళ్ల చొప్పున తీసుకోవాలనే ప్రతిపాదనవచ్చింది. దానికి రెండు పార్టీలు తేలికగానే ఆమోదించాయి గాని, కౌన్సిలర్ పోస్టుల విషయంలోనే ఏకాభిప్రాయాని కి రావలసి ఉంది. చైర్మన్ పదవి కేబినెట్ మంత్రిహోదాతో సమానం. కౌన్సిలర్ పదవి డిప్యూటీ మంత్రి హోదాతో సమానం. అందుకే రెండు పార్టీలు పోస్టుల విషయంలో పోటీపడుతున్నాయి. చైర్మన్ పదవితొలుత తమకే ఇవ్వాలని కూడా కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. ఇది కూడా ఇంకా తేలవలసి ఉంది. ఎన్నికలు జరగడానికి ముందు కౌన్సిల్ చైర్మన్‌గా నేషనల్ కాన్ఫరెన్స్ ఉండడంతో, ఇప్పుడు తొలుత తమకే ఆ అవకాశంఇవ్వాలని కూడా కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేస్తున్నా రు. లడఖ్ కౌన్సిల్‌ను తమవశం చేసుకోవాలని భావించిన బిజెపికి గట్టిఎదురు దెబ్బతగిలింది గనుకజమ్ము- కాశ్మీర్ ఎన్నికలలోగా పార్టీని పటిష్టం చేసుకొనే చర్యలపై ఆ పార్టీ నేతలు దృష్టి కేంద్రీకరించవలసి ఉంది. ●



ఒమర్ అబ్దుల్లా

# ఆరని మంటలు..

పాలస్తీనా

మధ్యప్రాచ్యంలో మంటలు ఉవ్వెత్తున ఎగసిపడుతున్నాయి. వారం రోజులు గడిచినా, పరిస్థితి దారికి వచ్చే సూచనలే కనిపించడం లేదు. పైపెచ్చు మరింతగా విస్తరించే అవకాశాలు కూడా కనిపిస్తున్నాయి. పాలస్తీనా గాజా ప్రాంతంలోని హమాస్ ఉగ్రవాదులు వారం రోజుల క్రితం (7, అక్టోబరు) హఠాత్తుగా పెద్దఎత్తున దాడులు జరపడంతో ఇజ్రాయెల్ మాత్రమేకాదు, ప్రపంచమంతా ఉలిక్కిపడింది. అది మామూలు దాడికాదు. కొన్నివేల రాకెట్లను ఒకేసారి ప్రయోగించి ఇజ్రాయెల్‌లో భయోత్పాతం సృష్టించిన హమాస్, తర్వాత నేలపై నుంచి కూడా భారీదాడులు జరపడంతో ఇజ్రాయెల్ కూడా ఎదురుదాడికి దిగింది. ఉభయపక్షాలు పూనకం వచ్చినట్లుగా చెలరేగిపోయాయి. ఇటు వీరు, అటు వారు ప్రయోగించిన రాకెట్లు, బాంబులతో సరిహద్దు ప్రాంతాలేగాక, జనావాసాలు కూడా భస్మీపటలయ్యాయి. గాజాలో గాని, ఇజ్రాయెల్‌లోని కొన్ని పట్టణాలలో గాని ఇప్పుడు ఎక్కడ చూసినా కనిపించేవి శవాలగుట్టలు, కూలిపోయిన భవనాలే. మధ్యప్రాచ్యంలో పాలస్తీనాయే చాలా చిన్న ప్రాంతం అనుకుంటే, దానిలో గాజాస్ట్రిప్ మరింత చిన్న ప్రదేశం. కేవలం 365చ.కిమీగల ఈ ప్రాంతం ఇప్పుడు ప్రపంచాన్ని నివ్వెరపరుస్తున్నదంటే-హమాస్ వల్లనే. ఇజ్రాయెల్- పాలస్తీనా మధ్యవైరం నిజానికి ఈనాటిది కాకపోయినా, హమాస్ ఉగ్రవాదుల బెడద మాత్రం కొన్ని సంవత్సరాల క్రితం తలెత్తినదే. దాదాపు నూరు సంవత్సరాలుగా ఇజ్రాయెల్ ఇటువంటి దాడులను ఎదుర్కొంటూనే ఉంది. తొలుత అరబ్-ఇజ్రేలీ ఘర్షణలు, తర్వాత ఇజ్రాయెల్-పాలస్తీనా సంఘర్షణలు, ఇప్పుడు హమాస్-ఇజ్రాయెల్ తగాదా సంక్షోభాన్ని సృష్టిస్తూనే ఉన్నాయి. ఐక్యరాజ్య సమితి భద్రతామండలి, జనరల్ అసెంబ్లీ గతంలో పలు తీర్మానాలు చేసి పాలస్తీనా ఇజ్రాయెల్ సంక్షోభాన్ని నివారించడానికి చాలా ప్రయత్నాలే చేశాయి. కానీ ఇజ్రాయెల్, 'విస్తరణ కాంక్ష' వల్ల ఆ శాంతి యత్నాలకు గండిపడుతూనే ఉంది. నోబెల్ శాంతి విజేత అయిన యాసర్ అరాఫత్ గతంలో పాలస్తీనా

గన్ని మోహన్

ఇజ్రాయెల్ సయోధ్యకు చేసిన వివిధ యత్నాలు కూడా సఫలం కాకపోవడంతో రెండు ప్రాంతాలమధ్య రావణకాష్ఠం రగులుతూనే ఉంది. ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహు పాలస్తీనా సమస్య పరిష్కారానికి కొంత కృషి చేసినా, చిచ్చును మరింత రెచ్చగొట్టడానికే ఆయన ప్రాధాన్యమిచ్చారని కూడా పలువురు విమర్శిస్తుంటారు. రెండు విభిన్న కోణాలలో రెండు అంశాలూ నిజమేననిపిస్తాయి. ఈస్ట్ జెరూసలెం, వెస్ట్‌బ్యాంక్ తదితర ప్రాంతాలలో ఇజ్రాయెల్ ఆక్రమణలను అన్ని దేశాలు ఖండిస్తూనే ఉన్నా, అమెరికా వత్తాసుతో అవి కొనసాగుతూనే ఉన్నాయి. హమాస్ ఆగ్రహానికి అదే ప్రధాన కారణం. పాలస్తీనా భూభాగాల నుంచి ఇజ్రాయెల్ సేనలు వెనక్కి వెళ్లాలనీ, ఇజ్రాయెల్ తాను ఆక్రమించిన ప్రాంతాలను తిరిగి పాలస్తీనాకు అప్పగించి స్వతంత్ర పాలస్తీనా ఆవిర్భావానికి తోడ్పడాలనీ భద్రతామండలి 1967లోనే ఏకగ్రీవగా ఒక తీర్మానాన్ని ఆమోదించింది. అమెరికా, రష్యా ఆ తీర్మానాన్ని పూర్తిగా సమర్థించాయి కూడా. కానీ దాదాపు ఆరుదశాబ్దాలు కావస్తున్నా ఆ తీర్మానాన్ని ఇజ్రాయెల్ ఇప్పటిదాకా అమలు చేయనే లేదు. అమెరికా ఇజ్రాయెల్ చర్యలన్నింటికి మొదటగా మద్దతు కూడా అదే జరుగుతోంది. హమాస్ దాడి జరపగానే అమెరికా తన మద్దతు ఇజ్రాయెల్‌కు ప్రకటించి యుద్ధనౌకలను తరలించిందిగాని, పాలస్తీనా విముక్తి విషయంలో ఒక్కమాట కూడా మాట్లాడలేకపోతోంది. రెండుసార్లు జరిగిన ఓస్లో ఒప్పందాలు కూడా నీరుగారిపోయాయి. పాలస్తీనా ప్రాంతాలను మూడు భాగాలుగా విడగొట్టిన ఇజ్రాయెల్ వాటిని తిరిగి కలపడంతో శ్రద్ధచూపకపోవడం వల్లనే ఇప్పుడు ఇంతటి దారుణమైన పరిస్థితి ఏర్పడిందనిపిస్తుంది. ఓస్లో ఒప్పందం ప్రకారం, 2007లో జరిగిన ఎన్నికల్లో గాజాప్రాంతంలో హమాస్ గెలిచింది. అప్పటి నుంచి గాజా-ఇజ్రాయెల్ మధ్య సంబంధాలు మరింతగా క్షీణించాయి. యుఎన్ తీర్మానాలు యధావిధిగా అమలు జరిగి ఉంటే గాజా ప్రాంతం హమాస్ ఏలుబడి కిందకు వచ్చేది కాదు, ఇవాళ ఇంతటి సంక్షోభం ఏర్పడి ఉండేదీ కాదు. ఈ సంక్షోభం ముదిరి ఇజ్రాయెల్ అనుకూల, వ్యతిరేక దేశాలన్నీ రంగంలోకి దిగితే ఇది మహాసమరంగా మారే ప్రమా దం కూడా ఉంది. పాలస్తీనాకు మద్దతు ఇస్తున్న సిరియా, లెబనాన్‌పై కూడా ఇజ్రాయెల్ బాంబుల వర్షం కురిపిస్తుండడంతో ఈ ఘర్షణకు ఇప్పట్లో తెరపడుతుందా! అనే సందేహం కలుగుతోంది. తమకు బందీలుగా దొరికిన ఇజ్రాలీలను హమాస్, పాలస్తీనీయులను ఇజ్రాయెల్ చంపివేస్తుండడంతో రెండువైపులా మారణకాండ ప్రపంచదేశాలను వణికిస్తోంది. ఆక్రమిత వెస్ట్ బ్యాంక్, తూర్పుజెరూసలెంలో ఇజ్రాయెల్ ఆక్రమణలను ఉపసంహరించుకోవాలన్నదే హమాస్ ప్రధాన డిమాండ్. హమాస్ దాడులను తిప్పికొట్టడానికి ఇజ్రాయెల్ జరుపుతున్న భీకరదాడుల వల్ల గాజా ప్రాంతంలోని వేలాది సాధారణ పౌరులు కూడా మరణిస్తున్నారు. చిన్నపిల్లలు, మహిళల హాహాకారాలతో గాజాలో వినిపిస్తున్న రోదనలు ప్రపంచమంతా ప్రతిధ్వనిస్తున్నాయి. అలాగే హమాస్ దాడుల వల్ల ఇజ్రాయెల్ కూడా తీవ్రంగా నష్టపోతోంది. ఈ దాడులు ఇలా కొనసాగడం రెండు ప్రాంతాలకూ మంచిది కాదు. సమితి భద్రతామండలి వెంటనే జోక్యం చేసుకొని గాజా హమాస్, ఇజ్రాయెల్ మధ్య సంధి కుదర్చవలసిన అవసరం ఎంతైనా ఉంది. లేకుంటే ఇరుపక్షాలకు మద్దతు నిచ్చే దేశాలు పెరిగిపోయి యుద్ధం తీవ్రరూపం దాల్చే ప్రమాదం ఉంది. ప్రజల ప్రాణాలు రక్షించవలసిన బాధ్యత ప్రభుత్వాల తొలికర్తవ్యం గనుక సమితి ఈ దిశలో తక్షణ చర్యలు తీసుకోవాలి. ●



బాంబు దాడులు

# కౌలుదారీ చట్టాల్లో సవరణలు అవసరం!

భూమికి పేదరికానికి ఉన్న సంబంధంపైన, భూమి కేంద్రీకరణ, సమగ్ర భూసంస్కరణల ఎడల భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అర్ధ భూస్వామ్య విధానం, భూకేంద్రీకరణ దేశంలో కొనసాగుతున్నదని, దాన్ని బద్దలు కొట్టి పేదలకు భూములు పంపిణీ చేయాలని వ్యక్తులు కోరుతున్నారు. భారతదేశంలో సుదీర్ఘకాలం ఫ్యూడలిజం కొనసాగింది. వలసపాలనలో కూడా అనేక ప్రాంతాల్లో రాజరిక వ్యవస్థ పాలన సాగింది. ఈ వ్యవస్థలో జమీందార్ల, జాగీర్దార్ల అధీనంలో వేలాది ఎకరాల భూములున్నాయి. అధికార మార్పిడి తర్వాత కూడా సంస్థానాలు కొంతకాలం కొనసాగాయి. భూస్వామ్యవ్యవస్థ రద్దుకు అధికారం చేపట్టిన భారత పాలకులు మౌలికమైన విధానాలు అమలు జరపలేదు. బ్రిటిష్ వలసపాలన కాలంలోనే ఫ్యూడల్ వ్యవస్థకు వ్యతిరేకంగా భూ పోరాటాలు అనేక ప్రాంతాల్లో ప్రారంభమైనాయి. కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన సాగిన తెలంగాణ పోరాటం సాయుధ ప్రతిఘటనా పోరాట స్థాయికి చేరింది. పది లక్షల ఎకరాలను ప్రజలకు పంపిణీ చేయడం జరిగింది. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఫ్యూడల్ వ్యవస్థ పునాదులనే కదిలించి వేసింది. రైతాంగ పోరాటాలు ముఖ్యంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూసంస్కరణల ఎజెండాను ముందుకు తెచ్చింది. దేశంలో భూ సంస్కరణలను తీసుకురావాల్సిన అవసరాన్ని భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 39 తెలియచేస్తున్నది. రాష్ట్ర శాసనసభలకు మాత్రమే భూసంస్కరణల చట్టాలు రూపొందించి అమలు జరిపే అధికారం ఉంటుందని కూడా చెప్పింది. రైతాంగ పోరాటాల ఫలితంగా 1961-62 నాటికి అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు భూ సీలింగ్ చట్టాలు ఆమోదించాయి. సీలింగ్ పరిమితిలో రాష్ట్రానికి, రాష్ట్రానికి మధ్య తేడాలు ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్రాల్లో ఒకే విధంగా సీలింగ్ తీసుకురావడానికి 1972లో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో కొత్త సీలింగ్ విధానాన్ని రూపొందించారు. భూమి రకం, దాని ఉత్పాదక, ఇతర కారణాలపై ఆధారపడి ప్రాంతాన్ని బట్టి భూసీలింగ్ పరిమితులకు జాతీయ మార్గదర్శకాలు జారీ చేయబడ్డాయి. మొదటిరకం భూమి 10-18 ఎకరాలు, రెండవ రకం భూమి 18-27 ఎకరాలు, కొండ, ఎడారి ప్రాంతాల్లో 27-54 ఎకరాలు సీలింగ్‌గా ప్రకటించారు. దేశంలో 1961-62 మధ్యలో మిగులు భూమి 23 లక్షలుగా ప్రకటించారు. జాతీయస్థాయిలో ఒకే సీలింగ్ విధానంరూపొందించిన తర్వాత 67 లక్షల ఎకరాలుగా మిగులు భూమిని ప్రకటించారు. దేశం మొత్తంమీద మిగులు భూమి రమారమి 5కోట్ల 20 లక్షల ఎకరాలు ఉంటుందని అంచనా వేసింది. పాలకులు ప్రకటించిన 67లక్షల ఎకరాల్లో 20 లక్షల 33 వేల ఎకరాలను స్వాధీనం చేసుకుని 10 లక్షల 90 వేల ఎకరాలను 50లక్షల కుటుంబాలకు పంపిణీ చేసినట్లు జాతీయ భూసంస్కరణల కౌన్సిల్ 2008లో జనవరిలో పేర్కొన్నది. దీన్ని గమనిస్తే పకటించిన మిగులు భూమిలో 11లక్షల ఎకరాలలోపు మాత్రమే పేదలకు పంపిణీ చేయబడింది. దేశంలో 15 కోట్ల 50 లక్షల సాగు భూములు ఉంటే 67 లక్షలు మాత్రమే మిగులు భూమి ప్రకటించడం, అందులోను 11 లక్షల ఎకరాలు మాత్రమే పంపిణీ జరిగిందంటే భూసంస్కరణలు ఎంత భూటకంగా మారాయో అర్థమవుతుంది. అందుకు కారణం శాసనసభల్లో భూస్వామ్య వర్గ ప్రతినిధులు ఎక్కువగా ఉండటం, ప్రభుత్వాలు కూడా భూస్వామ్యవర్గ ప్రయోజనాలు కాపాడేవి కావటమే. పంపిణీ అయినదాంట్లో కూడాసేద్యానికి నిరుపయోగమైన భూములే ఎక్కువగాఉన్నాయి. జమ్మూకాశ్మీర్‌లో పూర్తిగా భూసంస్కరణలు అమలు జరగగా, పశ్చిమబెంగాల్, కేరళలో కొంత మేర భూ పంపిణీ జరిగింది. భూ సంస్కరణల చట్టాలేవి

బొల్లిముంత సాంబశివరావు

భూస్వామ్య వ్యవస్థలో మౌళికమైన మార్పులు తీసుకురాలేకపోయాయి. ఫలితంగా భూ కేంద్రీకరణ కొనసాగుతూనే ఉన్నది. 2020 జాతీయ శాంపిల్స్ సర్వే ప్రకారం 84శాతం ఉన్న సన్నకారు రైతులు హెక్టారు కంటే తక్కువ భూమి కలిగి ఉన్నారు. వీరి చేతుల్లో ఉన్న మొత్తం భూమి 47.3 శాతం



ఉంది. 13.8 శాతం ఉన్న ధనిక రైతాంగం పంటభూమిలో 47 శాతంపైగా కలిగి ఉన్నారు. రాష్ట్రాల వారీగాను తేడాలు ఉన్నాయి. పంజాబ్, బీహార్ రాష్ట్రాల్లో 10 శాతంగా ఉన్న భూస్వాముల వద్ద 80 శాతం భూమి ఉంది. తెలంగాణ, రాజస్థాన్, కర్ణాటక రాష్ట్రాల్లో 55 శాతం భూమి పది శాతం ఉన్న భూకామందుల వద్ద ఉంది. దేశంలో కేవలం 4.9 శాతం ఉన్న ధనిక రైతాంగం 32 శాతం భూమిని నియంత్రిస్తున్నారు. భారతదేశంలో ఒక పెద్ద భూకామందు ఒక సన్నకారు రైతు కంటే 45 రెట్లు భూమి కలిగి ఉన్నాడు. సెజ్లపేరుతో ప్రభుత్వం కొత్తగా భూ ఎస్టేట్ దారులను సృష్టించి రైతుల భూములను వీరికి కట్టబెడుతున్నది. ఫలితంగా భూపంపిణీ తిరోగమనంలో సాగుతున్నది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ భూసంస్కరణల చట్టం అమలు 1973లో అమల్లోకి వచ్చింది. చట్ట ప్రకారం మొదట 18 లక్షల ఎకరాలు మిగులు భూమిగా ప్రకటించింది ప్రభుత్వం. దాన్ని సవరించి 7.9 లక్షల ఎకరాలకు కుదించారు. అందులో కూడా 6.47 లక్షల ఎకరాలను స్వాధీనం చేసుకుని, 5.82 లక్షల ఎకరాలను లక్షా 79వేల మందికి పంపిణీ చేసినట్లు పాలకులు ప్రకటించారు. సిలింగ్ కింద స్వాధీనం చేసుకున్న భూస్వాముల భూములు వేళ్ల మీద లెక్కించవచ్చు. చట్టంలోని లొసుగులను ఉపయోగించుకుని తమ భూములను భూస్వాములను కాపాడుకున్నారు. కొన్ని పార్టీలు, కొందరు వ్యక్తులు చెబుతున్నట్లుగా భూ కేంద్రీకరణ తగ్గలేదని, అది కొనసాగుతూనే ఉందని, అర్థ భూస్వామ్య విధానం గ్రామీణ జీవితాన్ని శాసిస్తున్నదని ప్రభుత్వ సంస్థలే వెల్లడిస్తున్నాయి. దేశంలో పేదరికానికి భూమి లేకపోవడం కారణంగా ఉందని అనేక సూచికలు తెలియచేస్తున్నాయి. భారతదేశంలో గ్రామీణ ప్రాంతంలో పేదరికం 25.7 శాతం ఉండగా, పట్టణ ప్రాంతంలో 13.7 శాతం ఉన్నట్లు ప్రభుత్వ సర్వేలు వెల్లడిస్తున్నాయి. క్షేత్రస్థాయి పరిశీలన చేస్తే పేదరికం ఇంకా పెరుగుతుంది. పొలిటికల్ టైమ్స్ ఆఫ్ ఇండియా 2008 కథనం ప్రకారం భారతదేశం ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో గ్రామీణ పేదలు, భూమిలేని కుటుంబాలు కలిగిఉంది. గ్రామీణ ప్రాంతంలో పేదలకు భూమి లేకపోవడం వలన భూకామందుల వద్ద భూమిని కౌలుకు తీసుకుంటున్నారు. కౌలు చట్టాలు రాకముందు పాలు కౌలు, నికర కౌలు అమల్లో ఉంది. భూస్వాముల దయాదాక్షిణ్యాలపై కౌలు రైతుల మనుగడ ఉండేది. తీవ్రమైన దోపిడీకి గురయ్యారు. ఇలాంటి పరిస్థితుల మధ్య తమకు రక్షణ కల్పించాలని పెద్ద ఎత్తున కౌలు రైతులు ఆందోళన ప్రారంభించారు. ఫలితంగా అన్ని రాష్ట్రాల్లో కౌలుదారీ చట్టాలు ఏర్పడ్డాయి. 1950లో తెలంగాణ కౌలుచట్టం, 1956 ఆంధ్రా కౌలుదారీ చట్టం అందులో భాగమే. ఈ రెండు చట్టాలు కౌలు రైతులకు కొన్ని హక్కులు కల్పిస్తూనే, వాటిని హరించే వాటిని కూడా ఆ చట్టాల్లో చేర్చింది. ఆంధ్రప్రదేశ్‌లో చేసిన ఏ కౌలుదారీ చట్టం కౌలు రైతులకు భూమిపై కౌలు హక్కులు కల్పించలేకపోయింది. రైతు అనుమతి తప్పనిసరి చేయడంతో కౌలు రైతులకు పంట రుణాలు, నష్టపరిహారాలు, బీమా సౌకర్యం పథకాలు వర్తించడం లేదు. అనేక ప్రాంతాల్లో కౌలు డబ్బు రూపంలోకి మారడం, కౌలు రేటు ఎక్కువ ఉండటం, కౌలుదారులకు భారంగా మారింది. తెలంగాణ ప్రభుత్వం అసలు కౌలు రైతులను గుర్తించడం లేదు. కేరళ, జమ్మూ కాశ్మీర్, మణిపూర్ రాష్ట్రాల్లో కౌలుపై పూర్తి నిషేధం ఉంది. దేశం మొత్తంలో ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువ మంది కౌలు రైతులు ఉండగా, ఆ తర్వాత స్థానం తెలంగాణది. కౌలు చట్టాల వలన దేశవ్యాప్తంగా ఒక కోటి 24 లక్షల మంది (గ్రామీణ కుటుంబాల్లో ఎనిమిది శాతం), కౌలు రైతులకు కోటి 56 లక్షల ఎకరాల భూమి (దేశ వ్యవసాయ భూమిలో నాలుగుశాతం)పై కౌలు హక్కులు కల్పించి నట్లు ప్రభుత్వాల లెక్కలు తెలియచేస్తున్నాయి. అదే సమయంలో దేశంలోని దాదాపు 35 శాతం వ్యవసాయ భూముల నుంచి కౌలు రైతులను తొలగించారు. వాస్తవాలను పరిశీలించినప్పుడు భూసంస్కరణల వల్ల పేదలకు భూములు లభించలేదని, భూ కేంద్రీకరణలో మౌలిక మార్పులు రాలేదని, కౌలుదారీ చట్టాల వలన కౌలు హక్కులు లభించకపోగా అత్యధిక మంది కౌలు దారులు భూమి నుండి తొలగించబడ్డారని వెల్లడవుతుంది. పేదలకు భూమి లభించాలన్నా, భూమిపై కౌలు హక్కులు ఏర్పడాలన్నా యావన్మంది గ్రామీణ పేదలు సమైక్యంగా ఉద్యమించాలి. ●

# శత్రువులు మూల్యం చెల్లించుకోవడం మొదలైంది: నెతన్యాహు

**జెరూసలెం, అక్టోబరు,14:** హమాస్ ఉగ్రవాదులను లక్ష్యంగా చేసుకుని భీకర దాడులు కొనసాగిస్తున్న ఇజ్రాయెల్ ఇప్పుడు భూతల దాడులకు (గ్రౌండ్ఆపరేషన్) సిద్ధమైంది. ఇజ్రాయెల్ బలగాలు శుక్రవారం గాజా భూభాగంలోకి అడుగు పెట్టాయి. దీనిపై అడుగు పెట్టాయి. దీనిపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నేతన్యాహు స్పందించారు. హమాస్ మూల్యం చెల్లించుకోవడం మొదలైందని, ఇది కేవలం ఆరంభం మాత్రమేనని మరోసారి హెచ్చరించారు. హమాస్‌తో యుద్ధవేళ.. నేతన్యాహు శుక్రవారం రాత్రి దేశప్రజలనుద్దేశించి ప్రసంగించారు. మన శత్రువులు వారు చేసిన పనికి మూల్యం చెల్లించుకోవడం మొదలుపెట్టారు. ఏం జరుగుతుందో ఇప్పుడే నేనే చెప్పలేను కానీ ఇది కేవలం ఆరంభం మాత్రమే. ఎన్నడూ లేనంత బలంగా ఈ యుద్ధాన్ని మేము ముగిస్తాం. శత్రువులు మాపై పాల్పడిన ఆరాచకాలను మేం ఎన్నటికీ మర్చిపోలేం. వారిని ఎప్పటికీ క్షమించలేం. హమాస్‌ను సమూలంగా నాశనం చేస్తాం, అని నేతన్యాహు వ్యాఖ్యానించారు. గాజా భూభాగంలో తనిఖీలు మొదలు పెట్టినట్లు ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించిన కొద్ది గంటలకే నేతన్యాహు ఈ ప్రసంగం చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. శుక్రవారం గాజాలో అడుగు పెట్టిన ఇజ్రాయెల్ బలగాలు ..స్థానికంగా సోదాలు చేపట్టాయి. ఇజ్రాయెల్



భూభాగంలో చొరబడేందుకు బయలుదేరిన యాంటీ ట్యాంగ్ గైడెడ్ మిసైల్ స్క్వాడ్‌ను అడ్డుకున్నాయి. బందీలను ఉంచిన ప్రాంతాల ఆనవాళ్ల కోసం అన్వేషిస్తున్నట్లు ఇజ్రాయెల్ సైన్యం వెల్లడించింది. ఇదిలా ఉండగా గాజాలో హమాస్ ఉగ్రవాదుల చెరలో ఇజ్రాయెల్, ఇతర దేశాలకు చెందిన 120 మందికి పైగా పౌరులు ఉన్నట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ ధ్రువీకరించింది. ఈ మేరకు తమ అధికారిక ఎక్స్ ఖాతాలో వెల్లడించింది. మరోవైపు, గ్రౌండ ఆపరేషన్‌కు సన్నద్ధమవుతున్న ఇజ్రాయెల్ బలగాలు.. నిన్న ఉత్తర గాజాలోని పాలస్తీనీయులకు హెచ్చరికలు చేశాయి. 24 గంటల్లో ఆ ప్రాంతాని వీడి వెళ్లాలని ఆదేశించాయి. దీంతో ప్రాణభయంతో అనేక మంది వలసబాట పట్టారు. కార్లు, ట్రక్కుల్లో, గాడిదలు లాగే బండ్లలో.. దుప్పట్లు, ఇతర సామాన్లు సర్దుకొని చాలామంది బిక్కుబిక్కుమంటూ గాజా సిటీని వీడుతూ కనిపించారు. దీంతో ఇజ్రాయెల్ ఆదేశాలను ఐక్యరాజ్యసమితి (యుఎఎన్) తీవ్రంగా ఖండించింది. ఉత్తర గాజాలో ప్రజల సంఖ్య దాదాపు11 లక్షలు వారందరూ 24 గంటల్లో ఆ ప్రాంతాన్ని ఖాళీచేయడం అసాధ్యమని, ఇజ్రాయెల్ అల్టిమేటం అత్యంత ప్రమాదకరమని ఐరాస చీఫ్ ఆంటోనియో గుటెరస్ ఆందోళన వ్యక్తం చేశారు.

## 'భారత వలంటీర్‌లతో ఇజ్రాయెల్‌కు మరో ఆర్మీ'

**న్యూఢిల్లీ, అక్టోబర్ 14:** హమాస్‌తో జరుగుతున్న యుద్ధంలో భారత్ తమకు మద్దతు తెలుపుతున్నందుకు ఇజ్రాయెల్ రాయబారి నౌర్‌గిలోన్ కృతజ్ఞతలు తెలిపారు. ఇజ్రాయిల్‌పై హమాస్ దాడి చేసిన తరుణంలో ప్రధాని మోడీ ఇజ్రాయెల్‌కు మద్దతు తెలిపారు. హమాస్‌ను ఉగ్రదాడిగా పేర్కొంటూ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మద్దతును తాము ఎప్పటికీ మర్చిపోబోమన నౌర్‌గిలోన్ అన్నారు. తమకు మద్దతు తెలుపుతున్న వాలంటీర్లతో మరో ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్‌ను తయారు చేయవచ్చని నౌర్ గిలోన్ అన్నారు. యుద్ధంలో పోరాడుతున్న తమకు మద్దతుగా మంత్రులు ఉన్నతాధికారులు, వ్యాపారవేత్తల నుంచి ఫోన్‌కాల్స్ వస్తున్నటున పేర్కొన్నారు. ఇజ్రాయెల్ ఎంబసీ సోషల్ మీడియాను చూడండి. మద్దతు తెలుపుతున్న భారతవాలంటీర్లతో మరో రక్షణ దళాన్ని తయారు చేయవచ్చు. ఇజ్రాయెల్ తరఫున పోరడటానికి మేమంతా ఉన్నామంటూ పోస్టులు పెడుతున్నారు అని నౌర్‌గిలోన్ తెలిపారు.

భారత్-ఇజ్రాయెల్ స్నేహసబంధాలు ఎంత ప్రత్యేకమో ఇంతకంటే ఎక్కువ చెప్పలేమని అన్నారు. ఇజ్రాయెల్-హమాష్ మధ్య శనివారం ప్రారంభమైన యుద్ధం తీవ్రస్థాయికి చేరుకుంది. ఇరుపక్షాల వైపు రాకెట్ దాడులు, బాంబుల మోతలతో మారణోమాన్ని సృష్టిస్తున్నారు. ఇరుదేశాల్లో కలిపి దాదాపు 3200 మంది మరణించగా 1300 మంది ఇజ్రాయెల్ దేశీయులు మరియు పాలస్తీనాలో 1900 మంది ప్రాణాలు కోల్పోయారు. గాజాను ఖాళీచేయాలని ఇజ్రా యెల్ దళాలు ఆదేశాలు జారీ చేశారు. వరుసదాడులతో ఇరుపక్షాలు చెలరేగిపోతున్నాయి.



## 'ఆపరేషన్ అజయ్' రెండో విడతలో భారత్‌కు 235 మంది

**న్యూఢిల్లీ, అక్టోబర్ 14:** ఇజ్రాయిల్ నుంచి భారతీయులను వెనక్కితీసుకొచ్చేందుకు ప్రారంభించిన ఆపరేషన్ అజయ్ లో భాగంగా రెండో విడతలో 235 మంది భారత్‌కు చేరుకున్నారు. ఇజ్రాయిల్ -హమాస్ మధ్య భీకర పోరుకొనసాగుతోంది. దీంతో ఇజ్రాయిల్‌లో చిక్కుకుపోయిన భారతీయుల భద్రతపై ఆందోళన వ్యక్తం చేసిన భారత ప్రభుత్వం వారిన స్వదేశానికి తీసుకొచ్చేందుకు ఆపరేషన్ అజయ్ను ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా రెండో విడతలో మరో 235 మంది భారతీయులతో కూడిన విమానం శనివారం ఉదయం ఢిల్లీకి చేరుకుంది. తెల్లవారు జాయుమన స్వదేశానికి చేరుకున్నభారతీయులకు కేనంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి రాజ్‌కుమార్ రంజన్ సింగ్ స్వాగతం పలికారు. హమాస్-ఇజ్రాయిల్ మధ్యకొనసాగుతున్న యుద్ధం నుంచి తమను సురక్షితంగా భారత్‌కు తీసుకురావడంపై వారు ఆనందం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంనరదమోడీకి కవృతజ్ఞతలు తెలిపారు. ఇదిలా ఉండగా 18 వేల మంది భారతీయులు ఇజ్రాయిల్‌లో నివసిస్తున్నారు. ఆపరేషన్ అజయ్ లో భాగంగా 212 మంది స్వదేశానికి చేరారు. మిగిలిన వారిని విడతల వారీగా తీసుకొచ్చేందుకు భారత్ ప్రభుత్వం కృషి చేస్తోంది.

## 18 వరకు టెల్ అవీవ్‌కు ఎయిర్ ఇండియా విమాన సర్వీసులు బంద్



**న్యూఢిల్లీ, అక్టోబర్ 14:** ఇజ్రాయెల్-హమాస్ ఉద్రిక్తల వేళ టెల్ అవీవ్‌కు మరి కొన్ని రోజులు విమాన సర్వీసులను ఎయిర్ ఇండియా నిలిపివేసింది. విమానాల రద్దును అక్టోబరు 18 వరకు పొడిగించింది. ఇజ్రాయిల్-హమాస్‌ల మధ్య యుద్ధ నేపథ్యంలో అయితే ఉద్రిక్తల దృష్ట్యా అక్టోబరు 7న ఈ సర్వీసులను తాత్కాలికంగా నిలిపిన ఏయిర్ ఇండియా సర్వీసును మరికొన్ని రోజులు పొడిగించారు. ప్రయాణికులు, సిబ్బంది భద్రతల దృష్ట్యా (ఢిల్లీ -అవీవ్)ల మధ్య రాకపోలను ఈ నెల 18 వరకు పొడిగించినట్లు ఎయిరిఇండియా అధికారి శనివారం వెల్లడించారు. అయితే, అవసరాన్ని బట్టి ఇజ్రాయెల్‌లో చిక్కుకున్న భారతీయులను తీసుకొచ్చేందుకు ఛార్టెర్డ్ విమానాలను నడుపుతుందని ఆ అధికారి తెలిపారు. ఢిల్లీ-అవీవ్ మధ్య సోమ, మంగళ, గురు, శని, ఆదివారాల్లో ఎయిరిండియా విమానాలు నడుపుతోంది.

## ఛత్తీస్‌గఢ్‌లో అతి చిన్న పోలింగ్ బూత్
### మూడే ఇళ్లు, ఐదుగురే ఓటర్లు!

**రాయపూర్, అక్టోబరు 14:** ఎన్నికల్లో అభ్యర్థులు గెలుపోటములకు ఒక్క ఓటు కూడా కీలకమే అవుతుంది. అయితే, అయిదు ఓట్ల కోసం ప్రత్యేకంగా ఒక పోలింగ్ బూత్ ఏర్పాటు చేసిన వైనం. దేశంలోనే అతి చిన్నపోలింగ్ బూత్ ఇది. ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న ఛత్తీస్‌గఢ్‌లో ఈ పోలింగ్ బూత్ ఉంది. భూపేష్ బఘేల్ సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీ ఈ రాష్ట్రంలో తిరిగి అధికారం కోసం కృషి చేస్తుండగా, కాంగ్రెస్ పార్టీని కార్నర్ చేసి అధికారంలోకి రావాలని బిజెపి పట్టుదలగా ఉంది. నవంబర్ 7న ఇక్కడ పోలింగ్ జరగనుంది. ఛత్తీస్‌గఢ్‌లోని భరత్‌పూర్ సన్హాట్‌లో షెరదాండ్ గ్రామం ఉంది. 15 యేళ్ల క్రితం అంటే 2008లో ఇద్దరు ఓటర్ల కోసం ఒక గుడిసెలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయడంతో ఈ గ్రామం వెలుగుచూసింది. కొరియాజిల్లా సోన్హట్ బ్లాక్ చంద్ర గ్రామ్ పంచాయతీకి చెందిన డిపెండెంట్ విలేజ్ ఇది. దట్టమైన అడవుల్లోని ఈ షెరదాండ్‌లో కేవలం మూడు ఇళ్లు ఉన్నాయి. 60 ఏళ్ల మహిపాల్ రామ్ అనే వ్యక్తి తన గుడిసెలో ఒంటరిగా ఉంటున్నారు. రెండో ఇంటిలో రామ్‌ప్రసాద్ చెర్వా అనే వ్యక్తి తన భార్య సింగారో, నలుగురు పిల్లలతో ఉంటున్నారు. మూడో ఇంటిలో దస్రు రాము అనే వ్యక్తి తన భార్య సుమిత్ర, ఒక కుమార్తె, మరో కుమారుడితో ఉంటున్నారు. ఈ మూడిళ్లకు కలిపి ఐదుగురు ఓటర్లు ఉన్నారు. వీరిలో ముగ్గురు మగవాళ్లు, ఇద్దరు ఆడవాళ్లు ఉన్నారు. ఈ ఐదుగురు ఓటర్లలో దస్రు రాము అయిదేళ్ల క్రితం జష్‌పూర్ నుంచి ఇక్కడకు వచ్చి స్థిరపడ్డారు. రాష్ట్రంలో ఏర్పాటు చేసిన 148వ పోలింగ్ స్టేషన్ వీరికోసమే ఏర్పాటు చేశారు. 2008 నుంచి ఒక గుడిసెలో ఓటింగ్ జరిగేది. ప్రస్తుతం ఇక్కడ పక్కా భవనం నిర్మించారు. కాగా, ఇదే అసెంబ్లీకి చెందిన కాంటోలో 12 మంది ఓటర్లు, రేవలలో 23 ఓటర్లు ఉన్నారు.

# మా ఆదేశాలను బేఖాతరు చేయలేరు
## మహారాష్ట్ర స్పీకర్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం, జాప్యంపై సిజెఐ మండిపాటు

**న్యూఢిల్లీ, అక్టోబరు,14:** మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే, ఆయన వర్గానికి చెందిన శివసేన ఎమ్మెల్యేలపై అనర్హతవేటు వేయాలని కోరుతూ వచ్చిన పిటిషన్లపై నిర్ణయం తీసుకోకుండా అసెంబ్లీ స్పీకర్‌జాప్యం చేయడాన్ని సుప్రీంకోర్టు తప్పు పట్టింది. నిర్ణీత కాల వ్యవధిని ప్రకటించిన చర్యల ప్రక్రియను ప్రారంభించాలన్న తమ ఆదేశాలను అనుసరించ లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. అత్యున్నత న్యాయస్థానం ఉత్తర్వులను స్పీకర్ బేఖాతరు చేయలేరని సీజేఐ జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. జులై నుంచి ఇప్పటికి వరకు ఎలాంటి చర్యలు లేవు. పురోగత ఎందుకులేదని ప్రశ్నించింది. శివసేనవలో తిరుగుబాటు బావుటా ఎగురవేసిన శిందే జాప్యం చేస్తున్నారంటూ ఉద్ధవ్ ఠాక్రే వర్గానికి చెందిన సునీల్ ప్రభు, ఎన్సీపీలోని శరద్‌పవార్ మద్దతుదారులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరుపుతున్న సీజేఐ ధర్మాసనం తీవ్ర వ్యాఖ్యలు చేసింది. సుప్రీం కోర్టు ఉత్తర్వులను బేఖాతరు చేయలేరని ఎవరైనా స్పీకర్‌కు సలహా ఇవ్వండిఅంటూ సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ వ్యవహారాన్ని ఎప్పటిలోగే తేలుస్తారో కాలవ్యవధి చెప్పాలని సొలిసిటర్ తుషార్ మెహతానూ ఆదేశించింది.



వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు ముందే అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకుంటుంది జస్టిస్ చంద్రచూడ్ స్పష్టం చేశారు. స్పీకర్ ఇచ్చేకాల వ్యవధి సంతృప్తిగా లేకుంటే .. ఉల్లంఘించడానికి వీల్లేని విధంగా మంగళవారం ఉత్తర్వులిస్తామని హెచ్చరించారు. న్యాయంస్థానం హుందాతనాన్ని సంరక్షించుకోవల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. కోర్టు ఆదేశాలను పరిహాసించేలా సభాపతి చర్యలు ఉండకూడదని హితవు పలికారు. స్పీకర్ కార్యాలయాన్ని గౌరవిస్తున్నాం కాబట్టే నిర్ణీత కాలవ్యవధిలోగా ఉండాలని గతంలో సూచించామని లేకుంటే 2 నెలల్లో నిర్ణయం తీసుకోవాలని ఆదేశాలిచ్చే వాళ్లమని ధర్మాసనం జస్టిస్ జేబీ పార్టీవాలా జస్టిస్‌మనోజ్ మిశ్ర సభ్యులుగా ఉన్నారు. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ ఆయన వర్గానికి చెందిన శివసేవ ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై నిర్ణయం ఎప్పుడు తీసుకుంటారో కాలవ్యవధిని చెప్పాలంటూ మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌ను సుప్రీంకోర్టు 18న ఆదేశించింది. అంతకు ముందు జులైలో నోటీసు జారీచేసింది.

# ఆప్ ఎంపి సంజయ్ సింగ్‌కు కోర్టు మందలిపు
## కోర్టులో రాజకీయ ప్రసంగం చేశారని ఆరోపణ



**హైదరాబాద్, అక్టోబర్ 14, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ కేసులో ఈడీ అరెస్టు చేసిన ఆప్ ఎంపి సంజయ్ సింగ్ ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో వున్నట్లుండి రాజకీయ ప్ర సంగం చేయడం, ప్రధాని మోదితో పాటు పారిశ్రామికవేత్త గౌతం అదానిల పేర్లను పదే పదే ప్రస్తావించడంతో న్యాయమూర్తి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు ఎ ంపిని తీవ్రంగా మందలించారు. లిక్కర్ స్కాం కేసు విచారణలో భాగంగా మనీలాండరింగ్ కేసులో శనివారం నాడు సంజయ్ సింగ్‌ను ఈడీ అధికారులు కోర్టులో హాజరు పరచిన సమయంలో ఆయన వున్నట్లుండి ఈడీ దర్యాప్తు సంస్థలా కాకుండా ప్రైవేటు ఎంటర్ ప్రైజెస్ కంపెనీలా వ్యవహరిస్తోందని, కేంద్ర ప్రభుత్వానికి తొత్తులా వుంటో ందని ధ్వజమెత్తారు. తాను ప్రధాని మోది, పారిశ్రామికవేత్త గౌతం అదానిల గురించి ఫిర్యాదు చేస్తే ఇప్పటి వరకు ఇదే ఈడీ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేద ని, కాని తనపై ఎవరో ఫిర్యాదు చేశారనే సాకుతో నెలల తరపడి నిర్బంధంలో వుంచడం సరైంది కాదని సంజయ్ సింగ్ అన్నారు. కస్టడీ విచారణలో ఈడీ అధికారులు తనను సంబంధం లేని ప్రశ్నలతో వేధిస్తున్నారని, మీ తల్లి నుంచి ఎందుకు డబ్బులు తీసుకున్నారని, మీ భార్య ఖాతాకు పది వేల రూపాయలుల ఎందుకు పంపారు... ? అనే అర్థంపర్థంలేని ప్రశ్నలు వేసి విసిగించారని సంజయ్ సింగ్ తెలిపారు. ఒక ఎంపితో ఎలా మాట్లాడాలో ఈడీ అధికారులకు తెలియడం లేదని ఆయన వెల్లడించా రు. గౌతం అదాని గోల్‌మాల్ వ్యవహారాలపై తాను అన్ని ఆధారాలతో ఫిర్యాదు చేసినా ఇంతవరకు పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన తెలిపారు. అయితే సంజ య్ సింగ్ రాజకీయ ప్రసంగం చేయడాన్ని రౌస్ అవెన్యూ కోర్టు న్యాయమూర్తి నాగ్‌పాల్ తీవ్రంగా పరిగణించారు. మీరు ఇష్టానుసారం మాట్లాడితే ఊరుకునేది లేదు, ఇ లా రాజకీయ ప్రసంగాలు చేస్తే మరోసారి మిమల్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారించాల్సి వుంటుంది అని న్యాయమూర్తి హెచ్చరించారు. అనంతరం సంజయ్ సింగ్ రిమాండును మరో రెండు వారాలు పొడిగించాలని ఈడీ అధికారులు కోర్టును కోరగా అందుకు అనుగుణంగా రౌస్ అవెన్యూ కోర్టు న్యాయమూర్తి నాగ్‌పాల్ ఈ నెల 27 వ తేదీ వరకు రిమాండును పొడిగించారు.

## రష్యాకు కొరియా ఆయుధాల పంపిణీ



**న్యూయార్క్, అక్టోబర్ 14:** రష్యా, ఉత్తర కొరియా మధ్య ఆయుధాల ఒప్పందం గురించి ఆమెరికా ఇప్పటికే పలు నివేదికలను విడుదల చేసిన విషయం తెలి సిందే. అయితే తాజాగా ఉత్తర కొరియా రష్యాకు ఆయుధా రవాణాను సరఫరా చేసినట్లు వైట్ హౌస్ శనివారం ఆరోపించింది. ఇందుకు సంబంధించిన శాటిలైట్ చిత్రాలను కూడా విడుదల చేసింది. అమెరికా జాతీయ భద్రతా మండలి ప్రతినిధి జాన్‌కిర్బీ మాట్లాడుతూ ఉత్తర కొరియా ఇటీవల వారాల్లో రష్యాకు 1,000 కంటే ఎక్కువ సైనిక పరికరాలు, ఆయుధాల కంటైనర్‌లను పంపిణీ చేసినట్లు అమెరి కాకు సమాచారం ఉందని చెప్పారు. రష్యా, ఉత్తరకొరియా మధ్యసైనిక సంబం ధాలు ఆందోళన కలిగించే అంశమని అమెరికా ఉన్నతాధికారులు అన్నారు.

## శరన్నవరాత్రుల వేళ మోడీ రాసిన గర్భా పాట

**న్యూఢిల్లీ, అక్టోబరు 14:** దుర్గా మాతను భక్తితో కొలిచే దసరా నవరాత్రుల సందడి మొదలైంది. దేశంలో పండగ వాతావరణం నెలకొంది. ముఖ్యంగా గుజరాతీలు ఈ శరన్నవరాత్రులను అట్టహాసంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా సంప్రదాయ నృత్యమైన గర్భా' చేస్తారు. ఈ క్రమంలోనే ఉత్సవాలకు ముందు గర్బా పాట ఆధారిత ఓ మ్యూజిక్ వీడియో విడుదలైంది. ఈ పాటను ప్రధానమంత్రి నరేంద్రమోడీ స్వయంగా రాయడం విశేషం. ఎక్స్ వేది కగా ప్రధాని మోడీ ఈ విషయాన్ని వెల్లడించారు. గర్బో' పేరిట రూపొందించిన ఈ పాటకు బాలీవుడ్ సంగీత దర్శకుడు తనిష్క్ బాగ్చీ స్వరాలు సమకూర్చగా, గాయని ధ్వని భానుశాలీ ఆలపించారు. ఈ పాట విడుదలైం దంటూ ట్విటర్‌లో ధ్వని ఓ పోస్ట్ పెట్టారు. దీనికి ప్రధాని మోడీ స్పందిస్తూ ఈ పాట రూపకల్పనలో భాగమైన వారికి కృతజ్ఞతలు తెలిపారు. యేళ్ల క్రితం ఈపాటను రాసినట్లు గుర్తుచేసు కుంటూ ఇది అనేక జ్ఞాపకాలను తిరిగి తీసుకొచ్చిందన్నారు. చాలా సంవత్సరాలుగా తాను ఏమీ రాయలేదని,అయితే కొన్ని రోజులుగా ఒక కొత్త గర్బా పాట రాసినట్లు చెప్పారు. ఈ నవరాత్రుల సందర్భంగా విడుదల చేస్తానని తెలిపారు.





## తమిళనాడు, శ్రీలంక మధ్య ఫెర్రీ సర్వీస్ షురూ

**చెన్నై, అక్టోబర్ 14:** పొరుగు దేశాల ప్రజల మధ్య సంబంధాలను పెంపొందించే దిశగా మరో ముందడుగు పడింది. తమిళనాడు తూర్పు ప్రాంతంలోని నాగపట్నం నుంచి శ్రీలంక ఉత్తర ప్రాంతంలోని కంకేసాంతురై మధ్య సముద్ర మార్గం ద్వారా ఇంటర్నేషనల్, హైస్పీడ్ ప్యాసింజర్ ఫెర్రీ సర్వీస్ చెరియపాని శనివారం ప్రారంభమైంది. సుమారు నాలుగుదశాబ్దాల తర్వాత ఈ సముద్ర మార్గ ప్రయాణాన్ని పునరుద్ధరించడం విశేషం. నాగపట్నం పోర్ట్ వద్ద ఈ ఫెర్రీ సర్వీసును కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్, తమిళనాడు ప్రజాపనులు, హైవేస్, మైనర్ పోర్ట్స్ మంత్రి ఇవి వేలు జెండా ఊపి ప్రారంభించారు. నాగపట్నం పోర్ట్ నుంచి ఉదయం 50 మంది ప్రయాణికులు, 12 మంది సిబ్బందితో ఈ హైస్పీడ్ క్రాఫ్ట్ జర్నీ ప్రారంభించింది. తొలి జర్నీకి ప్రత్యేక ఫేర్‌ను నాగపట్నం షిప్పింగ్ హార్బర్ డిపార్ట్‌మెంట్ ప్రకటించింది. ప్రత్యేక ఫేర్ 18 శాతం జిఎస్టీతో కలుపుకుని రూ.7,670గా నిర్ణయించారు. ఇండియా, శ్రీలంక మధ్యఫెర్రీ సర్వీసు ప్రారంభం కావడంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ శనివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఇరుదేశాల దౌత్య, ఆర్థిక సంబంధాలలో నూతన అధ్యాయ మని, ఇరుదేశాల మధ్య పటిష్టబంధానికి ఇదొక మైలురాయి అని అభివర్ణించారు. అనుసంధానం అనేది రెండు సిటీలను, రెండు దేశాలను, ప్రజ లను, వారి మనసులను మరింత సన్నిహితం చేస్తుందన్నారు. ఇండియా, శ్రీలంక మధ్య సాంస్కృతిక, వాణిజ్య, నాగరికతా సంబంధమైన పటిష్ట సంబంధాలు ఉన్నాయన్నారు. సంగమ్ ఏజె లిటరేచర్‌లోనూ ఇరుదేశాల మధ్య పడవలు, నౌకలు నడిచేవని ఉన్నట్లు గుర్తుచేశారు.

# ఇజ్రాయెల్, గాజా యుద్ధంపై ఇస్లామిక్ దేశాల అత్యవసర సమావేశం

**జెరూసలెం, అక్టోబరు 14:** ఇజ్రాయెల్, గాజా యుద్ధం అం తకంతకూ భీకరంగా మారడంతో పరిస్థితిపై చర్చించేందుకు అత్యవసర అసాధారణ సమావేశానికి ఇస్లామిక్ దేశాల అత్యున్నత గ్రూప్ ది ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కో ఆపరేషన్ పిలుపునిచ్చింది. గాజాపై ఇజ్రాయెల్ సైనికచర్యలను తీవ్రతరం చేయగా, గాజాలో ఎలాంటి రక్షణకు నోచుకోని పౌరుల ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉండటాన్ని ఈ సమావేశంలో చర్చించాలని ఓఐసి భావిస్తోంది. ఇస్లామిక్ సమ్మిట్ ప్రస్తుత సెషన్‌కు అధ్యక్షత వహిస్తున్న సౌదీ అరేబియాలోని జెద్దాలో వచ్చే వారంలో ఈ సమావేశం జరిగే అవకాశం ఉంది. సౌదీ అరేబియా కింగ్‌డమ్ ఆహ్వానం మేరకు, సంస్థ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఈ అత్యవసర సమావేశం ఏర్పాటు చేస్తోంది. మంత్రుల స్థాయిలో ఈ సమావేశం ఉంటుంది. గాజాపై సైనిక చర్యల తీవ్రత, ఫలితంగా సాధారణ పౌరుల ప్రాణాలు ప్రమాదంలో పడటం, గాజా ప్రాంత భద్రత, సుస్థిరతపై సమావేశంలో చర్చిస్తాం అని ఓసిఐ సొంత వెబ్‌సైట్‌లో పేర్కొంది. ఐక్యరాజ్యసమితి తర్వాత అతి పెద్ద సంస్థగా ఓఐసి ఉంది. నాలుగు ఖండాల్లోని 57 దేశాలకు ఇందులో సభ్యత్వం ఉంది. ఇజ్రాయెల్‌తో చర్చలను సౌదీ అరేబియా సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్న మరుసటి రోజే ఓఐసి ఈ అత్యవసర సమావేశానికి పిలుపునివ్వడం ప్రాధాన్యతను సంతరించుకుంది. అక్టోబరు 7న పెద్ద ఎత్తున ఇజ్రాయెల్‌పై హమాస్ దాడికి పాల్పడడంతో 1,300 మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఇందుకు ప్రతిగా ఇజ్రాయోల్ జరిపిన దాడుల్లో గాజా స్ట్రిప్‌లోని సుమాఉ 2,215 మంది మరణించారు. గాజాలో పాలస్తీనా ప్రజలకు నిలువనీడ లేకుండా చేయడం, తమను తాము కాపాడుకోలేని స్థితిలో ఉన్న సాధారణ పౌరులపై దాడి జరపడంపై ఇజ్రాయెల్‌ను సౌదీ ఆరేబియా తీవ్రస్థాయిలో తప్పుపట్టింది.




## దేశంలో కరోనా తాజా కేసులు-51

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్14:** భారత్ లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 51 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,99,561కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటివరకు 4,44,67, 165మంది కోలుకోగా 359మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందిన వారి సంఖ్య 5,32,037కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.82 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,772కి చేరగా,80,23, 122 మంది వరకు కోలుకున్నారు.1,48,561 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07, 358కి చేరింది.అందులో 68,35,290మంది కోలుకున్నారు.72,043మంది మరణించారు.

## కాంగ్రెస్ తొలి జాబితా ఎప్పుడో చెప్పిన ఛత్తీస్‌గఢ్ సిఎం

**రాయ్‌పూర్, అక్టోబరు 14:** సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ ఛత్తీస్‌గఢ్ కాంగ్రెస్ అభ్యర్థుల తొలి జాబితా విడుదలకు సిద్ధమైంది. ఈ నెల 15వ తేదీన తొలి జాబితాను విడుదల చేయనున్నట్లు ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్ శనివారం తెలిపారు. అభ్యర్థుల తొలి జాబితాను ఆదివారం విడుదల చేస్తామని, రెండో జాబితా తరువాత విడుదలవుతుందని మీడియాతో మాట్లాడుతూ ఆయన చెప్పారు. సూచనలు, సర్వేలను పరిగణన లోకి తీసుకుని లిస్ట్ ఖరారు చేస్తున్నామని చెప్పారు. గెలుపే ప్రాతి పదికగా అభ్యర్థుల ఎంపిక ఉంటుందని తెలిపారు. ఛత్తీస్‌గఢ్ మాజీ మంత్రి, బిజెపి సీనియర్ నేత రమణ్‌సింగ్ పోటీచేస్తున్న రాజ్‌నాథ్ గావ్‌లో కాంగ్రెస్ పార్టీ వ్యూహంపై అడిగిన ప్రశ్నకు సిఎం సమాధా నమిస్తూ, పార్టీ జాబితా బయటకు రాగానే అభ్యర్థి పేరు, పార్టీ వ్యూహం ఏమిటో తెలుస్తుందన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో పోటీచేస్తున్నది బిజెపికాదని, రమణ్‌సింగ్, ఆయన బృందం మాత్రమేనన్నారు. టిక్కెట్లపంపిణీలో ఆయన పాత్ర చాలా స్పష్టంగా తెలుస్తోందని చెప్పారు. రాష్ట్రాన్ని 15ఏళ్ల పాటు లూటీ చేసిందెవరో ఛత్తీస్‌గఢ్ ప్రజలకు బాగాతెలుసునని భూపేష్ బఘేల్ విమర్శించారు. జెసిసి, బహుజన్ సమాజ్ పార్టీ మధ్యక పొత్తు ముగిసిందని, గోంద్వానా గణతంత్రపార్టీతో బిఎస్‌పి పొత్తు పెట్టుకుందని చెప్పారు. అయితే బిఎస్పీ బిజెపి పక్షమేనని అన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీని బిజెపికి టీమ్ బీగా అభివర్ణించారు. కాంగ్రెస్ డ్యామేజ్ చేసే ప్రయత్నం ఆ పార్టీ చేస్తోందని ఆరోపించారు. ఛత్తీస్‌గఢ్‌లో మొదటివిడత జరిగే 20 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ 2018లో 19 స్థానాలు గెలుచుకుంది. రాజ్‌నంద్‌దావ్‌లో మాత్రం రమణ్‌సింగ్ గెలిచారు. 2003 నుంచి 2018 వరకు రమణ్ సింగ్ ముఖ్యమంత్రిగా చేశారు.





## పాస్‌పోర్టు స్కామ్‌లో 24 మందిపై కేసు, 50 చోట్ల సిబిఐ తనిఖీలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 14:** పశ్చిమబెంగాల్, గ్యాంగ్‌టక్‌లో ఉన్న సుమారు 50 ప్రదేశాల్లో సిబిఐ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. పాస్‌పోర్టు కేసులో ఆ తనిఖీలు జరుగుతున్నాయి. నకిలీ పత్రాలు చూపించి పాస్‌పోర్టులు జారి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో మొత్తం 24 మందిపై కేసు బుక్ చేశారు. గ్యాంగ్‌టక్‌లో ఉన్న ఓ అధికారితో7 పాటు మరో మధ్యవర్తిని అరెస్టు చేశారు. ఎఫ్‌ఐఆర్‌లో మాత్రం 24 మంది పేర్లను చేర్చారు. ఈ జాబితాలో 16 మంది అధికారులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. లంచాలు తీసుకుని అనర్హులకు పాస్‌పోర్టులు జారీ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. కోల్‌కతా, సిలిగురి, గ్యాంగ్‌టక్‌తో పాటు మరికొన్ని నగరాల్లో సిబిఐ సోదాలు జరుగుతున్నాయి.



## ఓటర్లకు ఫ్రీ పోహా, జిలేబీ ఉచితం, దీని వెనుక ఓ మంచి ప్రయత్నం!

**ఇండోర్, అక్టోబరు 14:** ఐదు రాష్ట్రాల్లో ప్రస్తుతం ఎన్నికల ఫీవర్ నడుస్తోంది. సాధారణంగా ఆయా రాష్ట్రాల్లో ఓటర్లను ఆకట్టుకోవడానికి రాజకీయ పార్టీలు తాయిలాలు ప్రకటించడం ఆనవాయితీ. కానీ మధ్యప్రదేశ్‌లో ఇండోర్‌లోని ఓ దుకాణదారుల అసోసియేషన్ మాత్రం ఫ్రీఫ్రీ అంటూ ముందుకొచ్చింది. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ముందుగా ఓటేసే అభ్యర్థులకు ఉచితంగా పోహా, జిలేబీ అందిస్తామని ప్రకటించింది. ఈ ఉచితంవెనుక కారణం ఉంది. మధ్యప్రదేశ్‌లోని 230 స్థానాలకు నవంబర్ 17న ఒకే విడతలో ఎన్నికలు జరగనున్నాయి. కాంగ్రెస్, బిజెపి మధ్య గట్టిపోటీ ఉంది. ఈ నేపథ్యంలో ఇండోర్‌లోని ఫుడ్ హబ్ అయిన 56దుకాణ్ యజమానులు వినూత్న ఆఫర్‌ను ప్రకటించారు. ఎవరైతే తొలుత ఓటువేసి వేలికి ఇంకును చూపిస్తారో వారికి ఉచితంగా పోహా, జిలేబి అందిస్తామని తెలిపారు. ఉదయం 9గంటల వరకు ఈ ఆఫర్ వర్తిస్తుందని పేర్కొన్నారు. ఓటింగ్ శాతం పెంచేందుకే ఈ ఆఫర్‌ను ప్రకటించామని 56 దుకాణ్ ట్రేడర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గుంజన్‌శర్మ వెల్లడించారు. పరిశుభ్రత విషయంలో దేశంలో ముందువరుసలో ఉన్న ఇండోర్‌ను ఓటింగ్ శాతంలోనూ అగ్రస్థానంలో నిలపాలన్నదే తమ ఈప్రయత్నమని తెలిపారు. ఓటింగ్ రోజు నిర్దేశిత సమయం దాటిన తర్వాత ఓటు వేసి వచ్చిన వారికి 10 శాతం డిస్కౌంట్ లభిస్తుందని చెప్పారు. ఇండోర్ అర్బన్ పరిధిలో ఐదు అసెంబ్లీ స్థానాలు ఉండగా 2018లో 14.72 లక్షల ఓటర్లలో 67 శాతం మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సారి 15.55 లక్షల మంది అర్హులైన ఓటర్లు ఉన్నారు.

# గ్రూప్ 2 అభ్యర్థి ప్రవళికది ముమ్మాటికి ప్రభుత్వ హత్యే!

## సర్కారే బాధ్యత వహించాలి

### బిజెపి ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు డా.లక్ష్మణ్



శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న ఆ పార్టీ ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు డా.లక్ష్మణ్

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** గ్రూప్ 2 అభ్యర్థి ప్రవళికది ముమ్మాటిది ప్రభుత్వ హత్యేనని, దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని బిజెపి ఒబిసి జాతీయ అధ్యక్షులు డా.లక్ష్మణ్ అన్నారు. శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి జయశ్రీ, అధికార ప్రతినిధి వీరేందర్‌గౌడ్, పోరెడ్డి కిషోర్‌లతో కలిసి మీడియా మాట్లాడారు. ఈ సందర్భంగా డా.లక్ష్మణ్ మాట్లాడుతూ వరంగల్‌కు చెందిన ప్రవళిక ప్రభుత్వ ఉద్యోగం కోసం రెండు సంవత్సరాలుగా ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రవళికది ఆత్మహత్య కాదని, ప్రభుత్వ విధానాలే కారణం అన్నారు. పరీక్షలను సక్రమంగా నిర్వహించకుండా, లీకేజీలతో ఉద్యోగం రాదనే ఆవేదనతో అనేక మంది నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఆమ్మాయి ఆత్మహత్య చేసుకున్న ఘటనాస్థలికి తాము వెళ్లినప్పుడు వేలాది మంది ఆవేదనతో వాచ్చారని, ఈ సందర్భంగా పోలీసు అధికారుల వ్యవహారం మరింత దారుణం అన్నారు. అమ్మాయి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. 30లక్షల మంది యువకులు తొమ్మిది సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నారన్నారు. గ్రూప్ 1 నోటిఫికేషన్ విషయంలో కూడా పరీక్షలను లీకేజీలతో నిరుద్యోగుల జీవితాలను బుగ్గిపాలు చేశారన్నారు. లీకేజీలకు కారణమైన టిఎస్‌పిఎస్ చైర్మన్‌పై, బోర్డు సభ్యులపై చర్యలు తీసుకోవడం దారుణం అన్నారు. ఒక్కరో ఇద్దరో లీక్ చేశారని అనడం మరింత దారుణం అన్నారు. పోస్టుమార్టం కాకముందే పోలీసులు ఎలా నిర్ధారణకు వచ్చారన్నారు. చనిపోయిన అమ్మాయికి శంకించేలా ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అన్నారు. లాఠీచార్జ్ చేయడం, అరెస్టు చేయడం ఏంటి? ఇదే వ్యవహారం అన్నారు. నిరుద్యోగుల్లో ప్రవళికదే చివరి ఆత్మహత్య కావాలని వేడుకుంటున్నారన్నారు. ఓట్ల కోసం వేట కుక్కల్లా ఊర్ల మీద పడ్డా కానీ నిరుద్యోగులకు భరోసార ఇవ్వరెందుకు? 39 శాతం ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, బిశ్వాల్ కమిటీ రిపోర్టు ఇచ్చిందన్నారు. ప్రవళిక కుటుంబానికి న్యాయం జరిగే వరకు బిజెపి పోరాటం చేస్తుందన్నారు. మీ పతనానికి ప్రవళిక మరణం కారణం కాబోతుందన్నారు. బిజెపి అధికారంలోకి రాగానే జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తాం అన్నారు. ఉపాధి, ఉద్యోగాలు సకాలంలో భర్తీ చేస్తాం. కల్వకుంట్ల కుటుంబానికి ఇదే చివరి ఎన్నిక కావడానికి యువత సిద్ధం కావాలన్నారు.

**నిరుద్యోగులు బలవన్మరనానికి పాల్పడితే ఓటేయ్యండని కెటిఆర్ ఎలా అడుగుతారు?: వైఎస్ షర్మిల**

ఉద్యోగాలు లేక ప్రవలిక లాంటి అమ్మాయి ఉరివేసుకుని బలవన్మరనానికి పాల్పడుతుంటే కెసిఆర్‌ను చూసి ఓటేయ్యండని కెటిఆర్ ఎలా అడుగుతారని వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రశ్నించారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. ఉద్యోగం సాధించి వస్తానమ్మా అంటూ పట్నం వెళ్లిన బిడ్డ విగత జీవిగా వస్తే ఆ తల్లిదండ్రుల గుండె కోత ఎలా ఉంటుందో తెలుసా మీకు అంటూ ప్రశ్నించారు. ప్రవలికది ఆత్మహత్య కాదని, మీ సర్కారు చేసిన హత్య అన్నారు. ఒక్క పరీక్ష కూడా సక్రమంగా నిర్వహించడం చేతకావడం లేదని, ఏం చూసి మిమ్మల్ని మళ్లీ ఎన్నుకోవాలంటూ ప్రశ్నించారు.

## బతుకమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** బతుకమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని, వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. వైఎస్సార్ తెలంగాణ పార్టీ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షర్మిల ముఖ్యఅతిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా షర్మిల మాట్లాడుతూ తెలంగాణ ఆడబిడ్డలు, పువ్వులనే దేవతగా మలిచి పూజిస్తూ ప్రకృతిని ఆరాధించే ప్రత్యేమైన పండగ బతుకమ్మ అన్నారు. ఈ సందర్భంగా ఎంగిలిపూల బతుకమ్మ పండగ శుభాకాంక్షలు తెలిపారు.



## మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్ తొలగింపును నిలిపివేసిన హైకోర్టు

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అతిపెద్ద వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో ఒకటైన బోయినపల్లి యార్డు చైర్స్‌పర్సన్ రాగేరి హారిక తొలగిస్తూ తెలంగాణ సర్కార్ ఇచ్చిన ఉత్తర్వులను హైకోర్టు నిలిపివేసింది. బోయినపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ హారికకు కనీసం నోటీసు కూడా ఇవ్వకుండా ప్రభుత్వం ఏకపక్షంగా ఆ పదవి నుండి తొలగించిందని ధర్మాసనం పేర్కొంది. ప్రభుత్వం అకాస్మాత్తుగా ఎటువంటి నోటీసు జారీ లేదా నిర్ధిష్టమైన కారణాలు లేకుండా ఆమెను పదవి నుండి తొలగిస్తూ ఈ నెల 8వ తేదీన 483 జీవోను జారీ చేయడాన్ని హైకోర్టు తప్పుపట్టింది. జీవో అమలును నిలిపివేస్తూ న్యాయమూర్తి జస్టిస్ బి విజయ్‌సేన్‌రెడ్డి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. కాగా చైర్‌పర్సన్‌గా పిటీషనర్‌ను నియమిస్తూ ఈ ఏడాది ఫిబ్రవరి 4వ తేదీన ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసిందని, అయితే ఎలాంటి నోటీసు ఇవ్వకుండా, సంజాయిషీ కోరకుండా ఏపక్షంగా పదవి నుండి తొలగించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఆమె తరపు న్యాయవాది వాదించారు. ఈ వాదనతో ఏకీభవించిన హైకోర్టు జీవోను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు ఇచ్చింది. రెండు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు ఇచ్చింది.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ, ఎర్ర సత్యనారాయణ తదితరులు

## బిసిలకు 50 శాతం టిక్కెట్లు ఇవ్వాల్సిందే

### రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** బిసిలకు అన్నిపార్టీలు జనాభా దామాషా ప్రకారం 50శాతం టికెట్లు ఇవ్వాలని లేకుంటే ఆయా పార్టీలను చిత్తుగా ఓడిస్తామని, బిసి ముఖ్యమంత్రి ప్రకటించే పార్టీని వెన్నుండి గెలిస్తామని బిసిసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య అన్నారు. ఈ మేరకు శనివారం బిసి సంక్షేమసంఘం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ ఆధ్వర్యంలో కాచిగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి పార్టీ పార్టీలు తమ మేనిఫెస్టోలో బిసిల కులగణన, రాజకీయ దామాషా ప్రకారం రిజర్వేషన్లు, బిసి మంత్రిత్వశాఖ, దమాషా ప్రకారం బడ్జెట్ కేటాయింపు వంంటిఅంశాలను చేర్చాలన్నారు. లేనిపక్షంలో ఆయా పార్టీలకు వ్యతిరేకంగా గ్రామగ్రామాన ప్రచారం చేసి చిత్తుచిత్తుగా ఓడిస్తామన్నారు. 75ఏళ్ల చరిత్రలో 15మంది ముఖ్యమంత్రులు మారినా 60శాతంకుపైగా ఉన్న బిసిలకు ముఖ్యమంత్రి పదవి రాకపోవడం రాజకీయ పార్టీలు బ్యాధులు కారా అని ప్రశ్నించారు.అలాగే ఆదివారం జరిగే రాష్టసదస్సులో చర్చించి ఎన్నికల్లో అనుసరించాల్సిన విధివిధానలపై భవిష్యత్ కార్యచరణ ప్రకటిస్తామని కృష్ణయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్య నారాయణ, కోలా జనార్దన్, సుధాకర్ ముదిరాజ్, నందగోపాల్, అంజి, పైతాని ప్రసాద్, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల ఉసురు ప్రభుత్వానికి కొడుతుంది!

### ● భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** నిరుద్యోగుల్లారా బతికి సాదిద్దాం తలితండ్రులకు కడుపుశోకం పెట్టకండి అంటూ భువనగరి ఎంపి స్టార్ కాంపైనర్ కొమటిరెడ్డి వెంకటరెడ్డి హితవు చెప్పారు. గ్రూప్ -2 వాయిదా వేయడంతో వరంగల్ జిల్లా ప్రవళిక ఆత్మహత్య చేసుకోవడం పట్ల ఆయన తీవ్ర దిగ్ర్భాంతికి గురిచేసింది. ఇది ముమ్మాటికి ప్రభుత్వ అని ఆయన అన్నారు. ఆమె కుటుంబంకు కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కొమటి వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. ఉద్యోగాలు కావాలని నిరుద్యోగులు చనిపోతుంటే ఈ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వుందని ఆరోపించారు. నీళ్ళు నిధులు నియామకాల కోసం జరిగిన తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగాల కోసం నిరుద్యోగులు నేటికి చనిపోతున్నారు. ఉద్యోగాల కోసం యువకులు పిచ్చోళ్ళలాగా కుటుంబాలకు దూరమై తిరుగుతున్నారు. నిరుద్యోగులు రెండు నెలలు ఓపిక పట్టాలని ఆయన కోరారు.

**టిఎస్‌పిఎస్ అవినీతిపై సిబిఐ విచారణ జరపాలి: మాజీమంత్రి రేణుకాచౌదరి**

బంగారు తెలంగాణ అంటూ పిల్లల బతుకు నాశనం చేస్తున్న కెసిఆర్ ఖబర్దార్ జాగ్రత్తగా వుండు అంటూ కేంద్ర మాజీ మంత్రి రేణుకచౌదరి హెచ్చరించారు. శనివారం గాంధీ భవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు పార్టీ పేరును మార్చి తన జాతకం,గోత్రం మార్చుకున్నాడని ఆమె ఎద్దేవా చేశారు. టిఎస్‌పిఎస్ అవినీతిపై సిబిఐ విచారణ జరుపాలని ఆమె కోరారు. మేం అధికాంలోకి రాగానే టిఎస్ పిఎస్‌సిపై విచారణ జరిపిస్తాం అని అన్నారు. ప్రజారక్షకులుగా వుండాల్సిన పోలీసులకు మనసులేదా ప్రభుత్వానికి తొత్తులుగా ఉంటూ విద్యార్థులను చావబాదుతున్నారు అని ఆమె ఆరోపించారు. విద్యార్థుల ప్రణాలకి విలువలేదా అని రేణుక ప్రశ్నించారు. మాటలు మాట్లాడటానికి జిఎస్‌టి లేదు కనుక చంద్రశేఖర్‌రావు ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇది పనికిమాలిన ప్రభుత్వం. ఐటి కింగ్ కెటిఆర్ పేపర్ల లీకేజీకి బాధ్యత వహించాలి అని అన్నారు.

**ప్రవళిక ఇంటికి వెళ్లడానికి మంత్రులకు సమయం లేదు : మల్లు రవి**

బిఆర్ఎస్ పాలకులు ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని ఇంటికి వెళ్ళి ఓదార్చుడానికి సమయం చిక్కలేదు కానీ మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎంపికై 13 సంవత్సరాలు మంత్రిగా పనిచేసిన పొన్నాల లక్ష్మయ్య కాంగ్రెస్ కు రాజీనామా చేయడంతో వెళ్ళి కలిశారు. బిఆర్ఎస్ మంత్రులు అదనపు ముఖ్యమంత్రులు హరీష్‌రావు, కెటిఆర్ ఎందుకు ప్రవళిక ఇంటికి వెళ్ళలేదు. నిరుద్యోగ యువత ఆత్మహత్య చేసుకొనే పరిస్థితి దాపురించింది. పాలకులు ప్రజలను పట్టించుకోవడంతో దిక్కులేని అనాథలుగా మారింది. తెలంగాణ ప్రభుత్వం ఎన్ని ఉద్యోగాలు ఇచ్చిందో శ్వేత పత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

**ప్రజల బాగోగులను పట్టించుకోని ప్రభుత్వం : కిరణ్‌కుమార్‌రెడ్డి**

ప్రభుత్వంకు కాళేశ్వరం, పిఆర్ఎల్ఐ , సెక్రటేరియట్ వంటి కమిషన్లు వచ్చే నిర్మాణాలపై ఉన్న శ్రద్ధ నిరుద్యోగులకు ఉద్యోగ వసతి కల్పించంలో లేదు అని టిపిసిసి ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు.ప్రవళికను అనేక మార్లు గ్రూప్ -2 రద్దుచేసి ప్రభుత్వం హత్య చేసింది. నిరుద్యోగలు పదే పదే వాయిదా వేసిన పరీక్షల కోసం కోచింగ్ సెంటర్లలో శిక్షణ తీసుకోవడంతో తలితండ్రులకు ఆర్థికంగా భారంగా మారి ఆవేదనతో చని పోతున్నారు. ప్రభుత్వం టిఎస్‌పిఎస్ కారణంగా చనిపోయిన బాధితులకు ఎక్సెగ్రేషియా చెల్లించాలి.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పొన్నం ప్రభాకర్

## ఎన్నికల కోసమే హుస్నాబాద్‌ను వాడుకుంటున్న సిఎం కెసిఆర్

### నిరుద్యోగి ప్రవళికది ఆత్మహత్య కాదు.. ప్రభుత్వ హత్య

### కరీంనగర్ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్‌గౌడ్

**హుస్నాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కెసిఆర్ సెంటిమెంట్‌కు ఈక్వల్‌గా హుస్నాబాద్ నియోజకవర్గాన్ని ఎందుకు డెవలప్ చేయ లేకపోయారో ఈ ప్రాంత ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉం దని కరీంనగర్ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. శనివారం పట్టణకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండుసార్లు ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్ని కల సెంటిమెంట్ కోసమే హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రాన్ని వాడుకుం టున్నారని మండిపడ్డారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు తోడుదొంగలని, వారి చ్చిన హామీలు అమలు చేయకుండా వారి వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే పరస్పరం విమర్శలు చేసుకుంటున్నారని ఆరోపించారు.

గౌరవెల్లి ప్రాజెక్టు విషయానికి వస్తే 2014కు ముందే 70శాతం పనులు పూర్తయ్యాయని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకున్నారని, ఇక ప్రత్యేక తెలంగాణ ఏర్పడి టిఆర్ఎస్ ప్రభుత్వం పాలనా పగ్గాలు చేపట్టి 10 యేళ్ల గడుస్తున్నా ప్రాజెక్టు పనులు పూర్తి చేయలేకపోవడం సిగ్గుచేటన్నారు. అటు కేంద్రంలో ఇటూ రాష్ట్రంలో బిజెపి, బిఆర్ఎస్ తోడుదొంగలని ప్రజలందరికి తెలిసిపోయిందని ఇక వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఈ పార్టీలకు బుద్ధి చెబుతారన్నారు. టిఎస్‌పిఎస్‌సిలో నెలకొన్న అవకతవకలతో మనోవేదనకు గురైన విద్యార్థిని ప్రవళికది ఆత్మహత్య కాదని ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్యే అన్నారు.

## పూల ధరలకు రెక్కలు.. కిలో బంతి రూ.300

### చేమంతులు రూ.500

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** బతుకమ్మ, దసరా పండుగుల నేపధ్యంలో పూల ధరలకు రెక్కలొచ్చాయి. బతుకమ్మ పండగ నేపధ్యంలో ప్రస్తుతం సామాన్యులకు అందనంత దూరంగా పూల రేట్లు పెరిగాయి. వర్షాభావం కారణంగా దిగుమతి లేకపోవడంతో గునుగు, తంగేడు, బంతి, చేమంతి తదితర పూల ధరలు పెరిగాయి. హోల్‌సేల్ మార్కెట్‌కు డిమాండ్‌కు తగినట్లుగా పూలు రాకపోవడంతో బంతి, చామంతి పూల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. నాలుగు రోజుల క్రితం వరకూ కిలో బంతిపూలు 100 రూపాయల నుండి 120 రూపాయల వరకూ ఉంటే బతుకమ్మ పండుగ ప్రారంభమైన శనివారం నాటి నుంచి కిలో పూలు 260 రూపాయల నుండి 300 రూపాయల వరకూ ధర పలుకుతోంది. కాగా పండుగల సమయం కావడంతో మార్కెట్లో పూలు, పండ్లకు ధరలు భారీగా పెరిగిపోయాయి. అలాగే పూజలకు కావాల్సిన ప్రధాన వస్తువు పువ్వులు. అందుకే వాటికి ఫుల్ డిమాండ్ కన్పిస్తోంది.

హైదరాబాద్‌తో పాటు, రాష్ట్రంలో ఎక్కడ చూసినా పూల మార్కెట్లు శనివారం అన్ని కిక్కిరిసిపోయాయి. ఏ పూలు కొందామన్నా ధరలు ఆకాశాన్నంటాయి. చామంతుల దగ్గర నుండి మల్లెల వరకూ అన్నీ బాగా ప్రియంగా ఉన్నాయి. కిలో చామంతి పూల ధర 500 రూపాయలు పలుకుతున్నాయి. అలాగే బొండు గులాబీ ఏదైనా 559 రూపాయలకు పైనే పలుకుతున్నాయి. ఇక సన్న జాజులు, కనకాబరం అయితే కిలో 600 రూపాయలకు పైనే రేట్లు ఉంటున్నాయి. ఇలా మార్కెట్లు, చివరకు రైతుల బజార్లలో సైతం పూల ధరలను ఒక్కసారిగా పెంచేయడంతో సామాన్యులు బెంబేలెత్తిపోతున్నారు.

## ఆర్టీసి ఉద్యోగుల పదవీవిరమణ వయసు పెంపునకు ప్రతిపాదన

### ఆర్థిక శాఖ నేతృత్వంలో కమిటీ ఏర్పాటు

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ (టిఎస్ఆర్టీసి)లో పనిచేస్తున్న ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును ఏడాది పాటు పొడిగించాలని ఆ సంస్థ యాజమాన్యం ప్రతిపాదించింది. ప్రస్తుతం ఆర్టీసీ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 60 సంవత్సరాలుగా ఉంది. అయితే ఇటీవల ఆర్టీసీని ప్రభుత్వంలోకి విలీనం చేసే బిల్లుకు శాసనసభ, గవర్నర్ ఆమోదించాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు ప్రస్తుతం 61 సంవత్సరాలుగా ఉంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వంలో విలీనం అయిన నేపథ్యంలో ఆర్టీసీ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును కూడా 61 సంవత్సరాలకు పెంచాలని సంస్థ యాజమాన్యం నిర్ణయించింది. ఈ మేరకు దీనికి సంబంధించిన ప్రతిపాదనను రాష్ట్ర సర్కార్‌కు పంపించింది. దీనిపై స్పందించిన ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు నాయకత్వంలో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ సర్వీసులో విలీనంపై విధివిధానాలు, ఉద్యోగుల క్యాడర్ ఖరారుకు సంబంధించి ఈ కమిటీ పలు ప్రతిపాదనలు చేయనుంది. ఈ నేపథ్యంలో ఆర్టీసీ ఉద్యోగుల వయో పరిమితి పెంపు ప్రతిపాదనను ఈ కమిటీకి అందించాలని రవాణా శాఖ ప్రత్యేక కార్యదర్శి ఆర్టీసీ ఎండికి నాలుగు రోజుల క్రితం ఒక లేఖ కూడా రాసినట్లు అధికారవర్గాలు వెల్లడించారు.

## 16 నుంచి ఎడ్‌సెట్ కౌన్సెలింగ్ ప్రారంభం

### 19 వరకు దరఖాస్తు చేసుకోవాలి

### 21, 22న వెబ్‌ఆప్షన్లు.. 29న సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో బీఈడీ కోర్సుల్లో చేరడానికి నిర్వహించే ఎడ్‌సెట్-2023 సెకండ్,ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్ రేపటి(సోమవారం) నుంచి ప్రారంభం కానుంది. ఇందుకు సంబంధించిన 19 వరకు దరఖాస్తు చేసుకోవాలని అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ పి రమేష్ బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 16 నుంచి 19 వరకు దరఖాస్తుల స్వీకరణ, సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహిస్తగరు. ఈ నెల 20న అర్హులైన అభ్యర్థుల లిస్టును ప్రకటించి, కరక్షన్స్‌కు అవకాశం కల్పించారు. వెబ్ ఆప్షన్లకు అక్టోబర్ 21, 22 తేదిల్లో అవకాశం కల్పించారు. అక్టోబర్23న వెబ్ ఆప్షన్లకు ఎడిట్ ఆప్షన్స్ అవకాశం కల్పించారు.

అక్టోబర్ 29న సీట్ల కేటాయింపు చేస్తారు. సీటు పొందిన విద్యార్థులు అక్టోబర్ 30 నుంచి నవంబర్ 4 వరకు ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో కాలేజీల్లో చేరాలని రమేష్ బాబు సూచించారు. అక్టోబర్ 30 నుంచి క్లాసులు ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే.

## ఉష్ణోగ్రతలు పెరిగిన నేపథ్యంలో.. తెలంగాణలో రికార్డు స్థాయికి కరెంట్ వినియోగం

### 15149 మెగావాట్లకు చేరిన విద్యుత్ డిమాండ్

### గత యేడాది ఇదే సమయానికి 9215 మెగావాట్ల వినియోగం

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** తెలంగాణలో రోజు రోజుకూ పగటి పూట ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ వినియోగం భారీగా పెరిగింది. రికార్డు స్తాఇలో విద్యుత్ వినియోగం నమోదయ్యింది. గత కొన్ని రోజులగా రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు క్రమేపీ పెరుగుతున్నాయి. తెలంగాణలో వాతావరణంలో మార్పులు చోటు చేసుకోవడంతో పగటి పూట ఉష్ణోగ్రతల్లో పెరుగుదల నమోదవుతోంది. సాధారణం కంటే మూడు నుండి నాలుగు డిగ్రీల వరకూ ఎక్కువగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రాష్ట్రంలో సాధారణ ఉష్ణోగ్రతలు 31 నుండి 33 డిగ్రీలు ఉండాల్సి ఉండగా, ప్రస్తుతం 36 డిగ్రీలుగా నమోదవుతున్నాయి. ఈ నేపథ్యంలో గత 15 రోజులుగా విద్యుత్‌కు డిమాండ్ క్రమంగా పెరుగుతూ వస్తోంది. అత్యధికంగా ఈ నెల 13వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా 15149 మెగావాట్ల మేర విద్యుత్ వినియోగం జరిగింది. అదే గత ఏడాది ఇదే సమయానికి కేవలం 9215 మెగావాట్ల మేర విద్యుత్ వాడకం నమోదుకావడం విశేషం. ఈ నెల 1వ తేదీన 12540 మెగావాట్ల విద్యుత్ వినియోగం జరగ్గా, 2వ తేదీన 11861 మెగావాట్లు, 3వ తేదీన 12590 మెగావాట్లు, 4వ తేదీన 13669 మెగావాట్లు, 5వ తేదీన 14351 మెగావాట్లు, 6వ తేదీన 14560 మెగావాట్లు, 7వ తేదీన 14799 మెగావాట్లు, 8వ తేదీన 14448 మెగావాట్లు, 9వ తేదీన 14898 మెగావాట్లు, 10వ తేదీన 15005 మెగావాట్లు, 11వ తేదీన 15266 మెగావాట్లు, 12వ తేదీన 15139 మెగావాట్లు, 13వ తేదీన 15149 మెగావాట్ల మేర తెలంగాణ వ్యాప్తంగా విద్యుత్ వినియోగం రికార్డయింది.

## బిసి కులాల మేనిఫెస్టోను అన్ని పార్టీలు అమలు చేయాలి



బిసిల సమస్యలపై, అభివృద్ధి చర్యలపై మేనిఫెస్టో రూపంలో రూపొందించి విడుదల చేస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్

### ● బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** తెలంగాణ ఎన్నికల నేపథ్యంలో బిసి సంక్షేమ సంఘం రాజకీయ పార్టీలకు అల్టిమేటం జారీ చేశారు. బిసిల సమస్యలు, వారి అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు మేనిఫెస్టో రూపంలో రూపొందించి విడుదల చేశారు. రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బిసిల సమగ్రవిద్య, ఉద్యోగ, ఆర్థిక, సామాజిక, రాజకీయ వాటా హక్కుగా సాధించేందుకు రూపొందించిన బిసి కులాల మేనిఫెస్టో 2023ను బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ విడుదల చేశారు. ఈ మేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మేనిఫెస్టో విడుదల చేసిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి ఒక్క బిసి వ్యక్తి సిఎం కాలేదని అధికారంలోకి వస్తే బిసి సిఎం చేస్తామని అన్ని పార్టీలు హామీ ఇవ్వాలన్నారు. ఏ పార్టీకి ఆ పార్టీ మేనిఫెస్టో వారే రాసుకుంటే బిసిల బతుకులు ఎలా మారుతాయి.. ఎలా అభివృద్ధి అవుతారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కుల్కచర్ల శ్రీనివాస్, విక్రంగౌడ్, శ్యాం కురుమ తదితరులు పాల్గొన్నారు.

**రేవంత్‌రెడ్డి అహంకారం వీడాలి**

పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి తనభాషను మార్చుకుంటే మంచిదని, అగ్ర కుల అహంభావంతో ఎస్సీ ఎస్టీ, బిసిలపై అనుచితంగా కించపరిచే విధంగా మాట్లాడితే ఉరుకునేది లేదని జాజుల మండిపడ్డారు. పొన్నాలపై రేవంత రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. అగ్ర కులాలు, ముఖ్యంగా రెడ్డి సమాజికవర్గానికి చెందిన వారు పార్టీ మారితే చడీచప్పుడు చేయని రేవంత్‌రెడ్డి బిసిల విషయంలో అందుకు విరుద్ధంగా అనుచితమైన వాఖ్యలు చేయడం సరికాదన్నారు. తనమాట తీరు మార్చుకోకపోతే బిసిల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

## ప్రవళిక ఆత్మహత్య కాదు.. ప్రభుత్వ హత్య!

### సిపిఐ, బిఎస్‌పి నేతలు కూనంనేని, ఆర్ఎస్ ప్రవీణ్

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** నిరుద్యోగ యువతి ప్రవళికది ఆత్మహత్య కాదని.. అది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. ఈ ఘటన అత్యంత విశాదకరమన్నారు. ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు ఆలస్యం అవుతుండటంతో వాటి కోసం పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతీయువకులు నిరాశనిస్పృహలకు లోనైతున్నారని ఆత్మహత్యల దిశగా అడుగులు వేయడం బాధాకరమన్నారు.

దీనికి ప్రభుత్వం టీఎస్‌పీఎస్సీ నిర్లక్ష్యమే కారణమని కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆత్మహత్య చేసుకున్న యువతీ కుటుంబానికి రూ. కోటి నష్టపరిహారం అందించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కూనంనేని డిమాండ్ చేశారు.

ప్రవళిక ఆత్మహత్యకు సీఎం కేసీఆర్‌దే బాధ్యత అని బీఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. వరంగల్ జిల్లాకు చెదిన నిరుద్యోగి ప్రవళికది ఆత్మహత్య కాదని.. ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని మండిపడ్డారు. కేసీఆర్ చేతకానితనంతో టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీలు, పరీక్షల వాయిదాలతో నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

నిరుద్యోగ యువతి ప్రవళికది ఆత్మహత్య కాదని.. ముమ్మాటికీ అది ప్రభుత్వ హత్యేనని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) పేర్కొంది. గ్రూప్-2 పరీక్ష వాయిదా పడటంతో మనస్థాపానికి గురైన యువతి ఆత్మహత్య చేసుకున్నదని సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు అన్నారు. ఆత్మహత్య చేసుకున్న యువతి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పొన్నాల ఇంటికి వెళ్లి కలిసి రావడానికి టైం ఉన్న మంత్రి కేటీఆర్‌కు ఆత్మహత్య చేసుకున్న యువతీ ఇంటికి వెళ్లడానికి సమయం లేదా అని వారు ప్రశ్నించారు.

## ఎకరానికి రూ. కోటి కెసిఆర్ ఎలా సంపాదిస్తున్నారు?

### కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కెసిఆర్ ఫామ్‌హౌజ్ వ్యవసాయం చేస్తూ ఏకరానికి కోటి రూపాయలు సంపాదిస్తున్నట్లు చెబుతున్నప్పటికి, ఎలా వస్తున్నాయో ఇప్పటి వరకు చెప్పలేదని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి ఆరోపించారు. నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో నిర్వహించిన రైతు సదస్సులో పాల్గొన్ని మాట్లాడుతూ దేశానికి ప్రధాన మంత్రిగా నరేంద్రమోడి అధికారంలో వచ్చిన తర్వాత అనేకమార్పులు తీసుకు వచ్చినట్లు తెలిపారు. వ్యవసాయ, పారిశ్రామిక, ఉత ్పత్తి, విదేశీ విధానం, దేశంలో మౌళిక వసుతుల కల్పన లాంటి అనేక అంశాల్లో గత తొమ్మిదిన్నరేళ్లుగా అభివృద్ధిని మనం గుర్తు చేసుకోవాలన్నారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత లక్షా20వేల కోట్ల రూపాయలు తెలంగాణలో రహదారుల కోసం వెచ్చినట్లు తెలిపారు. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలో గతంలో కరెంట్ కోత ఉండేదని, ఇప్పుడు ఏ రాష్ట్రంలో విద్యుత్ కోతలేవన్నారు. వ్యవసాయ, పారిశ్రామికరణ రంగాలకు సరిపోను కరెంట్ భారత దేశంలో ఉందన్నారు.

ఉత్తరభారత్ నుంచి దక్షిణ భారత్ వరకు పవర్ గ్రిడ్ ఏర్పాటు చేసిందన్నారు. కేంద్రం తెలంగాణలో కూడా ఎన్‌టిపిసి ప్రాజెక్టుకు మోదీ శంకుస్థాపన చేసిన దాన్ని జాతికి అంకితం చేశారన్నారు. నీటిపై సోలార్ పవర్ ప్లాంట్‌ను తెలంగాణలో మోదీ ప్రారంభించి జాతికి అంకితం చేసినట్లు తెలిపారు. ఒకప్పుడు డబ్బులు ఇచ్చ ్చినా ఎరువుల కోసం రాత్రింభవళ్లు క్యూలైన్‌లో ఉండాల్సి న వచ్చేందని, తెల్లవారు జాము 4గంటల వరకు రైతులు చెప్ప ్పులు క్యూ పెట్టి వారన్నారు. ఈపరిస్థితి మారిందన్నారు. రైతులకు సరిపోను ఎరువులు కేంద్ర ప్రభుత్వం సమకూర్చుతుందన్నారు. యూరియా వాడితే భూమి దెబ్బతింటుందని భావించి నీమ్కోటెడ్ యూరియాను కేంద్రం అందుబాటులోకి తీసుకువచ్చిం దన్నారు. 250 రూపాయలు ఒక బస్తాకు రైతు ఇస్తే కేంద్ర ప్రభుత్వం దాదాపు రెండువేల వరకు సబ్సిడి భరిస్తుందన్నారు. ఒక ఏకరానికి ఒక ఏడాది మోదీ 20వేల రూపాయలు సబ్సిడి ఇస్తుందన్నారు. తెలంగాణలోని రామగుండంలో ఎరువుల ప్యాక్టరీని పునరుద్ధరించి ప్రధాన మోదీ స్వయంగా ప్రారంభించగా, ముఖ్యమంత్రి కెసిఆర్ మాత్రం పామ్‌హౌజ్‌లో నిద్రపోయినట్లు తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ కొడుకును ముఖ్యమంత్రి చేయాలనే ఆలోచన ఉన్నట్లు దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయం బాగుపడాలంటే సాగునీరు రావాలి, తెలంగాణ ఉద్యమమే నీళ్లు, నిధులు నియమా

కాల మీద పోరాటం జరిగిందన్నారు. కెసిఆర్ ముఖ్యమంత్రి అయిన తరువాత ప్రాణిహిత చేవేళ్లను రీడిజైనింగ్ పేరుతో 30వేలకోట్ల బడ్జెట్‌ను లక్షా50వేల కోట్లకు తీసుకువెళ్లినట్లుచెప్పారు. అంత చేస్తే ఆ.ప్రాజెక్టుకు పిసిబిలిటి లేదన్నారు. కరెంట్ బిల్లులు కట్టలేని పరిస్దితి వచ్చే నీళ్లకు, పండే పంటకు పొంతన లేదన్నారు. స్వయంగా ముఖ్యమంత్రే పామ్‌హౌజ్‌లో ఇంజనీరింగ్ మారి ఇష్టారాజ్యంగా ప్రాజెక్టులు చేపట్టి తెలంగాణను ముంచినట్లు తెలిపారు.

తెలంగాణలో 11 ప్రాజెక్టులు డబ్బులు లేకుండా పూర్తి కాలేక అసంపూర్తిగా నిలిచిపోయినట్లు వివరించారు. ఈ11 ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించినట్లు చెప్పారు. 2014లో రైతుల నుంచి దాన్యం సేకరణ కోసం యూపిఏ నేతృత్వంలో 3,400కోట్లు ఖర్చు చేయగా, నరేంద్రమోడీ ప్రధాన మంత్రి అయిన తరువాత 26వేల కోట్లు ఖర్చు పెట్టి రైతుల పంట ఉత్పత్తులను కొంటున్నట్లు తెలిపారు. పంటకు కనీస మద్దతు ధర ధాన్యంకు 60 నుంచి 80శాతం పెంచిన ఘనత మోదీ ప్రభుత్వానిదేదన్నారు. రైతు ఆదాయం రెట్టింపు చేసే క్రమంలో కేంద్రం అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. రైతులు మోడీ ప్రభుత్వాన్ని ఆదరించాల న్నారు. ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కెటిఆర్‌కు హార్వర్డ్ యూనివర్సిటీ ఆహ్వానం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 13:** తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అరుదైన ఆహ్వానం అందింది. 2024 ఫిబ్రవరిలో జరగనున్న ఇండియా కాన్ఫరెన్స్‌లో ప్రసంగించాలని హార్వర్డ్ యూనివర్సిటీ నుంచి ఆయనకు ఆహ్వానం అందింది. ఇండియా రైసింగ్-బిజినెస్, ఎకానమీ, కల్చర్ థీమ్‌తో ఈ సదస్సు నిర్వహించనున్నారు. హార్వర్డ్ యూనివర్సిటీ ఆహ్వానంపై మంత్రి కెటిఆర్ సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ అభివృద్ధి విధానాలను వివరించేందుకు మంచి అవకాశమని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వెయ్యిమందికి పైగా వ్యాపారవేత్తలు, ఇతర ప్రముఖులు ఈ సదస్సుకు హాజరుకానున్నారు. కాగా, హార్వర్డ్ ఆహ్వానం కెటిఆర్‌కి ఇదే మొదటిది కాదు. గతంలో కూడా ఆయనకు ఆ ప్రఖ్యాత యూనివర్సిటీ నుంచి కాన్ఫరెన్స్‌లలో పాల్గొనేందుకు ఆహ్వానాలు అందాయి.

## ఉప్పుడు బియ్యంపై ఎగుమతి సుంకం పొడిగింపు

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** ఉప్పుడు బియ్యంపై ఎగుమతి సుంకం వసూలు గడువును మరోసారి పొడిగిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు దీనికి సంబంధించి ఉప్పుడు బియ్యంపై 20 శాతం మేర వసూలు చేస్తున్న ఎగుమతి సుంకాన్ని కేంద్ర ప్రభుత్వం 2024 మార్చి 31వ తేదీ వరకూ పొడిగించింది. దేశంలో తగినన్ని నిల్వలు ఉండటంతోపాటు, వాటి ధరలను అదుపులో ఉండాలన్న లక్ష్యంతో ఈ ఏడాది అగస్టు 25వ తేదీన 20 శాతం మేర ఎగుమతి సుంకాన్ని విధించింది. బాస్మతియేతర బియ్యం రకాలన్నింటిపైనా కేంద్రం ఆంక్షలు విధించింది. ఇందులో భాగంగా ఉప్పుడు బియ్యంపై ఎగుమతి సుంకాన్ని వసూలు చేస్తుండగా, ఈ గడువు ఈనెల 16వ తేదీతో ముగియబోతోంది. ఈ నేపథ్యంలో ఎగుమతి సుంకం వసూళ్లను మార్చి నెలాఖరు వరకూ పొడిగింది.

## రూ.48.32 కోట్ల నగదు, రూ.4.72 కోట్ల మద్యం, రూ.2.48 కోట్ల డ్రగ్స్, రూ.17.50 కోట్ల బంగారం, వెండి నగల జప్తు

### ఎన్నికల సందర్భంగా కొనసాగుతున్న దాడులు

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల హడావిడి మొదలవడంతో అక్రమ నగదు తరలింపు, బంగారం స్మగ్లింగ్, మద్యం పంపిణి, డ్రగ్స్ సరఫరా విషయంలో ఐటితో పాటు పోలీసు, ఇతర సర్కారీ విభాగాల అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా వరుసగా జరుపుతున్న దాడులు రాజకీయ వర్గాలతో పాటు వ్యాపార వర్గాలను హడలెత్తిస్తున్నాయి. జంట నగరాలతో పాటు శివారు ప్రాంతాలు, ఇతర పట్టణాలలో దాడులు ఎక్కువగా జరుగుతున్నాయి. ఇప్పటి వరకు ఆదాయపు పన్ను శాఖ అధికారులతో పాటు పోలీసు, ఇతర సర్కారీ విభాగాలు నిర్వహించిన దాడుల్లో 48 కోట్ల 32 లక్షల 99 వేల 968 రూపాయల నగదు, నాలుగు కోట్ల 72 లక్షల 52 వేల 850 రూపాయల మద్యం, సారా తయారీకి వాడే బెల్లం జప్తు చేశారు. దీంతో పాటు రెండు కోట్ల 48 లక్షల 96 వేల 710 రూపాయల గంజాయి, 17 కోట్ల 50 లక్షల ంరెండు వేల 116 రూపాయల బంగారు, వెండి నగలు జప్తు చేశారు. దీంతో పాటు కోటీ 90 లక్షల 80 వేల 553 రూపాయల కంప్యూటర్లు, బియ్యం, చీరలు, ఇతర వస్తువులను కూడా జప్తు చేశారు.

# నవరాత్రి బ్రహ్మోత్సవాలకు 'అంకురార్పణ'

## నేటి రాత్రి తొలిగా పెద్దశేషవాహనం



బ్రహ్మోత్సవాలకు సేనాధిపతి పర్యవేక్షణ

**తిరుమల, అక్టోబరు 14ప్రభాతవార్త ప్రతినిధి:** శేషాచలం కొండల్లో సప్తగిరుల్లో కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి నవరాత్రి బ్రహ్మోత్సవాలకు శనివారం రాత్రి అంకురార్పణతో శ్రీకారం చుట్టారు. ఈఏడాది అధికమాసం రావడంతో శనివారం నుండి 23వతేదీ సోమవారం వరకు తొమ్మిదిరోజులపాటు నల్లనయ్యకు మలివిడత నవరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి.

ఈ ఉత్సవాలకు శనివారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది. సాయంత్రం నిత్య కైంకర్యాలన్నీ పూర్తిచేసుకున్న తరువాత రాత్రి 7గంటలకు శ్రీనివాసుడి సర్వసేనాధిపతి విశ్వక్సే నుడు ఆలయం నుండి వెలుపలకు వచ్చి నాలుగు మాఢవీధుల్లో ఊరేగుతూ ఏర్పాట్లను పర్యవే క్షించారు. వైఖానస ఆగమంలోని క్రతువుల్లో అంకు రార్పణం, బీజావాహనం అత్యంత ముఖ్యమైంది.

ఏదైనా ఉత్సవం నిర్వహించే ముందు అది విజయ వంతం కావాలని కోరుతూ స్వామివారిని ప్రార్ధిం చేందుకు అంకురార్పణ నిర్వహిస్తారు. శనివారం రాత్రి 7గంటల నుండి 9గంటలవరకు సేనాధిపతిని వసంతమండపానికి వేంచేపుచేసి అక్కడ మృత్సం గ్రహణం, ఆస్థానం నిర్వహించారు. ఆ తరువాత పవిత్ర మండపంలోని యాగశాలలో వైదిక కార్యక్ర మాలు చేపట్టారు. భూమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి పుట్టమన్ను సేకరించి సుగంధ ద్రవ్యాలను నాటారు. నవధాన్యాలకు మొలక లొచ్చేవరకు నీరుపోస్తారు. అంకురాలను ఆరోపింప జేయడాన్ని "అంకు రార్పణం" అనే భావిస్తారు.

ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్న జీయర్ స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ శ్రీహరి, ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, సివిఎస్‌ఒ నరసింహకిశోర్, విఎస్‌ఒలు గిరిధర్, బాలిరెడ్డి, ఆలయ ఏవిఎస్‌ఒ మనోహార్, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

**నేటి రాత్రి పెద్దశేషవాహనం:**

తొమ్మిదిరోజుల పాటు ఏడుకొండల్లో కన్నుల పండువగా జరిగే నవరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆదివారం రాత్రి 7గంటలకు తొలివాహనంగా పెద్దశేషవాహనసేవ జరుగుతుంది. ఏడుతలల శేషునిపై దేవదేవుడు ఆలయ మాఢవీధుల్లో ఊరేగనున్నారు.

## మనం కోరుకున్న తెలంగాణ ఇది కాదు

**ప్రధాని మోడీ అధికారంలోకి వచ్చాక అనేక మార్పులు**

**రూ.1.20 లక్షల కోట్ల తెలంగాణలో రహదారుల కోసం వెచ్చించారు: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**

**ప్రజల కొంప ముంచిన చేపల పులుసు: బండి సంజయ్**

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** మన కోరుకున్న తెలంగాణాకు పూర్తి విరుద్ధంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. శనివారం నాంపల్లి ఎగ్జిబిషన్‌గ్రౌండ్ నిర్వహించిన రైతు సదస్సులో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో పాటు రైతు సంక్షేమశాఖ సహాయ మంత్రి కైలాష్‌చౌదరి, ఎంపి బండి సంజయ్‌తో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు సదస్సులో కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ సలహాదారు వెదెరె శ్రీరామ్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ, పారిశ్రామిక, ఉత్పత్తి, విదేవీ విధానం, దేశంలో మౌలిక వసతుల కల్పనలాంటి అనేక అంశాల్లో గత తొమ్మిదేండ్లుగా జరిగిన అభివృద్ధిని మనం గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. మోడి అధికారంలోకి వచ్చిన తరువాత లక్షా 20 వేల కోట్ల రూపాయల తెలంగాణలో రహదారు కోసం వెచ్చించారన్నారు. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో గతంలో కరెంటు కొరత ఉండేది. ఇప్పుడు ఏ రాష్ట్రంలో విద్యుత్ కోతలు లేవని, వ్యవసాయ, పారిశ్రామిక రంగాలకు సరిపోను కరెంటు ఈ దేశంలో ఉందన్నారు. తన కొడుకును ఎలా ముఖ్యమంత్రి చేయాలన్నదే తపన తప్ప తెలంగాణ అభివృద్ధి మీద కెసిఆర్‌కు చిత్తశుద్ధి లేదన్నార. వ్యవసాయం బాగుపడలాంటే, సాగునీరు రావాలి, తెలంగాణ ఉద్యమమే నీళ్లు, నిధులు నియామకాల మీద పోరాటం జరిగిందన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు 20వేల కోట్లతో బడ్జెట్ ప్రతిపాదనలతో ఉన్న ప్రాజెక్టును 57 వేల కోట్లు పెంచారన్నారు. ఒక్క పంప్‌హౌజ్‌ను ప్రారంభించి ఎన్నికల ముందు పాలమూరుకు మొత్తం నీళ్ల ఇచ్చినట్లు మభ్యపెడుతున్నారన్నారు. తెలంగాణను కాపాడుకోవాల్సి న బాధ్యత మన మీద ఉందన్నారు.

తెలంగాణలో 11 ప్రాజెక్టులు డబ్బులు లేకుండా పూర్తి కాలేక ఆగిపోయాయయన్నారు. 11 ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇచ్చి ఆదుకుందన్నారు. కేంద్ర ప్రభుత్వం మీద కెసిఆర్ ప్రభుత్వం నిందలు వేయడం తప్ప రాష్ట్ర ప్రభుత్వం చేసింది ఏమీలేదన్నారు. రైతులంతా మోడి ప్రభుత్వాన్ని ఆదరించాలని, అండగా ఉండాలన్నారు. తెలంగాణలో రైతు రాజ్యాన్ని బిజెపి నేతృత్వంలో తీసుకుని వస్తామన్నారు కెసిఆర్ ఫాంహౌజ్‌లో వ్యవసాయం చేస్తూ ఎకరానికి కోటి రూపాయలు సంపాదిస్తున్నాడని, అవి ఎలా వస్తున్నాయో చెప్పాలన్నారు. తన కొడుకును ముఖ్యమంత్రి చేయడం తప్ప, తెలంగాణ ఏమై పోయినా కెసిఆర్‌కు ఏం ఫర్వాలేదు అన్నట్లు వ్యవహరిస్తున్నాడన్నారు.

**ప్రజల కొంప ముంచిన చేపల పులుసు: బండి సంజయ్**

తెలంగణ ముఖ్యమంత్రి కెసిఆర్ రాయలసీమకు పోయి తిన్న చేపల పులుసే తెలంగాణ ప్రజల కొంపం ముంచిందని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్ అన్నారు. చేపల పులుసు, పైల కోసం ఏపికి అమ్ముడు పోయాడన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణాకు 575 టిఎంసిల నీరు రావాల్సి ఉండగా, 299 టిఎంసిలకే అంగీకరించి సంతకం పెట్టి తెలంగాణ ప్రజల నోట్లో మట్టికొట్టాదన్నారు. ఎన్నికల టైమొచ్చింది. పోలింగ్ రోజుల చేపల పులుసును గుర్తు తెచ్చుకోవాలని, పళ్లు పటపట కొరకాలన్నారు. ఓటుతో కెసిఆర్‌కు బుద్ధి చెప్పాలన్నారు. ఓటమిని గిఫ్ట్‌గా ఇవ్వాలన్నారు. ధాన్యం కొనుగోలు టెండర్ల పేరుతో ముఖ్యమంత్రి కార్యాలయం పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడుతుందన్నారు. రూ.500కోట్లు దండుకుని ఎన్నికల్లో ఖర్చు చసేఎందుకు సిద్ధమైందన్నారు. కెసిఆర్ నిర్వాహకం వల్ల ఇప్పటికే రూ.40వేల కోట్ల అప్పులు కూరుకుపోయిన సివిల్ సప్లై కార్పోరేషన్‌ను నిండా ముంచేందుకు కుట్ర జరుగుతుందన్నారు. తక్షణమే టెండర్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

### నోటిఫికేషన్లకు మోకాలడ్డుతూ

## నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుతున్నదే కాంగ్రెస్

**ప్రవళిక ఆత్మహత్యపై రేవంత్‌రెడ్డిది రాజకీయం: కల్వకుంట్ల కవిత**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 13:** ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్లకు మోకాలడ్డుతూ నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుతున్నదే కాంగ్రెస్ పార్టీనే అని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. ప్రవళిక ఆత్మహత్యపై తెలంగాణ పిసిసి అధ్యక్షుడు రాజకీయం చేస్తున్నారని కవిత ఆరోపించారు. రేవంత్‌రెడ్డి విమర్శలను కవిత తిప్పికొట్టారు. బతుకమ్మ చేస్తాము, బాధను కూడా పంచుకుంటామన్నారు. తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను కించపరడచం ఒక కాంగ్రెస్ పార్టీకి మాత్రమే సాధ్యం అని కవిత మండిపడ్డారు. ఆడబిడ్డ ఆత్మహత్య చేసుకుంటే సానుభూతి వ్యక్తం చేయడం పోయి రాజకీయం చేయడం మీ విధానమా? అని కవిత ప్రశ్నించారు. ప్రవళిక ఆత్మహత్య చేసుకోవడం విచారకరమని, ఏ తల్లిదండ్రులకు ఇలాంటి పరిస్థితి రాకూడదని ఆమె పేర్కొన్నారు. నోటిఫికేషన్లకు మోకాలడ్డుతూ నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుతున్నదే కాంగ్రెస్ పార్టీ అని పేరొనకన్నారు. తెలంగాణలో ఏ ఒక ఉద్యోగం నోటిఫికేషన్ జారీ అయినా దాన్ని అడ్డుకోవడానికి కాంగ్రెస్ పార్టీ విశ్వ ప్రయత్నాలు చేసింది వాస్తవం కాదా? అని నిలదీశారు. మీ కుట్రలను బద్దలు కొట్టి లక్షలాది ఉద్యోగాలను భర్తీ చేసిన ఘనత సిఎం కెసిఆర్‌దే అని స్పష్టం చేశారు. చివరికి గ్రూప్2ని వాయిదా వేయాలని మీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీధర్‌బాబు అసెంబ్లీలో డిమాండ్ చేయడమే కాకుండా మీరు కూడా ఎక్స్(ట్విట్టర్)లో డిమాండ్ చేయలేదా? అని ప్రశ్నించారు. శవాల మీద పేలాలు ఏరుకోకుండా మీకు, మీ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య, హత్య చేసిన వాళ్లే ఓదార్చుతున్నట్లు ఉందని మీ వ్యవహార శైలి అని ఎద్దేవా చేశారు. మీ ఆవేదన బూటకం... మీ ఆందోళన నాటకం.. అని కవిత నిప్పులు చెరిగారు.

### సౌత్ ఇండియా షాపింగ్‌మాల్‌లో

## దసరా, దీపావళి బంపర్ డ్రాలు




**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** దసరా, దీపావళి పండగ సీజన్లను దృష్టిలో ఉంచుకుని అన్ని తరాల కుటుంబ సభ్యుల కోసం సౌత్ ఇండియా షాపింగ్ మాల్ అల్ న్యూ ఫెస్టివ్ కలెక్షన్ ఫర్ ఎంటైర్ ఫ్యామిలీ పేరుతో సరికొత్త విక్రయాలకు శుభారంభం చేసింది. దీనికి సంబంధించి శనివారం ఒక ప్రకటనలో ఆయా పండుగల సందర్భంగా అక్టోబరు 7 నుండి నవంబరు 11 వ తేదీ వరకూ లక్కీ డ్రా, బంపర్ డ్రాలను నిర్వహిస్తున్నట్లు సంస్థ తెలిపింది. గతంలో కనీవినీ ఎరుగని రీతిలో అక్టోబరు 28న దసరా బంపర్ డ్రాలో 20 కార్లు, నవంబరు 11న దీపావళి డ్రాలో 15 కార్ల విజేతలను ప్రకటిస్తారు. తెలంగాణలోని సౌత్ ఇండియా షాపింగ్ మాల్ షోరూమ్‌లలో కొనుగోలు చేసిన వారు ప్రతీ 500 కొనుగోలుపై ఒక లక్కీ డ్రా కూపన్‌ను పొందగలరు. అలాగే వీరికి మాత్రమే వర్తించే ఈ స్కీములోన2,500 మంది విజేతలకు 5 కోట్ల రూపాయల విలువైన బహుమతులను ఇవ్వనుంది. వీటిలో లక్కీడ్రాలో 35 ఆల్టో కార్లు, 100 గ్రాముల బరువున్న 600 వెండి గ్లాసులు, 600 టిసిఎల్ 32 టీవలలు, 600 వెట్ గ్రైండర్లు, 665 ఫైర్‌బోల్డ్ స్మార్ట్ వాచీలు ఉన్నాయి. ప్రతీ శనివారం రాత్రి 9 గంటలకు ఖాతాదారుల సమక్షంలో వారి చేతనే వీక్లీ డ్రా తీసి విజేతల పేర్లు ప్రకటించడం జరురుగుతుంది. ఈ సందర్భంగా సంస్థ యాజమాన్యం మాట్లాడుతూ తమ షోరూంలో శారీస్ వేర్, మెన్స్‌వేర్, లడీస్ వెస్టర్న్ వేర్, కిడ్స్ వేర్, చూడీదార్స్, లెహంగాస్, లెగ్గింగ్స్, గౌన్లు, బ్రాండెడ్ లేడీస్ వేర్‌లో లేటెస్ట్ ట్రెండ్‌కి అనుగుణమైన, అద్భుతమైన కలెక్షన్లు అతి తక్కువ ధరకే లభిస్తాయని తెలిపారు.

ఆర్ఎస్ బ్రదర్స్‌లో దసరా, దీపావళి ధమాకా

దసరా, దీపావళి పండుగలను పురస్కరించుకుని అక్టోబరు 7 నుండి నవంబరు 19 వరకూ ఆర్ఎస్ బ్రదర్స్ దసరా, దీపావళజ ధమాకాను నిర్వహిస్తున్నారు. దీనికి సంబంధించి శనివారం సంస్థ ఒక ప్రకటనలో తమ అభిమాన కొనుగోలుదార్లకు వీక్లీ బంపర్ డ్రాల ద్వారా 150 టివిఎస్ జూపిటర్ బైక్‌లను బహుమతులుగా ఇస్తున్నారు. అదేవిధంగా అక్టోబరు 15, 22, 29, నవంబరు 5, 12, 19 తేదీల్లో వచ్చే ఆదివారాల నాడు రాత్రి 9 గంటలకు ఖాతాదారుల సమక్షంలో వారి చేతనే డ్రా తీయించడం ఒక ప్రత్యేకతగా పేర్కొంది. అలాగే 500 రూపాయలు విలువ చేసే ప్రతీ కొనుగోలుపై లక్కీ డ్రా కూపన్ ఇవ్వబడుతుందని వెల్లడించింది. దసరా పండుగకై సరికొత్త కలెక్షన్లలో పట్టుచీరలు, మెన్స్‌వేర్, కిడ్స్‌వేర్ అతి తక్కువ ధరలకే అందిస్తున్నామని తెలిపింది.

## కురుమ కులస్తులకు రాజకీయ ప్రాధాన్యత పెంచాలి

### రాజకీయ పార్టీలకు కురుమ సంఘం నేత, విశ్రాంత పోలీసు అధికారి రమేష్‌కుమార్ వినతి

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు కురుమ కులస్తులకు మరింత పాధాన్యం కల్పించాల ని తెలుగు రాష్ట్రాల కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి, విశ్రాంత పోలీసు అధికారి సి.రమేష్ కుమార్ కోరారు. ఈ విషయంలో బిఆర్ఎస్ అధినేత రాష్ట్ర సిఎం కెసిఆర్ ముందుగా చొరవ తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్రంలో బిసి సామాజిక వర్గంలో ముదిరాజ్ కులస్తుల తరు వాత ఎక్కువ జనాభా కురుమ సామాజిక వర్గంలోనే వున్నారని తెలిపారు. ఎంఎల్ఎ, ఎంఎల్‌సి, ఎంపి టికెట్ల కేటాయింపుల్లో అన్ని రాజకీయ పార్టీలు కురుమ కులస్తు లకు ప్రాతినిథ్యం కల్పించాలని ఆయన కోరారు. ఓబిసి నాయకులు ఈ విషయంలో చొరవ చూపాలని, జనాభా ప్రాతిపదికన కురుమ కులస్తులకు న్యాయంగా చట్టసభ ల్లో వాటా కల్పించేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. కురుమ కులస్తులు గొర్రెలు, మేకల పెంపకం కోసం 500 నుంచి ఆరు వందల కిలోమీటర్ల దూరం వరకు ప్రమాదకరంగా చిట్టడవుల్లో ప్రయాణాలు సాగిస్తూ క్రూరమృగాల దాడులకు గురైన ఉదంతాలు కూడా వున్నాయని ఆయన తెలిపారు. అనేక సందర్భాలలో క్రూర మృగా ల దాడిలో జంతువులతో పాటు వాటికి కాపలాగా వుండే వారు కూడా మరణించిన ఘటనలు వున్నాయని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో కురుమ కులస్తులకు ఉచి త జీవిత బీమా వసతి కల్పించడంతో పాటు గొర్రెలు, మేకలకు కూడా బీమా సౌకర్యం వచ్చేలా చూడాలని, 55 ఏళ్ల పైబడిప కురుమ కులస్తుల వృద్దులకు ఫించన్ సౌ కర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని రమేష్ కుమార్ కోరారు. రాజకీయ పార్టీలు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కురుమ కులస్తులకు న్యాయం జరిగే విధంగా తమ మేనిఫెస్టోలో ఈ విషయాలను పొందుపరచాలని ఆయన డిమాండ్ చేశారు.

### మహాలయ అమావాస్య పూజల కోసం

## భారీగా భక్తజనం

### విద్యుత్ సరఫరాకు అంతరాయం, సెల్‌ఫోన్ వెలుగుల్లో పూజలు



రాహుకేతుదోష నివారణ మండపం వద్ద భక్తుల నిరీక్షణ

**శ్రీకాళహస్తి, అక్టోబరు 14 ప్రభాతవార్త:** 'దేశ నలుమూలల నుంచి శివభక్తులు స్వామి అమ్మవార్ల పూజల కోసం ఇక్కడ నిర్వహించే మహిమాన్విత రాహు కేతుదోష నివారణ పూజలకోసం అమావాస్య రోజులు పూజలు జరుపుకుంటే మంచి జరుగుతుందనే నమ్మకంతో భక్తులు ఆదివారం తండోపతండాలుగా కదలి వచ్చారు. ఓ వైపు వేసవి ఎండలు దడపుట్టిస్తున్నా లెక్క చేయక కదలి వచ్చారు. దాంతో ఆలయంలో ఎటు చూసినా శివనామ స్మరణతోపునీతమైంది. అయితే ఉదయం సుమారు గంటకు పైగా విద్యుత్ సరఫరా లేకపోవటంతో జనం తల్లడిల్లారు.

సెల్‌ఫోన్ వెలుగులో భక్తులు పూజలు జరిపించుకునే దుస్థితి చోటు చేసుకుంది. అన్ని రాహుకేతుదోష నివారణ పూజల కోసం బారులు తీరారు. ఓ వైపు వేసవిని మరిపిస్తూ ఎండలు దడపుట్టిస్తుండగా, మహాలయ అమావాస్య సందర్భంగా తరలి వచ్చిన జనంతో ఆలయం కిట కిట లాడింది. దళారులు తమ ఇష్టారాజ్యంగా దండుకోగా జేబు దొంగలు తమ చేతి లాఘవంతో భక్తుల డబ్బులను దండుకున్నారు.

శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తి శ్రద్దలతో వచ్చే భక్తులకు బస సదుపాయాలు ఓ సమస్యగా మారగా శని, ఆదివారాల్లో పొద్దుపోయాక వచ్చే భకస్తులకు తిండికి తిప్పలు తప్పటం లేదు. గతంలో ఇక్కడ చోటు చేసుకున్ననాగపడగల సమస్యలతో చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఇఓ సాగర్‌బాబులు స్వయంగా నాగపడగల పరిస్థితి, అలాగే వచ్చిన భకస్తులకు ప్రసాదాల అందు బాటుకు సంబంధించి పరిశీలించుకున్నారు. అయితే శుక్రవారం రాత్రి నుంచి సునామిలా భక్త జనం శ్రీకాళహస్తి చేరుకున్నారు. దాంతో 'స్వామీ!ఇదేం జనం? ఇదెక్కడి జనంఅంటూ పరిశీలకులు ఆశ్చర్యపోతున్నారు. అయితే ఇక్కడకు వచ్చిన భక్తుల తిప్పలు వర్ణనాతీతంగా మారింది. ఇక్కడి ఆలయం రూపురేఖలు మార్చటానికి భక్తుల సౌకర్యార్థం రూపొందించిన మాస్టర్ ప్లాన్ అమలు అరచేతిలో స్వర్గంగా మారింది.

**సామన్య భక్తుల తిప్పలు:**


శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే సామన్య భక్తులు బస కోసం పడుతున్న తిప్పలు వర్ణనాతీతంగా మారింది. ఇక్కడ రద్దీ రోజుల్లో గదులు వేలరూపాయలు పలుకుతుంటే వచ్చిన సామన్య భక్తులు ఏం చేయాలో దిక్కుతోచని స్థితి చోటు చేసుకుంటుంది. దేవస్థానంకు సంబంధించిన గదులు పరిమితంగా ఉన్నాయి. వాటికి సంబంధించి కూడా సమాచారం లేదు. వాటిల్లో కొందరు అధికారులు, మీడియావారు కొందరు ఆక్రమించుకొని అనుభవిస్తున్నారు. దాంతో ఆటోల డ్రైవర్ల ఇష్టారాజ్యంగా మారింది. లాడ్జిల యజమానులతో కాంటాక్టు పెట్టుకొని నిలువునా దోచుకుంటున్నారు. భక్తుల నుంచి దోచుకకుంటున్న సొమ్మును లాడ్జిల యజమానులు సగం, ఆటోల డ్రైవర్లు సగం అంటూ పంచుకుంటూ నిలువు దోపిడి చేస్తున్నారు. భక్తుల ఆవేదనను పట్టించుకునే దిక్కు లేదు. శనివారం ఉదయం భక్తులు పోలో మని వచ్చారు. రాత్రి 8గంటల తరువాత వచ్చిన వారికి బస చేయటానికి గదుల్లేదు.

నాలుగు మాడావీధుల్లో గదులున్నా రాత్రి అయితే రేట్లు పెంచుకోవచ్చునని భావించిన యజమానులు బ్లాక్ చేసుకున్నారు. సింగిల్ గది రూ.2500లు ఖరారు చేసి దోచుకున్నారు. ఇక వచ్చిన వారికి తిండి కోసం ఉన్న కొన్ని ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లులో కనీసం అల్పాహారం కూడా దొరక్క తిప్పలు పడ్డారు. కనీసం టీ కూడా దొరకని స్థితి. భక్తుల నుంచి ఇబ్బందులు దేవస్థానం అధికారుల దృష్టికితెస్తున్నా ఎందుకో పట్టించు కోవటం లేదు. ఇందులో ఆంతర్యమేమిటో ఆ ముక్కంటీశునికే ఎరుక.



## ప్రమోషన్స్ కోసం పక్కా ప్లాన్

సూపర్‌స్టార్ మహేష్‌బాబు తాజా చినరతం 'గుంటూరు కారం'.. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటోంది.. దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ తెరకెక్కిస్తున్న ఈ మూవీలోచాలా ఏళ్ల తర్వాత సూపర్‌స్టార్ మహేష్‌బాబు మాస్ పాత్ర చేస్తునాననరు. ఆయన కు జోడీగా యువ అందాల భామలు శ్రీలీల, మీనాక్షిచౌదరి నటిస్తున్నారు. థమన్ సంగీతం అందిస్తునాననరు. గుంటూరు కారం మూవీ నుంచి రానున్న దసరా సందర్భంగా ఫస్ట్‌సాంగ్‌నురిలీజ్ చేయనున్నట్టు ఇప్పటికే నిర్మాత నాగవంశీ తెలిపారు.. అవకాశం ఉన్నంతవరకు దసరా కంటే ముందే సాంగ్ వస్తుందని కూడ ఆయనతెలిపారు.. కాగా లేటెస్ట్ వర్గాల సమాచారం మేరకు దసరా నుంచి గుంటూరు కారంకు సంబంధించిన ఫుల్‌గా ప్రమోషన్లపైదృష్టిపెట్టనున్నారని తెలిసింది.. మేకర్స్ ఓ వైపు వేగంగా షూటింగ్ చేస్తూనే మరోవైపు ఒక్కొక్కటిగా సాంగ్స్, టీజర్, ట్రైలర్, ప్రమోషనల్ ఈవెంట్స్‌ను అన్ని కూడా గ్రాండ్‌గా ఫ్యాన్స్, ఆడియెనన్స ముందుకు తీసుకు వచ్చేందుకు ప్లానింగ్‌లో ఉన్నారని తెలిసింది.. ప్రకటించిన విధంగానే రానున్న 2024 సంక్రాంతి సందర్భంగా గుంటూరు కారం మూవీని జనవరి 12న విడుదల చేయబోతున్నారు.



## సాయితేజ్ పవర్‌ఫుల్ ప్రాజెక్టు విశేషాలు

మెగా యంగ్ హీరో సాయిధరమ్‌తేజ్ హీరోగా నటించిన గత రెండు చిత్రాలు తన కెరీర్‌లో ఓ పెద్ద హిట్స్‌గా నిలిచిన సంగత తెలిసిందే. ఈ చిత్రాల తర్వాత తన కెరీర్‌లో 17వ చిత్రాన్ని దర్శకుడు సంపత్ నందితో చేస్తున్న సంగతి తెలిసిందే.. మరి ఈక్రేజీ ప్రాజెక్టు ఓ పవర్‌ఫుల్ మాస్ ప్రాజెక్టుగా తెరకెక్కిస్తూ ఉండగా, మేకర్స్ ఇపుడు ఈ చిత్రం నుంచి ఓ సాలిడ్ అప్‌డేట్‌ను అందించారు. తేజ్‌పై ఓ క్రేజీ లుక్‌ను రివీల్ చేస్తూ ఆదివారం ఉదయం ఓ పవర్‌ఫుల్ ఫస్ట్ హైని రిలీజ్ చేస్తున్నట్టుగా కన్ఫర్మ్ చేశారు.. మేకర్స్ క్రియేట్ చేసిన అట్మొస్ఫియర్‌కి అయితే ఓ మాస్ బ్లాస్ట్ రాబోతున్నట్టుగా తెలుస్తోంది.. ఈ చిత్రానికి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, సారిక స్టూడియోస్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ నిర్మాణం వహిస్తున్నాయి.

## 'కృష్ణారామ' చాలా ప్రత్యేకమైన చిత్రం

నటకిరీటీ రాజేంద్రప్రసాద్, గౌతమి ప్రధాన పాత్రల్లో దర్శకుడు రాజ్ ముదిరాజ్ రూపొందించిన చిత్రం కృష్ణారామా... అనన్య శర్మ, శ్రీకాంత్ అయ్యంగార్, చరణ్ లక్కరాజు, రవి వర్మ, జెమిని సురేష్, రచ్చ రవి తదితరులు కీలకపాత్రల్లో నటించారు.. అద్వితీయ మూవీస్ బ్యానర్‌పై వెంకట్ కిరణ్, కుమార్ కళ్లకూరి, హేమ మాధురి నిర్మించారు. ఈసినిమా ఓటిటి ఈటీవి విన్‌లో అక్టోబర్ 22 నుంచి స్ట్రీమింగ్ కానుంది.. ఈ సందర్భంగా యూనిట్ టీజర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించింది.. రాజేంద్రప్రసాద్‌మాట్లాడుతూ, అన్ని జనరేషన్స్‌కు అడ్జెస్ట్ అవ్వటం, అన్ని జనరేషన్‌సతో కలిసి పనిచేసే అవకాశం రావటం నా అదృష్టం అన్నారు.. ఇపుడు సినిమా ఇంటికి వచ్చేసిందని, నేరుగా ఓటిటిలో సినిమాలు విడుదల అవుతున్నాయన్నారు. ఈమార్పులకు తగ్గట్టగా కూడ నన్ను నేను మలచకుంటున్నానని అన్నారు. నేను నటించిన ఓటిటిసినిమా సేనాపతికి



ముంబైలో బెస్ట్ ఫెర్ఫార్మర్ అఫ్ ది ఇయర్‌అవార్డు వచ్చిందన్నారు. ఓటిటి సినిమాలకు మంచి కంటెంట్ ఉండాలి తీరాల్సిందే అనాననరు. మంచి కంటెంట్ లేకపోతే వెంటనే ఛానల్ మార్చేస్తారని అన్నారు. కృష్ణారామ చాలా ప్రత్యేకమైన చిత్రమని, రాజ్‌గారుకథ చెప్పినపుడు చాలా సర్‌ప్రైజింగ్‌గా అన్పించిందన్నారు. ఇప్పటి జనరేషన్‌కు తగ్గ కథ అని అన్నారు. గౌతమి మాట్లాడుతూ, యూనిక్, స్పెషల్ ప్రాజెక్టు అన్నారు. ఇలాంటి చక్కని కథను రాసిన దర్శకుడు రాజ్‌గారికి ధన్యవాదాలు అనాననరు. చాలా మోడ్రన్ సబ్జెక్టు అన్నారు.. రాజేంద్రప్రసాద్‌గారికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. ఈచిత్రం మ్యూజికల్ బ్యూటిఫుల్ ఫిలిం అన్నారు. ఈ చిత్రం కోసం చాలా మంది యువ ప్రతిభావంతులు పనిచేశారన్నారు. అనన్యశర్మ, దర్శకుడు రాజ్ ముదిరాజు మాట్లాడారు.

## 'మార్టిన్ లూథర్ కింగ్' విశేషాలు

వైనాట్ స్టూడియోస్, రిలయెన్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సగర్వంగా సమర్పిస్తున్న చిత్రం మార్టిన్ లూథర్ కింగ్.. మహాయాన మోషన్ పిక్చర్స్ నిరినమంచిన ఈచిత్రానికి పూజ కొల్లూరు దర్శకత్వం వహించారు.. ఈసినిమాలో సంపూర్ణేష్‌బాబు, వికె నరేష్, శరణ్య ప్రదీప్‌వంటి ప్రతిభావంతులైన నటీనటులు నటించారు. వినోద ప్రధానంగా రూపొందిన ఈ రాజకీయ వ్యంగ్య చిత్రం టీజర్‌ను గాంధీ జయంతి రోజున విడుదలై అద్భుతమైన స్పందన పొందింది.. తెలుగు సినిమాల్లో ఇదో కొత్త అనుభూతిని ఇస్తోంది..అలాగే ఈచిత్రంలో సంపూర్ణేష్‌బాబు నటుడిగా



ఆకర్షణీయమైన ఓ కొత్త గెటప్‌లో అలరించనున్నారు.. అక్టోబర్ 9 నుంచి చిత్ర బృందం ఎపి, తెలం గాణ పర్యటనను ప్రారంభించారు. విశాఖ, విజయవాడ, నెల్లూరు, కర్నూలు, వరంగల్ వంటి నగరాల్లో ముందస్తు ప్రీమియర్ షో ప్రదర్శిం చారు. ఈ ప్రీమియర్లకు ప్రేక్షకుల నుంచి విశేషమైన స్పందన లభి స్తోంది.. ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఈచిత్రం ట్రైలర్ అక్టోబర్‌న 18న విడుదల కానుంది.. అలాగే ఈ వారాంతంలో విడుదల అవుతున్న భారీ చిత్రాలతో పాటుగా అక్టోబర్ 19 నుంచి ఎపి, తెలం గాణలోని 400 థియేటర్లలో ట్రైలర్ ప్రదర్శించ బడుతోంది. ఈచిత్రం అక్టోబర్27న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.. ప్రముఖ నిర్మాత దిల్‌రాజు శ్రీవెం కటేశ్వర క్రియేషన్స్, ఎపి, తెలం గాణలో పంపిణీ భాగస్వామిగా వ్యవహరిస్తోంది.. ఎపి ఇంటర్నేషనల్ ఓవర్సీస్ పంపిణీ భాగస్వామిగా ఉంటుంది.

## ఓటిటిని కుదిపేస్తున్న యువ హీరో

ఓటిటిలో ఇటీవల విడుదలైన 'కాలా బార్బేరియన్ చాప్టర్ 1' హిందీ చిత్రం మంచి ఆదరణ దక్కించుకుంటోంది. ఓటిటిల్లో స్ట్రీమింగ్ అవుతున్న ఈసినిమాలో కరీనంగర్ కుర్రాడు ప్రజ్ఞన్ విలన్‌గా నటించటం విశేషం.. సైకో పాత్రల్లో ఆయన అద్భుతంగా నటించాడని ప్రశంసలు అందుతున్నాయి.. ప్రస్తుతం ఆయన ఒక తెలుగు సినిమాలోకూడ విలన్ పాత్రలోనటిస్తున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈసినిమాలో చయనిక చౌదరితో కలిసి నేను నటించిన సన్నివేశాలకు చక్కటి ప్రశంసలురావటం ఆనందంగా ఉందన్నారు మఉందుగా దర్శకుడు శ్రీని గారికి ధన్యవాదాలు అన్నారు. మల్టిపుల్ డిజార్డర్ క్యారెక్టర్‌కి స్కోప్ ఉన పాత్ర దొరికిందన్నారు.ఒక మంచి నటుడికి ఇంత కంటే కావాల్సింది ఏముంటుందని అన్నారు. పూణే ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌లోయాక్టింగ్ కోర్సు పూర్తిచేయగానే ఈ అవకాశం వచ్చిందన్నారు.





నందమూరి బాలకృష్ణ, అనిల్ రావిపూడి దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ షైన్‌స్క్రీన్స్ బ్యానర్‌లో రూపొందుతున్న చిత్రం భగవంత్ కేసరి...కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది.. శ్రీలీల కీలకపాత్రలోకన్పించనుంది.. ఈ చిత్రం దసరా కానుకగా అక్టోబర్ 19న విడుదల కానుంది. ఈనేపథ్యంలో దర్శకుడు **అనిల్ రావిపూడి** మీడియాతో మాట్లాడారు.



## బాలయ్య వెయ్యి ఏనుగుల బలం ఇచ్చారు..

**భగవంత్ కేసరి మీ మార్క్‌కి భిన్నంగా కన్పిస్తోంది.దీనికి స్ఫూర్తి ఏంటి?**

నేను ఆరు సినిమాలు పూర్తిచేశాను. అంటే..ఒక ఓవర్ అయిపోయింది.. ఇది మరోఓవర్.. మరో ఇన్నింగ్ అనుకుంటున్నాను (నవ్వుతూ).. ఎమోషనల్‌డ్రామాసీన్స్ ముందు సినిమాల్లో కూడ బాగాచేశాను .అయితే ఎంటర్‌టైన్‌మెంట్‌కే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ అవి నెక్ట్స్‌లెవల్‌కు చేయలేదనేఫీలింగ్ ఉంది.. కంప్లీట్ హానెస్ట్ ఇంటెన్స్ డ్రామాతో ఓ సినిమా చేయాలని అన్పించింది.. దానికి బాలకృష్ణగారి రూపంలోనాకు సరైన ఆయుధం దొరికింది.. మంచి స్టార్ కాస్టింగ్, ప్రొడక్షన్ వాల్యూస్, కథ అన్నీ అద్భుతంగా కుదిరాయి.. భగవంత్‌కేసరి చాలా ఏళ్లు గుర్తుండిపోయే సినిమా అవుతుందని అనుకుంటున్నాను..

**సరిలేరు నీకెవ్వరులో ఆర్మీ నేపథ్య ఉంది. ఇందులో కూడ ఆర్మీ కనెక్ట్ ఉందికదా?;**

సరిలేరు నీకెవ్వరు మహేష్‌బాబుగారితో ఒక ఆర్మీ కథ చేయాలని ఫిక్స్ అయి చేశాం.. భగవంత్‌కేసరిలో చాలా గోల్స్ ఉనాననయి..ఆర్మీకి పంపటంతోపాటు అమ్మాయిని స్ట్రాంగ్ ఎలా చేయాలనే క్యారెక్టరైజేషన్ కూడ ఉంటుంది.. అమ్మాయికి జీవితంలోజరిగిన కొన్ని సంఘటనల వలన ఎలా వీక్ అయ్యింది? ఎలా స్ట్రాంగ్ చేయాలి.. దాని బ్యాక్‌డ్రాప్ గోల్ ఆర్మీని తీసుకున్నాం..

**భగవంత్ కేసరి కథ,పాత్ర బాలయ్యకు చెప్పినపుడు ఎలాఎక్సయిట్ అయ్యారు?**

బాలకృష్ణగారు కొత్త ఎలిమెంట్ ఉన్న కథని యాక్సెప్ట్‌చేస్తారు.. ఒక మంచి కథ చెప్పాలి..ప్రయోగంచేయాలని అనుకుంటే ఆయన ముందు ఉంటారు.. ఆదిత్య 369, భైరవద్వీప, ఇలా ఎన్నోప్రయోగాత్మక చిత్రాలుచేసిన ఘన విజయాలు అందుకున్నారు.. అమ్మాయిని ఒక సింహంలా పెంచాలి.. ఈ కాన్సెప్ట్ ఆయనకుచాలా బాగా నచ్చింది చలా బలంగా నమ్మారు. ఒక స్టార్ హీరోగా ఉండి శ్రీలీల లాంటి అప్‌కమింగ్, ఫుల్‌ఫాంలో ఉన్నహీరోయిన్‌కు ఫాదర్‌గా చేయటానికి ఒప్పుకోవటం ఆయన గట్స్ నిజంగా హ్యాట్సాఫ్.. ఆయన కథను బలంగా నమ్మారు. నాకు వెయ్యి ఏనుగుల బలం ఇచ్చారు.. ఓ నటుడిగా షూటింగ్‌లో ఆయన ఇచ్చిన సపోర్ట్ కంఫర్ట్ అవుట్‌పుట్ చూస్తే మీకు అర్థమవుతుంది..

**తెలంగాణ యాస చెప్పించాలనే ఆలోచన మీదేనా?**

అవును.. తెలంగాణ యాసలో ఒక ముక్కుసూటి తనం ఉంటుంది.. బాలకృష్ణగారి వ్యక్తిత్వం దానికి దగ్గరగా ఉంటుంది.. ఇది ఆయన మీద చేస్తే బాగా వర్కవుట్ అవుతుందని బలంగా నమ్మాను. అది బాగా వర్కవుట్ అయ్యింది.. ఇందులో చాలా డైలాగులు ఆయన నేచర్‌కి దగ్గరగా ఉంటాయి. డైలాగులు థియేటర్లలో పేలుతాయి.

**బాలకృష్ణగారు ఇందులోరెండు క్యారెక్టర్లలో కన్పిస్తారా?**

లేదండి.. ఒకటే పాత్ర.. అయితేక్యారెక్టర్‌లోవేరియేషన్ ఉంటాయి..ముందుజైలు నుంచి స్టార్ట్ అవుతుంది. ఆరంభం నుంచి భగవంత్‌కేసరి పాత్ర ఒక పాపతో జర్నీ చేసి, ఆ పాపని లక్ష్యంవైపు ఎలా తీసుకెళ్లారు? అదే సమయంలో తనకి ఉన్న పగని ఎలా బ్యాలెన్స్‌చేస్తారు?.అనేది కథ.

**కాజల్ అగర్వాల్ పాత్ర ఎలా ఉంటుంది?**

బాలకృష్ణగారు కాజల్ మధ్య ఎలాంటి వినోదం ఉంటుంది. ఒక గ్లింప్స్ రిలీజ్‌చేశాం.. కాజల్‌ది చాలాకీలకమైన పాత్ర. రెగ్యులర్ హీరోయిన్ తరహా కాదు.. కథకు కనెక్ట్ అయి ఉంటుంది.

**కొత్త సినిమాల గురించి?**

ప్రస్తుతం నాదృష్టి అంతా భగవంత్‌కేసరి విడుదల పైనే ఉంది.. విడుదలైనతర్వాత మరో సినిమా గురించి ఆలోచిస్తా.. అయితే ఏదిచేసినా డిఫరెంట్‌గా చాలెంజింగ్‌గా చేయాలని ఉంది.

## 'మా ఊరి పొలిమేర-2' ట్రైలర్ రిలీజ్

మా ఊరి పొలిమేరకు సీక్వెల్‌గా రాబోతున్నచిత్రం మా ఊరి పొలిమేర-2.. శ్రీకృష్ణ క్రియేషన్స్ బ్యానర్‌పై గౌరు గణబాబు సమర్పణలో గౌరికృష్ణ నిర్మాతగా రూపొందుతున్న ఈ చిత్రానికి డాక్టర్ అనిల్ విశ్వనాథ్ దర్శకుడు. సత్యం రాజేష్, డాక్టర్ కామాక్షి భాస్కర్ల, గెటప్ ఎను, రాకెండ్ మౌళి, బాలాదిత్య, సాహితి దాసరి,రవి రమ్మ, చిత్రం శ్రీను, అక్షత శ్రీనివాస్ మఖ్యపాత్రల్లో నటించారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈచిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలను జరుపుకుంటోంది.. ఈచిత్రం నవంబర్ 3న ప్రపంచ వ్యాపనతంగా థియేటర్‌లో విడుదలకు సిద్ధమైంది.. అయితే ఈచిత్రాన్ని చూసిఎంతగానో నచ్చిన ప్రముఖ పంపిణీదారుడు వంశీ నందిపాటి ఈచిత్రం హక్కులను పొందారు. ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నారు.. ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌ను



శనివారం ఘనంగా నిర్వహించారు.. ప్రముఖదర్శకుడు హరీశ్ శంకర్ హీరో కార్తికేయ, నిర్మాత బీన్న వాసు ఈచిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు.. హరీష్ శంకర్ మాట్లాడుతూ, ఓటిటిలో పొలిమే1 బాగుందని చాలా మంది చెప్పారనాననరు.. చూడగానే నాకు కూడ బాగా నచ్చిందన్నారు.. కంటెంట్ చాలా బలంగా ఉందన్నారు. పొలిమే2 కూడ అదే తరహాలో బాగుంటుందని అనుకుంటున్నానని అన్నారు.బన్నీవాసు మాట్లాడుతూ, వంశీ చేస్తున్న తొలి చిత్రమన్నారు. అతని జడ్జమెంట్‌పై నాకు పూర్తిగా నమ్మకం ఉందన్నారు. ఇది చాలా చిన్న కథ తప్పకుండా అందరికీ నచ్చుతుందనే నమ్మకం ఉందన్నారు.కార్యక్రమంలోవంశీ నందపాటి, సత్యం రాజేష్, దర్శకుడు డాక్టర్ అనిల్ విశ్వనాథ్, తదితరులు మాట్లాడారు.

## 'స్పార్క్' నా మూడేళ్ల కల: హీరో విక్రాంత్

విక్రాంత్, మెహరీన్‌ఫిర్జాదా, రుక్సర్ థిల్లాన్ హీరోహీరోయిన్లుగా భారీ బడ్జెట్‌తోరూపొందుతున్న మూవీ స్పార్క్.. (ఎల్ఐఎఫ్ఇ). డెఫ్ ఫ్రాగ్ ప్రొడక్షన్స్ బ్యానర్ హైబడ్జెట్, టెక్నికల్ వాల్యూస్‌తో రూపొందుతున్న ఈ సైకలాజికల్ యాక్షన్‌థ్రిల్లర్ నవంబర్17న విడుదల కానుంది.. ఈసందర్భంగా శనివారం మేకర్స్ ఈ సినిమా నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈకార్యక్రమంలో హీరోవిక్రాత్, హీరోయిన్ మెహరీన్,కోలీవుడ్ నటుడు గురు సోమసుందరం,మ్యూజిక్ డైరెక్టర్ హేషు అబ్దుల్ వహాబ్ తదితరులు పాల్గొన్నారు.. హీరో విక్రాంత్ మాట్లాడుతూ, స్పార్క్ మూవీ నా మూడేళ్ల కల అన్నారు. ట్రైలర్ అందరికీ నచ్చి ఉంటుందని భావిస్తున్నానని అనారు. నేను మూడేళ్ల ముందు



యుఎస్‌లో ట్రైన్‌లో వెళ్తుండగా, ఓ విషయాన్ని చదివానని, ప్రతిమనిషి రెండు సార్లు చనిపోతాడట, ముందుగా కలలు కనటం, వాటిని నెరవేర్చేకోలేకపోత, చనిపోతాడు.. మోసారిభౌతికంగా చనిపోతాడని అని అందులో రాసి ఉందన్నారు..అది చదవగానే ఉద్యోగం, సంపాదనలో పడినేను కలలు కనటాన్ని మర్చిపోయాననిఅన్పించిందనాననరు. ఈమూవీ మేకింగ్‌లో ఎక్కడా కాంప్రమైజ్ కాలేదన్నారు.ఇది మల్టీ జోనర్ మూవీ అన్నారు. ఇందులో యాక్షన్ ఉందన్నారు. లవ్‌స్టోరీ కూడ ఉంటుందన్నారు. కార్యక్రమంలో సంగీత దర్శకుడు అబ్దుల్ వహాబ్, యాక్టర్ గురు సోమసుందరం, హీరోయిన్ మెహరీన్ తదితరులు నటించారు.

## 'సైంధవ్' యాక్షన్ థ్రిల్లర్ ఆడియో హక్కులు

టాలీవుడ్ స్టార్ హీరో వెంకటేష్ హీరోగా యంగ్ అండ్ టాలెంటెడ్ దర్శకుడు శైలేష్ కొలను కాంబినేషన్‌లో తెరకెక్కిస్తున్న భారీ పాన్‌ఇండియా చిత్రం సైంధవ్.. . మేకర్స్ అయితే ఇపుడు సూపర్ కాన్ఫిడెనన్సగా ఈ చిత్రం విషయంలో ఉండగా, రీసెంట్‌గా చిత్ర యూనిట్ ఈ సినిమా టీజర్ సహా సినిమా రిలీజ్‌డేట్ అప్‌డేట్స్ కూడ అందించారు.. ఇక లేటెస్ట్‌గా అయితే ఈసినిమా ఆడియో హక్కులపై సాలిడ్ అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమా ఆడియో హక్కులను ప్రముఖ ఆడియో సంస్థ సరిగమ హౌస్ సొంతం చేసుకుంది.. .దీంతో ఈసినిమాకు కొలాబరేట్ అవ్వటం ఆనందంగా ఉందని అప్‌డేట్ అందించారు. ఈ చిత్రానికి సంతోష్ నారాయణన్ సంగీతం అందించగా, నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మాణం వహిస్తోంది.



## 'టైగర్ నాగేశ్వరరావు' ప్రీరిలీజ్ ఈవెంట్ గెస్టులు

మాస్ మహారాజా రవితేజ హీరోగా యువ దర్శకుడు వంశీ దర్శకత్వంలో తెరకెక్కిన తాజా భారీ మాస్ యాక్షన్ పాన్‌ఇండియా మూవీ టైగర్ నాగేశ్వరరావు... ఒకప్పటి స్టువర్ట్‌పురం గజదొంద నాగేశ్వరరావు జీవితం ఆధారంగా వంశీ తెరకెక్కించారు. ఈమూవీలో నుపుర్‌సనన్, గాయత్రి భరద్వాజ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. అక్టోబర్ 20న ఈచిత్రం గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది... ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఆదివారం సాయంత్రం హైదరాబాద్ శిల్పకళావేదికలో నిర్వహిస్తున్నట్టు మేకర్స్ తెలిపారు. ప్రముఖ దర్శకుడు , కథకుడు విజయేంద్ర ప్రసాద్, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, టాలీవుడ్ యంగ్ టాలెంటెడ్ డైరెక్టర్స్ హరీష్ శంకర్, హసిత్ గోలి, గోపీచంద్ మలినేని, చందూ మెండేటి తదితరులు విచ్చేయనున్నారని మేకర్స్ అధికారంగా ప్రకటించారు.



## నేటి అలంకరణ

# శ్రీ బాలాత్రిపుర సుందరీ దేవి



"హ్రీంకారారసన గర్భితానల శిఖాంసౌః క్లీం కళాం బిభ్రతీం
సౌవర్ణాంబర ధారిణీం వరసుధాదౌతాం త్రినేత్రోజ్జ్వలామ్
వందే పుస్తక పాశమంకుశధరాం స్రగ్భూషితాముజ్జ్వలాం
తాంగౌరీం త్రిపురాంపరాత్పరకళాం శ్రీచక్ర సంచారిణీమ్"

శరన్నవరాత్రి ఉత్సవాలలో మొదటి రోజు దుర్గమ్మ బాలాత్రిపుర సుందరిగా భక్తులకు దర్శనమిస్తుంది. త్రిపురుని భార్య త్రిపుర సుందరీదేవి, అంటే ఈశ్వరుడి భార్య అయిన గౌరిదేవి అని అర్థం. మనస్సు, బుద్ధి, చిత్తం, అహంకారం త్రిపుర సుందరీదేవి అధీనంలో ఉంటాయి. అభయహస్త ముద్రతో, అక్షమాల ధరించిన ఈమెను ఆరాధిస్తే మనోవికారాలు తొలగిపోతాయి. ఈతల్లి నిత్యసంతోషాన్ని ప్రసాదిస్తుంది. త్రిపుర సుందరీదేవి శ్రీచక్రంలోని త్రిపురాత్రయంలో మొదటి దేవతగా భక్తులచే పూజలందుకుంటుంది. షోడశ విద్యకు ఈమే అధిష్టాన దేవతగా నిలిచివుంటుంది. అందుకే ఉపాసకులు త్రిపుర సుందరీదేవి అనుగ్రహం కోసం బాలార్చన చేస్తారు. సత్సంతానాన్ని అనుగ్రహించే దేవతగా త్రిపురసుందరీదేవి భక్తుల పూజలందుకుని వారిని అనుగ్రహిస్తుంది. ఈ రోజు రెండు నుంచి పదేళ్లలోపు బాలికలను అమ్మవారి స్వరూపంగా పూజచేసి కొత్త బట్టలు పెట్టాలి.

**అలంకారం :** అమ్మవారిని లేత గులాబీ వర్ణంతో లేదా కనకాంబరం వర్ణంతో వున్న పట్టుచీరను అలంకరిస్తారు.

**మంత్రం :** "ఓం ఐం హ్రీం శ్రీం బాలా త్రిపుర సుందర్యై నమోనమః" అనే మంత్రాన్ని 108 సార్లు జపించాలి.

**నైవేద్యం :** అమ్మవారికి బెల్లం పరమాన్నం కట్టెపొంగలి చేయాలి.

-భట్టిప్రోలు నటరాజకుమార్, ప్రభాతవార్త, విజయవాడ

# మహిళా సాధికారత కోసం..

**మహిళా సాధికారత కోసం తన కెరియర్‌ను వదులుకున్నారు ఈమె. దేశవ్యాప్తంగా వేలాదిమందికి పుట్టగొడుగుల పెంపకంలో శిక్షణనిచ్చి ఆర్థికస్వావలంబన కల్పించారు. 'మష్రూం లేడీ ఆఫ్‌ఉత్తరాఖండ్'గా పేరు తెచ్చుకున్న డాక్టర్ హిరేషా వర్మం మనోగతమిది.**

నాన్న సైన్యంలో కమాండెంట్. దీంతో దేశ సరిహద్దు ప్రాంతాల్లోనే నా బాల్యమంతా గడిచింది. నాసిక్‌లో డిగ్రీ, చెన్నై నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ హెచ్‌ఆర్‌లో హ్యూమన్ రిసోర్స్‌లో మాస్టర్స్ చదివా. దూరవిద్యలో ఎంబిఎ తర్వాత టాటా టెలికాంలో రెండేళ్లు ఉద్యోగం చేశా. ఆ అనుభవంతో 'హంజెన్ టెక్నాలజీస్' 2010లో హంజెన్ కన్సల్టెంట్స్ ప్రాకంభించా. ఉత్తరాఖండ్‌ను 2013లో వరద ముంచెత్తింది. సహాయక చర్యల్లో పాల్గొనడానికి ఓ ఎన్జీవోతో కలిసి.. దుస్తులు ఆహారం, నిత్యావసర వస్తువులూ అందించా. మగవాళ్లు పట్టణాలకు వలస వెళ్లడంతో పిల్లలు, మహిళలే అక్కడెక్కువ కనిపించారు. నిరక్షరాస్యతతో వారెవరికీ ఉపాధిలేదు. అడవి నుంచి కట్టెలు తెచ్చి అమ్మి పిల్లలను పోషిస్తుంటారు. అక్కడి నుంచి తిరిగి వచ్చిన తర్వాతా వారే గుర్తొచ్చేవారు. నావంతు సాయమేదైనా చేయాలనిపించింది.

**శిక్షణ ఇచ్చి.....** ఆ పర్వత ప్రాంతాల్లో పుట్టగొడుగుల పెంపకం విజయవంతం అవుతుందని తెలిసింది. అందులోనే వారికి శిక్షణనిస్తే మంచిదనిపించి అధ్యయనం ప్రారంభించా. నిపుణులను కలుసుకున్నా. సోలాన్‌లోని ఐసిఎఆర్- డైరెక్టరేట్ ఆఫ్ మష్రూమ్ రిసెర్చ్ (డిఎమ్మార్) సెంటర్‌లో శిక్షణ తీసుకున్నా. ప్రభుత్వ శిక్షణా తరగతుల్లో చేరి మెలకువలు తెలుసుకొన్నా. మా క్వార్టర్స్‌లోని చిన్న గదిలో ఆయిస్టర్ పుట్టగొడుగులు పెంచా.



ఆ తర్వాత ఉత్తరాఖండ్‌కెళ్లి మహిళలను కలుసుకొని వీటి పెంపకం ద్వారా ఉపాధి పొందొచ్చంటే ఎవరూ నమ్మలేదు. వాటి వల్ల కలిగే లాభాలను వివరించా. ఉచిత శిక్షణనిచ్చి, దానికి కావాల్సినవన్నీ అందించా. మొదట అయిదుగురు, ఆ తర్వాత 10 మంది వచ్చారు. ఇప్పుడా సంఖ్య 5 వేలకు చేరింది. వారు పండించేవాటిని మార్కెటింగ్ చేయడానికి 2015లో 'హన్ ఆగ్రో కేర్' ప్రారంభించా. రూ.60 లక్షల బ్యాంకు రుణంతో యూనిట్‌నీ మొదలుపెట్టా.

**తెలంగాణాలోనూ...** చైనా వెళ్లి ఈ సాగు గురించి మరింత తెలుసుకొన్నా, డీఎమ్మార్ సహకారంతో హిమాచల్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, జమ్మూ-కశ్మీర్, మహారాష్ట్ర తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో వేలమంది మహిళలకు శిక్షణనిప్పించి ఆర్థిక స్వావలంబన పొందేలా చేస్తున్నా. హైదరాబాద్ మల్లారెడ్డి విశ్వవిద్యాలయం వైజాగ్ భారతీయ ఇంజినీరింగ్ సైన్ అండ్ టెక్నాజలీ ఇన్నోవేషన్ యూనివర్సిటీ సహకారంతో మహిళలకు శిక్షణ ఇప్పిస్తున్నా. ఈ సాగుకుకావాల్సిన సేంద్రియ ఎరువును ప్రభుత్వమే అందించేది. కొవిడ్‌లో పంపిణీ ఆగింది. దీంతో సొంతంగా ఎరువు తయారీ నేర్పించా. ఇది కూడా వారికి ఉపాధి మార్గమైంది. అలగే



ఆర్డర్లు లేక పండించిన పుట్టగొడుగులు వృథా కాకుండా పచ్చళ్ల అప్పడాలు, కుకీస్ వంటివాటి తయారీలో శిక్షణనిచ్చా. చైనా, ఇండోనేషియాల నుంచి మెడిసినల్ మష్రూమ్‌లు వనకు దిగుమతి అవుతుంటాయి. వీటి పెంపకాన్ని నేర్చుకొని శిక్షణనిచ్చా. మిగతవాటికన్నా వీటి ధర 5వ రెట్లు ఎక్కువ. గతంలో ఉపాధి లేనివారంతా నెలకిప్పుడు రూ.15 వేల ఆదాయం పొందుతున్నారు. విదేశాలకూ ఎగుమతి చేస్తున్నాం. అలాగే 'హన్ ఆగ్రో కేర్ టర్నోవర్ రూ.3 కోట్లు. ఎంటర్‌ప్రెజింగ్ ఉమెన్ ఆంధ్ర ప్రెన్యూర్, 'మష్రూం లేడీ ఆఫ్ ఉత్తరాఖండ్ వంటి 50కి పైగా అవార్డులను అందుకోవడం గర్వంగానూ ఉంది. ❑



## నేడు అటుకుల బతుకమ్మ

బతుకమ్మ సంబురాల్లో రెండవ రోజైన అశ్వయుజ శుద్ధ పాడ్యమినాడు అటుకులు పెట్టతారు. కాబట్టి అటుకుల బతుకమ్మ అని పిలుస్తారు. తంగేడు, గునుగు, తదితర పూలను రెండు ఎత్తుల్లో పేర్చి, గౌరమ్మను వాటిపై పెడతారు.

**ఈ రోజు నైవేద్యం :** బెల్లం, అటుకులు

## చెలి చిట్కా

వారంలో ఒక రోజు ఆహారంలో భాగంగా ఘనపదార్థా లను మానేసి, కేవలం ద్రవపదా ర్థాలను మాత్రమే తీసుకోవాలి. ఇలా చేస్తే, శరీరంలోని టాక్సిన్లు బయటకు పోతాయి. ఇందుకు నిమ్మరసం, మజ్జిగ, కొబ్బరి నీళ్లు, తాజా పండ్ల రసాలు తాగాలి. అలాగే పండ్లు మాత్రమే తినడం వల్ల కూడా శరీరంలో మలినాలు వెలుపలికి పోతాయి. ❑

# ఆరోగ్యానికి నేతి కాఫీ



**బ్లాక్,చాక్లెట్, కోల్డ్.. అంటూ బోలెడు కాఫీలు తాగుంటారు. మరి.. ఘీ కాఫీ? కాఫీలో నెయ్యేంటీ అని ఆశ్చర్యపోకండి. ఆరోగ్యానికి ఇది చాలా మంచిది అంటున్నారు నిపుణులు.**

- అమ్మాయిలు, మహిళల్లో హార్మోనుల్లో అసమతౌల్యత పెద్ద సమస్య. ఘీ కాఫీ ఆ సమస్యను అదుపులోకి తేవడంలో సాయపడుతుంది అంటున్నారు నిపుణులు. ఆరోగ్యం బాగుండాలి, బరువు తగ్గాలి అనుకునే వారికి ఘీ కాఫీ ఉత్తమ ఎంపిక. కప్పు కాఫీలో టేబుల్ స్పూను నెయ్యి కలిపి పరగడుపునే తీసుకోమంటున్నారు. దీనివల్ల తర్వాత ఏం తీసుకున్నా శరీరంలో ఇన్సులిన్ శాతం పెరగకుండా చూసుకుంటుందట. మధు మేహం, మెటబాలిజం సమస్యలున్న వారు దీనిని ప్రయత్నించవచ్చు. కెఫిన్‌తో కొందరిలో ఆందోళన లాంటివి పెరుగుతాయట. అలాంటి వాటిని నెయ్యి తగ్గిస్తుంది.
- . నెయ్యి ఆహారాన్ని తేలిగ్గా జీర్ణం చేయడమే కాదు. త్వరగా శక్తి నిస్తుంది. దీన్నో కొవ్వు పదార్థంగా చూస్తాం కానీ.. జీర్ణక్రియను మెరుగుపరుస్తూ శరీరంలో పేరుకున్న కొవ్వును తగ్గిస్తుంది. అలా బరువును అదుపు చేయడంలోనూ సాయపడుతుంది. పాలు, నెయ్యి పడని వారు మాత్రం డైటీషియన్ సలహా తీసుకోడం మంచిది.
- మెటబాలిజం మెరుగు పడాలంటే ఉదయాలను కొవ్వు, ప్రొటీన్లతో కూడిన ఆహారంతో మొదలు పెట్టాలటారు. అలాంటివారూ ఘీ కాఫీని పరగడుపున ఎంచుకోవచ్చుట. వ్యాయామానికి ముందు దీన్ని తీసుకుంటేట శరీరానికి ఇంధనంగా పనిచేస్తుంది. అయితే రోజులో రెండుసార్లకు మించి మాత్రం ఈ కాఫీ వద్దు. ముఖ్యంగా సాయంత్రం 5 తర్వాత దీన్ని తీసుకోవద్దు. నిద్రలేమికి కారణమవుతుంది. ❑

# అటుకుల ప్రసాదాలు


## అటుకుల కేసరి..



**కావలసినవి :** అటుకులు, చక్కెర- కప్పు చొప్పున, నెయ్యి- అర కప్పు, యాలకుల పొడి-అర చెంచా, జీడిపప్పు, కిస్మిస్-అర కప్పు, కుంకుమ పువ్వు.

**తయారీ :** ముందుగా కడాయిలో నెయ్యి వేసి అటుకులు వేయించాలి. వేడి తగ్గాక కొంచెం బరకగా పొడి చేసుకోవాలి. ఇందులో నెయ్యి, కొద్దిగా నీళ్లు పోసి ఉండలు రాకుండా ఉడికించాలి. పంచదార వేస్తూ కలియబెట్టాలి. దగ్గరగా అయ్యాక.. నేతిలో వేయించిన జీడిపప్పు, కిస్మిస్, కుంకుమ పువ్వు వేసి కలపాలి. అంతే కేసరి.

## బెల్లం మిఠాయి..



**కావలసినవి :** అటుకులు-2 కప్పులు, కొబ్బరి తురుము-కప్పు, బెల్లం-పావుకిలో, నెయ్యి-కప్పు, యాలకుల పొడి-అర చెంచా, నువ్వులు-అరకప్పు, జీడిపప్పు, కిస్మిస్-అరకప్పు.

**తయారీ :** జీడిపపప్పు, కిస్మిస్ నేతిలో వేయించాలి. బెల్లం పాకం పట్టి.. అందులో కొబ్బరి తురుము, జీడిపప్పు, కిస్మిస్ వేయాలి. కాస్త ఉడకనిచ్చి, అటుకులు, మిగిలిన నెయ్యి వేయాలి. రెండు నిమిషాలు సన్న సెగ మీద ఉంచి, కలియతిప్పి, దించితేసరి. అటుకులు, కొబ్బరి బెల్లంతో రుచికరమైన కొబ్బరి మిఠాయి తయారైపోతుంది.

## మోదకం...



**కావలసినవి :** అటుకులు-రెండు కప్పులు, నెయ్యి-కప్పు, బెల్లం-పావు, యాలకుల పొడి- అరచెంచా, జీడిపప్పు, కిస్మిస్-అరకప్పు, నచ్చిన ఫుడ్ కలర్ - కొద్దిగా.

**తయారీ :** కడాయిలో కొద్దిగా నెయ్యి వేసి అటుకులు వేయించుకోవాలి. చల్లారాక మెత్తగా గ్రైండ్ చేయాలి. జీడిపప్పు, కిస్మిస్ నేతిలో వేయించాలి. బెల్లం పాకం పట్టి-అందులో అటుకుల పొడి, యాలకుల పొడి, జీడిపప్పు, కిస్మిస్, ఫుడ్‌కలర్ వేసి కలపాలి. ఆ మిశ్రమంతో మోదకాలు చుట్టుకోవాలి. ఇవి రుచీ, ఆరోగ్యం కూడా.

## లడ్డు



**కావలసినవి :** అటుకులు-రెండు కప్పులు, పంచదార-కప్పు, కొబ్బరితురుము-అర కప్పు, యాలకుల పొడి- అర చెంచా, నెయ్యి-తగినంత, జీడిపప్పు, కిస్మిస్- అరకప్పు.

**తయారీ :** కడాయిలో కాస్త నెయ్యి వేసి అటుకులు వేయించాలి. అవి కాస్త వేగాక కొబ్బరి తురుము, యాలకుల పొడి వేసి ఇంకాస్త వేయించాలి. చల్లారాక గ్రైండ్ చేసి.. ఒక గిన్నెలోకి తీసుకోవాలి. అందులో జీడిపప్పు, కిస్మిస్, పంచదార పొడి, నెయ్యి వేయాలి. ఈ మిశ్రమాన్ని బాగా కలియతిప్పి.. చిన్న ఉండలుగా చుట్టుకోవాలి. ఇంకా తియ్యగా కావాలనుకుంటే.. మిక్స్‌డ్ ఫ్రైట్ జామ్ కొద్దిగా కలపవచ్చు. ఇవి వారం పాటు తాజాగా ఉంటాయి.

## తియ్యటి అటుకులు...



**కావలసినవి :** అటుకులు-రెండు కప్పులు, కొబ్బరి పాలు-రెండు కప్పులు, పంచదార-కప్పు, ఆకుపచ్చ ఫుడ్ కలర్-కొద్దిగా.

**తయారీ :** ముందుగా కొబ్బరిని గ్రైండ్ చేసి, అందులోంచి కొబ్బరి పాలు తీయాలి. సన్న సెగ మీద ఈ పాలు మరిగిస్తూ అందులో పంచదార వేయాలి. అది కరిగాక అటుకులు, ఫుడ్ కలర్ వేసికలియతిప్పికొద్దిగా ఉడికించి దించేయాలి.ఈ తియ్యటి అటుకుల పైన కాస్త కొబ్బరి కోరు చల్లితే.. రుచి పెరగడమే కాకుండా, మరింత ఆకర్షణీయంగా ఉంటుంది. ❑

# ఆడ,మగ తేడాలెందుకు?

**పిల్లలను ఆడ, మగ తేడా లేకుండా** పెంచాలంటున్నారు నిపుణులు. ప్రస్తుతం ఇద్దరికీ సమానంగానే చదువు చెప్పించడం, ఉద్యోగర్హతలను అందించడంలో తల్లిదండ్రులు ముందడుగు వేస్తున్నారు. అయినా.. 'జెండర్ న్యూట్రల్ లైఫ్ స్కిల్స్'ను ఇంటి పనుల వంటివాటితో చిన్నప్పుడే పిల్లలకు నేర్పించాలని చెబుతున్నారు.



అన్నం తిన్న కంచం నుంచి తాగిన కాఫీ కప్పు వరకు ఇంట్లో అక్క లేదా చెల్లి కడగాల్సిందే. ఆడపిల్లలా నీకెందుకురా ఆ పనులు అంటూ అబ్బాయిలను మందలించే అలవాట్లు ప్రస్తుతం కాస్తంత తగ్గాయి. అయినా ఎవరి పని వాళ్లు చేసుకోవడాన్ని బాల్యం నుంచే అలవరచడం మంచిది. ఇంట్లో ప్రతి పనినీ చేసే విధానాన్ని పిల్లలకు అలవరచాలి. అవసరం అయితే పనుల్ని విభజించి కొన్ని పనులు ఒక వారం ఒకరికి, తర్వాత మరొకరికి కేటాయించాలి. ఫలానా పని అమ్మాయిలదే అని కాకుండా ఏ పనైనా ఎవరైనా చేయొచ్చు అనే ఆలోచనాధోరణి చిన్నప్పటి నుంచే ఆడ, మగ ఇద్దరికీ అలవాటవ్వాలి. ఆడపిల్లలు, మగపిల్లలనే తేడా లేకుండా సమానంగా పనులు నేర్పించగలిగితే వారిలో పెడధోరణి కనిపించదు.

**వంటింట్లో...** మగపిల్లలను కూరగాయలు తరగమని, ఆడపిల్లలను వారికి సాయం చేయమని చెప్పాలి. లేదా ఇద్దరినీ కలిసి వంట చేయడం నేర్చుకోమనాలి. దీంతో సమానత్వమే కాదు, పోషక విలువల గురించీ తెలుసుకుంటారు. ఆహారంపై అవగాహన తెచ్చుకుంటారు. రోజూ కనీసం అరగంటైనా వంటింట్లో పిల్లలకు అవకాశ మివ్వాలి. దాని కోసం చదువు, క్రీడల సమయాన్ని సమన్వయం చేసుకోవడం నేర్పిస్తే చాలు. వంటలో కావాల్సిన నైపుణ్యాలూ వస్తాయి.

**ఆర్థికపరమైన...** ఇంటికయ్యే ఖర్చుల నుంచి వారి చదువుల వరకు పిల్లలకు అన్నీ చెప్పాలి. ఒక నెలకు.. వారినే ప్రణాళిక వేయమనాలి. సలహాలు మాత్రమే ఇస్తూ గమనించాలి. వారిలో ఎవరు చురుకుగా నిర్ణయాలు తీసుకుంటున్నారో, తేలికగా సమస్య లను పరిష్కరిస్తున్నారో.. గుర్తించి, మిగతా వారికి ఆ నైపుణ్యాలను అవతలివారి నుంచి నేర్పించాలి. ప్రతి అంశంప్రతి ఒక్కరికీ తెలియాల్సిన అవసరం ఉందని చెప్పాలి. ఇవన్నీ వారిలో ఆర్థికప్రణాళికపై అవగాహనను పెంచుతాయి.సమానంగా బాధ్యతలు నిర్వర్తించే తీరు అలవడుతుంది.

**మర్యాదలో..** తల్లిదండ్రులు ఒకరికొకరు గౌరవ, మర్యాదలిచ్చుకోవాలి. తల్లిని తండ్రి అగౌరవ పరచడం, మాటలతో వేధించడం వంటివన్నీ పిల్లల మనసులో ముద్రపడతాయి. ఆడపిల్లంటే గౌరవం ఉండక్కర్లేదు అనే భావం మగపిల్లల మనసులో పేరుకుపోయే ప్రమాదం ఉంది. ఆ తర్వాత వాళ్లు కూడా తల్లినే కాదు. బయటి అమ్మాయిలను కూడా అగౌరవపరచడానికి వెనుకాడరు. అలాకాకుండా పెద్దవాళ్ల మంచి ప్రవర్తన ప్లిలకు పాఠాలుగా మారితే, వారు శారీరక, మానసిక వికాసం పొందుతారు. మంచి వ్యక్తులుగా ఎదుగుతారు. ❑

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# మచ్చల్ని సహజంగా..



సౌందర్య పోషణలో భాగంగా చాలామంది హెయిర్ డైలు వేసుకోవడం కామన్. అయితే కొన్ని సందర్భాల్లో అవి చర్మానికి అంటుకొని అక్కడ మచ్చలాగా ఏర్పడుతుంది. ఇక ఎంత రుద్దినా ఓ పట్టాన వదలవు. అయితే ఇలాంటి మచ్చల్ని తొలగించుకోవడానికి ఇంట్లోనే కొన్ని సహజసిద్ధమైన చిట్కాలున్నాయంటున్నారు సౌందర్య నిపుణులు. మరి అవేంటో తెలుసు కుందాం..

- వెనిగర్‌లో ముంచిన కాటన్ బాల్‌తో మచ్చ పడిన చోట రుద్దడం వల్ల అక్కడి మృత చర్మం తొలగి పోయి, మచ్చ పడిన ప్రదేశం తిరిగి కాంతివంత మవుతుంది.
- నిమ్మ కాయను చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. ఒక ముక్కను తీసుకొని దాంతో మచ్చ పడిన చోట నెమ్మదిగా రుద్దాలి. కాసేపు అలాగే ఉంచిన తర్వాత గోరువెచ్చటి నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి.
- దుస్తులపై పడిన మరకల్ని తొలగించడానికి మనం డిటర్జెంట్ ఉపయోగి స్తుంటాం. అయితే దీంతో చర్మంపై పడిన డై మచ్చల్ని కూడా పోగొట్టచ్చు. ఇందుకోసం కాస్త డిటర్జెంట్‌ని మచ్చ పడిన చోట రాసి చేతివేళ్లతో నెమ్మదిగా రుద్దాలి. ఆపై గోరువెచ్చటి నీటిలో ముంచిన కాటన్ క్లాత్‌తో ఆ ప్రదేశాన్ని సబ్బుపోయే దాకా శుభ్రం చేస్తే సరిపోతుంది.
- బేబీ ఆయిల్‌తో పాటు కొన్ని ఎసెన్షి యల్ నూనెలు కూడా డై మచ్చను తొలగించడంలో సహాయపడతాయి. వీటిలో ఏదైనా కాస్త నూనెను తీసుకొని దాన్ని మచ్చపై అప్లై చేసి చేతి ముని వేళ్లతో రుద్దాలి. కొంతసేపటి తర్వాత గోరువెచ్చటి నీటితో కడిగేస్తే చక్కటి ఫలితం ఉంటుంది. ఒకవేళ ఈ చిట్కాలను రాత్రి పడుకునే ముందు పాటించి నట్లయితే ఆ ప్రదేశాన్ని ఒక కాటన్ వస్త్రంతో చుట్టేస్తే సరిపోతుంది. ❑

# హైదరాబాద్‌లో సందడి

## వరల్డ్ కప్‌లో భారత్ హ్యాట్రిక్ విజయాలు సాధించడంతో అభిమానుల సంబరాలు

**హైదరాబాద్, అక్టోబర్ 14, ప్రభాతవార్త:** వరల్డ్ కప్‌లో భాగంగా గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో గల నరేంద్ర మోది స్టేడియంలలో భారత్, పాక్ జట్ల మధ్య శనివార ం జరిగిన వన్ డే మ్యాచ్ హైదరాబాద్‌లో క్రికెట్ అభిమానులకు అబ్బురపరిచే సంతోషాన్ని ఇచ్చింది. ఈ మ్యాచ్ అహ్మదాబాద్‌లో జరిగినా హైదరాబాద్‌లో ఎక్కడ చూ సినా అభిమానులు టివిలకు, బిగ్ స్క్రీన్‌లకు అతుక్కుపోయారు. ఆఖరుకు వాహనాలో వెళ్లే వారు సైతం వాహనాలను నడుపుతూనే తమ చేతిలోని సెల్‌పోన్లలో మ్యాచ్ ను చూసేందుకు మక్కువ చూపారంటే పరిస్థితిని ఊహించుకోవచ్చు. కార్లతో పాటు ద్విచక్ర వాహనదారులు సైతం సెల్‌ఫోన్లలో మ్యాచ్‌ను వీక్షించగా ఇరానీ హోటళ్లలో నూ ఇదే తరహా సందడి కనిపించింది. ఈ మ్యాచ్ మధ్యాహ్నాం రెండు గంటలకు మొదలవగా రాత్రి 8.15 గంటలకు ముగిసింది. మొదట బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ భారత బౌలర్ల ధాటికి 191 పరుగులకే అలవుట్ అయ్యింది. ఒక దశలో 151 పరుగులకు రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి మంచి స్కోరు చేసేలా కనిపించిన పాక్ ఆ తరువాత భారత బౌలర్ల ధాటికి ఒక్కసారిగా కుప్పకూలింది. దీని తరువాత భారత బ్యాటింగ్‌లో హిట్ మ్యాన్ రోహిత్ శర్మదే హైలైట్‌గా చెప్పాలి. వరుసగా ఫోర్లు, సిక్ ్సలు బాదిన రోహిత్ పాక్ బౌలర్లను వణికించాడు. దీంతో భారత్ 30 ఓవర్ల తరువాత మూడు వికెట్లకు 192 పరుగులు చేసి గెలుపొందింది. ఈ విజయంతో భారత్ వరుసగా మూడవ మ్యాచ్‌లోనూ విజయం సాధించినట్లయ్యింది. భారత్ విజయం సాధించగానే హైదరాబాద్‌లో అనేకచోట్ల అభిమానులు సంబరాలు జరుపుకున్నారు.



భారత్-పాక్ మ్యాచ్‌లో టీమిండియా గెలుపు అనంతరం హైదరాబాద్‌లో శనివారం అభిమానుల ఆనందోత్సాహం



భారత్ -పాక్ మ్యాచ్ వీక్షించేందుకు హాజరైన కేంద్రహోంమంత్రి అమిత్‌షా

# భారత్ -పాక్ మ్యాచ్‌కు హాజరైన అమిత్‌షా

**అహ్మదాబాద్:** అహ్మదాబాద్ నరేంద్రమోదీ స్టేడియం వేదికగా జరిగిన భారత్ -పాక్ మ్యాచ్‌కు కేంద్రహోంశాఖ మంత్రి అమిత్‌షా హాజరయ్యారు. సాధారణ ప్రేక్షకుడిలా ప్రేక్షకుల మధ్య నిల్చుని భారత బ్యాటింగ్‌ను వీక్షించారు. రోహిత్ సిక్స్‌లు కొట్టిన సందర్భంలో పక్కనే ఉన్న ఓచిన్నారిని ఆయన ముద్దుచేశారు. భారత్ విజయానికి చేరువ అవుతున్న వేళ ప్రేక్షకులకు విజయసంకేతం చూపించడం లైవ్‌లో కనిపించింది. అలాగే అమిత్‌షాతోపాటు ఆయన కుటుంబసభ్యులు కూడా మ్యాచ్ తిలకించారు. అలాగే మాజీ క్రికెటర్ సచిన్ టెండుల్కర్ సైతం ఈమ్యాచ్‌ను వీక్షించేందుకు వచ్చారు. ఈసందర్భంగా భారత్ ఆటగాళ్లను కలిసి కాసేపు ముచ్చటించారు.



అహ్మదాబాద్‌లో భారత్ -పాక్ మ్యాచ్ వీక్షించేందుకు హాజరైన అభిమానులు



# భారత్ దెబ్బకు పాకిస్థాన్ చిత్తుచిత్తు!

## 7వికేట్లతేడాతో టీం ఇండియా ఘన విజయం

## టోర్నిలో వరుస విజయాలతో హ్యాట్రిక్

## పాయింట్ల పట్టికలో మొదటి స్థానంలో నిలిచిన భారత్

**అహ్మదాబాద్:** అదేజోష్ ..అదే జోరు .అదే ఆట..ఆదే ఫలితం ..వన్డే ప్రంచకప్‌లో పాకిస్థాన్ జట్టుపై టీంఇండియా జైత్రయాత్ర కొనసాగుతుంది. శనివారం అహ్మదాబాద్ నరేంద్రమోదీ స్టేడియంలో జరిగిన భారత్ -పాకిస్థాన్ మ్యాచ్‌లో పాక్‌పై 7వికేట్ల తేడాతో భారత్ ఘనవిజయం సాధించి దాయాదిపై తన తిరుగులేని ఆదిఖ్యాన్ని నిలబెట్టుకుంది. ఇప్పటివరకు ప్రపంచకప్‌లో తలపడిన 8మ్యాచ్‌లో 8దింటిని భారత్ గెలిచింది. తొలుత బౌలింగ్‌లో కట్టడి చేసిన ఇండియా ..బ్యాటింగ్‌లోనూ టి20 తరహాలో చెలరేగిపోయింది. దీంతో వన్డే ప్రపంచకప్‌లో హ్యాట్రిక్ విజయం నమోదు చేసుకుంది. కెప్టెన్ రోహిత్ శర్మ (86) మరోసారి చెలరేగి ఆడటంతో పాకిస్థాన్ నిర్దేశించిన 192 పరుగుల లక్ష్యాన్ని 30.3 ఓవర్లలోనే ఛేదించింది. భారత్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ‘ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్’’గా నిలిచాడు.

అంతకుముందు తొలుత టాస్ గెలిచిన రోహిత్ శర్మ ..పాకిస్థాన్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. దీంతో పాకిస్థాన్ 50ఓవర్లు కూడా పూర్తిగా ఆడలేకపోయింది. భారత బౌలర్ల దాటికి 42.5 ఓవర్లలో 191 పరుగులకు కుప్పకూలింది. ఓదశలో పటిష్టస్థితిలో నిలిచిన పాకిస్తాన్ ఒత్తిడికి చిత్తై వికెట్లు సమర్పించుకుంది. కేవలం 36 పరుగులు మాత్రమే జోడించి చివరి 8వికెట్లు కోల్పోయింది. ఆజట్టు బ్యాట్స్‌మెన్ బాబర్ అజమ్ ఒక్కడే హాఫ్ సెంచరీ సాధించాడు. ఐదుగురు బ్యాట్స్‌మెన్‌లు సింగల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. టీంఇండియా బౌలర్లు సమిష్టిగా రాణించారు. జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్ ,హార్థిక్ పాండ్యా, కుల్‌దీప్ యాదవ్, రవీంద్ర జడేజాలు తలా 2వికెట్ల చొప్పున పడగొట్టారు. అనంతరం స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ ఆటగాళ్లు పాకిస్థాన్ బౌలరన్లను చెడుగుడు ఆడుకున్నారు. జ్వరం కారణంగా తొలిరెండు మ్యాచ్‌లకు దూరమైన ఓపెనర్ శుభ్‌మన్‌గిల్ వచ్చీరాగాణే 3ఫోర్లు కొట్టి ఫాంలోకి వచ్చాడు. కానీ ఆరంభాన్ని భారీ స్కోర్‌గా మలచలేకపోయాడు. 16పరుగులు చేసి వెనుదిరిగాడు. విరాట్ కోహ్లి (16) సైతం త్వరగానే వికెట్ కోల్పోయాడు. అయితే ఆఫ్గానిస్థాన్‌తో మ్యాచ్‌లో సెంచరీ చేసిన రోహిత్ శర్మ ఈమ్యాచ్‌లోనూ జోరును కొనసాగించాడు. టీ20 తరహాలో బ్యాటింగ్ చేస్తూ ..ఎడాపెడా ఫోర్లు, సిక్సర్లు కొట్టాడు. దీంతో స్కోరు బోర్డు పరుగులు పెట్టి భారత్ లక్ష్యం దిశగా దూసుకెళ్లింది. 6సిక్సులు ,6ఫోర్లు కొట్టిన రోహిత్‌శర్మ ..అదే ఊపులో భారీ షాట్ ఆడేక్రమంలో క్యాచ్‌ఔట్‌గా వెనుదిరిగాడు. దీంతో సెంచరీకి మో 14పరుగుల ముందే నిరాశగా పెవిలియన్ చేరాడు. అనంతరం శ్రేయస్ అయ్యర్ (53), కెఎల్ రాహుల్ (19) లాంఛనంగా విజయాన్ని పూర్తిచేశారు. కాగా ఈమ్యాచ్ విజయంతో భారత్ వన్డే ప్రపంచకప్‌లో ఆడిన మూడుమ్యాచ్‌లలో గెలిచి పాయింట్ల పట్టికలో మొదటిస్థానంలో నిలిచింది. భారత్ తన తర్వాతి మ్యాచ్‌ను ఆక్టోబర్ 19న పూణే వేదికగా బంగ్లాదేశ్‌తో తలపడనుంది.



# వాణిజ్యం

# ఈక్విటీలో తగ్గుతోన్న పెట్టుబడులు!

**ముంబై, అక్టోబరు 14:** ఈ సంవత్సరం ఈక్విటీ మార్కెట్లో పెట్టుబడులు తగ్గాయని అనరాక్ పేర్కొంది. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి ఆరు నెలల్లో రియల్ ఎస్టేట్‌లో ప్రైవేట్ ఈక్విటీ పెట్టుబడులు 12 శాతం తగ్గి యుఎస్‌డి 2.3 బిలియన్లకు చేరుకున్నాయి. రియల్ ఎస్టేట్‌లో ప్రైవేట్ ఈక్విటీ పెట్టుబడులు గత యేడాది కాలంలో యుఎస్‌డి 2.7 బిలియన్లుగా ఉన్నాయి. రియాల్టీ కన్సల్టెంట్ అనరాక్ కేపిటల్ రిపోర్ట్ ఫ్లక్స్-1హెచ్ 2024 ప్రకారం, భారతీ య రియల్ ఎస్టేట్ రంగంలోకి ప్రైవేట్ ఈక్విటీ పెట్టుబడుల సగటు టిక్కెట్ పరిమాణం 2023 ఏప్రిల్-సెప్టెంబరు కాలంలో యుఎస్‌డి 100 మిలియన్ల నుంచి 2024 మొదటి సగంలో యుఎస్‌డి 117 మిలియన్లకు పెరిగింది. దేశీయంగా ప్రైవేట్ ఈక్విటీ (పిఇ) పెట్టుబడులు ఈ కేలండర్ యేడాది మూడో త్రైమాసికంలో 65శాతం తగ్గాయి. 1.81 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. గతేడాది జులై-సెప్టెంబర్‌లో ఏకంగా 5.23 బిలియన్ డాలర్లుగా ఉంది. లండన్ స్టాక్ ఎక్ఛేంజీ గ్రూప్ బిజినెస్ సంస్థ రెఫినిటివ్ వివరాల ప్రకారం లావాదేవీలు కూడా భారీగా 50 శాతం పడిపోయాయి. 465 నుంచి భారీగా తగ్గి 232కు తగ్గాయి.



ఇక ఈ యేడాది ఏప్రిల్-జూన్‌లో నమోదైన 353తో పోలిస్తే డీల్స్ 34శాతం తగ్గాయి. విలువ 35శాతం తగ్గుముఖం పట్టాయి. 2023 జనవరి-సెప్టెంబర్‌లో డీల్స్ 414 నుంచి 283కు తగ్గగా, ఇంటర్నెట్ ఆధారిత కంపెనీలలో 2.8బిలియన్ డాలర్లు, ఐటి సంస్థలలో 1.48 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చాయి. సింగపూర్ సావరిన్ వెల్త్ ఫండ్ జిఐసి కలిసి 2 వాణిజ్య ఆస్తులను-ఒకటి ముంబైలో మరొకటి గురుగావ్ వద్ద బ్రూక్‌ఫీల్డ్ అసెట్ మేనేజ్‌మెంట్ నుంచి యుఎస్‌డి 1.4 బిలియన్ల ఎంటర్‌ప్రైజ్ విలువతో సంపాదించింది. ‘ఈక్విటీ పెట్టుబడులు పెట్టుబడిదారుల ప్రాధాన్యత మార్గంగా కొనసాగుతున్నాయని అనరాక్ చెప్పారు. ఈక్విటీ షేరు 89 శాతం వద్ద ఆరోగ్యకరంగా కొనసాగడం దీనికి నిదర్శనమని చెప్పారు.

# పిఎఫ్ డబ్బు విత్‌డ్రాకు ‘యుఎఎన్’ తప్పనిసరి!

**న్యూఢిల్లీ, అక్టోబరు 14:** ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ (ఇపిఎఫ్ఒ) ప్రతి ఒక్క ఉద్యోగికి ఉంటుంది. ఉద్యోగి జీతం నుంచి కొంత మొత్తం పిఎఫ్ ఖాతాకు జమ అవుతుంది. అయితే దానిలో నగదును విత్‌డ్రా చేయాలన్నా? లేదా నామినేషన్ యాడ్ చేయాలన్నా? మరే ఇతర సర్వీస్‌నైనా మీరు ఇపిఎఫ్ నుంచి పొందుకోవాలంటే మాత్రం ఆ ఖాతాకు మీ ఫోన్ నంబర్ తప్పనిసరిగా లింక్ అయ్యి ఉండాలి. అది కూడా వినియోగంలో ఉన్న ఫోన్ నంబర్ మాత్రమే అయి ఉండాలి. ఆ ఫోన్ నంబర్ పిఎఫ్ యూనివర్సల్ అకౌంట్ నంబర్ (యుఎఎన్)కు లింక్ అయ్యి ఉండాలి. ఇపిఎఫ్ఒ సబ్‌స్క్రైబర్లకు తప్పనిసరిగా యూనివర్సల్ అకౌంట్ నంబర్ లేదా యుఎఎన్ ఉంటుంది. ఇది 12 అంకెలతో ఉంటుంది. ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ దీనిని జారీచేస్తుంది. ఇపిఎఫ్‌కు సంబంధించిన అన్ని లావాదేవీలు, సర్వీసులు పొందడానికి ఈ యుఎఎన్ అవసరం. ఇది ఒక ఐడి నంబర్ లా ఉపయోగపడుతుంది. పాస్‌బుక్‌పై బ్యాలెన్స్‌ను అప్‌డేట్ చేయడం, అడ్వాన్స్ విత్‌డ్రావల్స్, రిటైర్‌మెంట్ తర్వాత చివరి సెటిల్‌మెంట్‌కు కూడా ఈ యుఎఎన్ కీలకం. ఇపిఎఫ్ఒ మార్గదర్శకాల ప్రకారం, మీ మొబైల్ నంబర్‌తో యుఎఎన్‌ని లింక్ చేయడం తప్పనిసరి. మీరు మీ మొబైల్‌త నంబరును యుఎఎన్‌తో లింక్ చేసిన తర్వాత, మీరు రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ ద్వారా ప్రావిడెంట్ ఫండ్ ఖాతా గురించిన అన్ని అప్‌డేట్‌లను పొందుతారు. మీరు ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్‌లో కొత్త సభ్యులైతే,మీరు మీ మొబైల్ నంబర్‌ను వీలైనంత త్వరగా లింక్ చేయాలి. అంతేకాకుండా మీరు కొతతన మొబైల్ నంబర్‌ను పొందినట్లయితే వెంటనే మీ ఇపిఎఫ్ఒ ప్రొఫైల్‌లో దానిని అప్‌డేట్ చేయడం అవసరం. అయితే ఇక్కడ గమనించాల్సిన విషయం ఇపిఎఫ్ చందాదారులు ఇపిఎఫ్ వెబ్‌సైట్‌లో వారి ఆధార్ కార్డుకి లింక్ చేయబడిన మొబైల్ నంబర్‌ను మాత్రమే నమోదు చేసుకోవాలి.



# ఐడిబిఐ బ్యాంకు బిడ్డర్ల పరిశీలన పూర్తి!

**ముంబై, అక్టోబరు 14:** ఐడిబిఐ బ్యాంకు కొనుగోలు దారులను పరిశీలించే కీలక ప్రక్రియను భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ఇండియా వేగవంతం చేయనుంది. అక్టోబరు చివరి నాటికి దీన్ని పూర్తి చేయాలని ఆర్‌బిఐ లక్ష్యంగా ఉందని, ఆర్‌బిఐ నుంచి కూడా సంబంధిత క్లియరెన్సులు వస్తే, తద్వారా బ్యాంకులో మెజారిటీ వాటా విక్రయ ప్రక్రియ మరింత వేగవంతం అవుతుందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ప్రభుత్వంతో జరిగిన చర్యల్లో, నెలాఖరు నాటికి సరైన అంచనా పూర్తవనుంది. దీనివల్ల వచ్చే యేడాది జనవరి-మార్చిలో బిడ్‌లను ఆహ్వానించేందుకు అనుమతించవచ్చు. అనంతరం మార్చి చివరి నాటికి ఐడిబిఐ వాటా విక్రయాన్ని ముగించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఐడిబిఐ బ్యాంకులో ఎల్‌ఐసికి ప్రస్తుతం 49.24 శాతం, కేంద్ర ప్రభుత్వానికి 45.48 శాతం వాటాలు ఉన్నాయి. ప్రైవేటీకరణలో భాగంగా 30.48శాతం ఎల్‌ఐసి వాటా, 30.24 ప్రభుత్వ వాటాలను విక్రయించనున్నారు. వాటాల విక్రయం తర్వాత ప్రభుత్వానికి 15 శాతం, ఎల్‌ఐసికి 19శాతం వాటాలు మిగిలుంటాయి.



# ఐపిఒలతో రూ.26,300 కోట్లు సేకరణ

**ముంబై, అక్టోబరు 14:** ఈ యేడాది తొలి ఆరు నెలల్లో ఐపిఒల ద్వారా 31 కంపెనీలు రూ.26,300 కోట్లు సమీకరించాయి. ఇది రికార్డు కాగా, సెకండాఫ్‌లో మరింత అధికంగా నిధుల సమీకరణకు తెరలేవనుంది. ప్రైమ్ డేటాబేస్ గణాంకాల ప్రకారం మరో 41 కంపెనీలు కేపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబి అనుమతుల కోసం ఎదురుచూస్తున్నాయి. తద్వారా ఏకంగా రూ.44 వేల కోట్లు సమకూర్చుకునే యోచనలో ఉన్నాయి. నిజానికి గతేడాది తొలి అర్థభాగంతో పోలిస్తే ఇష్యూలు 14 నుంచి 31కు జంప్ చేసినప్పటికీ నిధుల సమీకరణ రూ.35,.456 కోట్ల నుంచి రూ.26,300 కోట్లకు తగ్గింది. లిస్టింగ్ సన్నాహాలలో ఉన్న మొత్తం 69 కంపెనీలలో మూడు కొత్తతరం సాంకేతిక సంస్థలు కాగా, ఉమ్మడిగా రూ.12వేల కోట్ల సమీకరణపై కన్నేసినట్లు ప్రైమ్ డేటాబేస్ ఎండి ప్రణవ్ హాల్దియా వెల్లడించారు. ఈ యేడాది తొలి అర్థభాగంలో న్యూటెక్ సంస్థ యాత్రా మాత్రమే లిస్ట యింది. రూ.775 కోట్లు సమీకరించింది. అయితే గతేడాది దిగ్గజాలు పేటిఎం, జొమాటో, నైకా లిస్ట్‌కావడం విశేషం. ప్రస్తుతం మార్కెట్లు ఒడుదుడుకులు ఎదుర్కొంటున్నప్పటికీ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న కారణంగా ద్వితీయార్థంలో పలు కంపెనీలు ఐపిఒలను చేపట్టనున్నట్లు హాల్దియా అభిప్రాయపడ్డారు. సుమారు రెండు దశాబ్దాల తదుపరి టాటా గ్రూప్ నుంచి టాటా టెక్నాలజీస్ లిస్ట్ కానుంది. ఇంతకుముందు 2004లో బాంబే హౌస్ కంపెనీ ఐటి సేవల దిగ్గజం టిసిఎస్ పబ్లిక్ ఇష్యూకి వచ్చిన విషయం విదితమే. ఆటో రంగ దిగ్గజం టాటా మోటార్స్ అనుబంధ కంపెనీ టాటా టెక్నాలజీస్ హై ఎండ్ టెక్ సొల్యూషన్స్ అందిస్తోంది. ఆటోమోటివ్ ఇఆర్అండ్‌డి సర్వీసులు సమకూర్చుతున్న కంపెనీ ఐపిఒలో భాగంగా మాతృ సంస్థ టాటా మోటార్స్ 8.11 కోట్ల షేర్లను విక్రయానికి ఉంచనున్నట్లు అంచనా. ఈ యేడాది ఆగస్టు, సెప్టెంబర్‌ల లోనే అత్యధికంగా 21 కంపెనీలు ఐపిఒలు చేపట్టాయి. వీటిలో మ్యాన్ కైండ్ ఫార్మా రూ.4,326 కోట్లు, జెఎస్ డబ్యూల ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రూ.2,800 కోట్లు, ఆర్ఆర్ కేబుల్ రూ.1,964 కోట్లు సమీకరించాయి. అతితక్కువగా ప్లాజా వైర్స్ రూ.67 కోట్లు అందుకుంది.



# కస్టమర్లకు ఇంటర్నెట్ కష్టాలు!

**ముంబై, అక్టోబరు 14:** జాతీయ స్థాయిలో ఇంటర్నెట్ సరఫరాకు సంబంధించి గత ఆరునెలలుగా వందలాది ఫిర్యాదులు నమోదయ్యాయి. బ్రాడ్ బ్యాండ్, ఫైబర్, డిఎస్‌ఎల్ సేవలపై కొన్ని సంస్థలు ఇంటర్నెట్ అంతరాయంపై సర్వే నిర్వహించాయి. ఇంటర్నెట్ సేవలు అందించే కంపెనీలు దాదాపు రూ.75 వేల కోట్లతో వినియోగదారులకు సదుపాయాలు ఏర్పాటు చేస్తామని చెబుతున్నాయి. అయినప్పటికీ, కనెక్టివిటీ కష్టాలు మాత్రం తప్పడం లేదు. నిరంతరం ఇంటర్నెట్ సరఫరాలో తీవ్ర అంతరాయంతో ఇబ్బందులు పడుతున్నారు. దేశంలో 56శాతం మంది నెట్ కనెక్షన్‌లో అంతరాయం వల్ల ఇబ్బందిపడుతూ సంబంధిత సంస్థలకు ఫిర్యాదు చేస్తున్నారు. కంపెనీలు ముందుగా వాగ్దానం చేసిన వేగం కంటే నెట్ తక్కువ వేగంతో వస్తుందని ఫిర్యాదులో తెలిపారు. వీరిలో 21శాతం మంది ప్రతి నెలా మూడు సార్లకుపైగా ఇలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. దేశం అంతటా 303 జిల్లాల నుంచి 51వేల మందితో ఈ సర్వే నిర్వహించారు. ఇందులో 67శాతం పురుషులు, 33శాతం మహిళలు ఉన్నారు. 46శాతం మంది వినియోగదారులు తమ ఫిర్యాదులను పరిష్కరించడానికి సర్వీస్ ప్రొవైడర్లు 24 గంటల కంటే ఎక్కువ సమయం తీసుకుంటున్నారని తెలిపారు. రిమోట్ వర్క్, వర్క్ ఫ్రం హోం, ఆన్‌లైన్ ఎడ్యుకేషన్, ఎంటర్‌టైన్‌మెంట్ వినియోగదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని నివేదిక చెబుతుంది. 70శాతం మంది యూజర్లు ఇంటర్నెట్ సరఫరాలో మెరుగైన సేవలదించే ఇతర సర్వీస్ ప్రొవైడర్‌కు మారడానికి ఆసక్తిగా ఉన్నట్లు సర్వే వెల్లడించింది.



# భారత్ నుంచి మొబైల్ ఎగుమతులు!

**న్యూఢిల్లీ, అక్టోబరు 14:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆగస్టు నాటికి భారత్ నుంచి మొబైల్ ఫోన్ల ఎగుమతులు దాదాపు రెండింతలు పెరిగాయని పరిశ్రమ సంఘం తెలిపింది. తాజాగా విడుదల ఇండియా సెల్యులార్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ (ఐసిఇఎ) అంచనాల ప్రకారం, మొబైల్ ఫోన్ ఎగుమతులు ఆగస్టు సమయానికి దాదాపు రూ.45,700 కోట్లకు చేరుకున్నాయి. గతేడాది ఏప్రిల్-ఆగస్టు మధ్య భారత్ నుంచి మొబైల్ ఫోన్ ఎగుమతులు సుమారు రూ.24,850 కోట్లుగా నమోదయ్యాయి. అందులో రూ.23వేల కోట్ల కంటే ఎక్కువ విలువైన మొబైల్‌ఫోన్‌లతో ఆపిల్ అత్యధిక ఎగుమతులను సాధించింది. దీంతో మొత్తం ఎగుమతుల్లో సగానికి పైగా వాటాను దక్కించుకుంది. ప్రపంచ వాణిజ్యంలో సవాళ్లు ఉన్న నేపథ్యంలో భారత్ నుంచి మొబైల్‌ఫోన్ల ఎగుమతులు 80శాతానికిపైగా భారీ వృద్ధిని సాధించాయని ఐసిఇఎ చైర్మన్ తెలిపారు. ఐసిఇఎ ప్రకారం 2022-23లో భారత్ నుంచి మొబైల్ ఫోన్ల ఎగుమతులు రూ.90 వేల కోట్ల కంటే ఎక్కువగా జరిగాయి. అంతకుముందు 2021-22లో రూ.45వేల కోట్ల విలువైన ఎగుమతులు నమోదయ్యాయి. ఈ యేడాదికి ప్రభుత్వం రూ.లక్షల కోట్ల విలువైన ఎగుమతులను లక్ష్యంగా భావిస్తోంది. ఇప్పటికే 2025-26 నాటికి రూ.25 లక్షల కోట్ల ఎలక్ట్రానిక్స్ తయారీని సాధించాలని ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించింది. అందులో ఎగుమతుల ద్వారానే రూ.10 లక్షల కోట్లను అందుకోవాలని భావిస్తోంది. 2025-26 నాటికి రూ.41.5 లక్షల కోట్ల మొబైల్ ఫోన్ల ఎగుమతులు జరుగుతాయని ప్రభుత్వ అంచనా.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.